ISSN : 0971-8729

# యోజన

సంపుటి : 44 సంచిక : 11 అభివృద్ధి మాసపత్రిక సెప్టెంబర్ 2016 ₹ 22

## మహిళా సాధికారత

భారతీయ దృష్టికోణంలో మహిళా సాధికారత
కమలా భాసిన్

మహిళా సాధికారత - ప్రభుత్వ దృష్టి కోణం
లీనా నాయర్


మహిళల ఆర్థిక స్వావలంబన
ఇళ ఆర్. భట్

లింగ నిష్పత్తి, ఆలోచనా ధోరణులు, ప్రభుత్వ విధానాలు
మేరీ ఇ జాన్

విశిష్ట వ్యాసం
మహిళలు - బహుముఖ పాత్ర, మౌలిక వసతుల ఆవశ్యకత
దేవకి జైన్



ప్రత్యేక వ్యాసం
భారత స్వాతంత్రోద్యమంలో మహిళల పాత్ర
జ్యోతి అత్వాల్



एनटीपीसी
NTPC
एक महारत्न कम्पनी
40
वर्ष - सतत् विकास के
पर्यावरण संरक्षण
के प्रति समर्पित
एनटीपीसी ने पर्यावरण सुरक्षा के लिए सुपरिभाषित कार्यक्रम, हरित ऊर्जा उत्पादन हेतु उपायों, तथा सौर एवं पवन ऊर्जा जैसे नवीकरणीय ऊर्जा के उत्पादन हेतु ठोस कदम उठाए हैं। लक्ष्य है, समाज के हित में अपने आसपास के वातावरण का संरक्षण करना।
47,000 मेगावाट से अधिक की स्थापित क्षमता
2032 तक 1,28,000 मेगावाट वाली कम्पनी बनने का लक्ष्य
44 पावर स्टेशन का संचालन
18 कोयला-आधारित, 1 जल आधारित एवं 9 साझा उपक्रम/सहायक कंपनी
7 सम्मिलित साइकिल गैस/तरल ईंधन आधारित स्टेशन
9 सौर ऊर्जा उपक्रम
www.graphisads.com
एनटीपीसी लिमिटेड
(भारत सरकार का उद्यम)
(CIN: L40101DL1975GOI007966)
वेबसाइट: www.ntpc.co.in
विद्युत क्षेत्र में अग्रणी

సెప్టెంబర్ 2016 ISSN : 0971-8729 సంపుటి : 44 సంచిక : 11

# యోజన

ముఖ్య సంపాదకులు : దీపికా కచ్చల్
వరిష్ఠ సంపాదకుడు : విజయకుమార్ వేదగిరి
సంపాదకుడు : మహమ్మద్ సిరాజుద్దీన్
జాయింట్ డైరెక్టర్ (ప్రొడక్షన్) : వి.కె. మీనా
e-mail : yojana_telugu@yahoo.co.in
e-mail : yojana.telugu@nic.in

*ఆనోభద్రా క్రతవోయన్తు విశ్వతః (ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)*

## ఈ సంచికలో...

1. భారతీయ దృష్టికోణంలో మహిళా సాధికారత 5
 – కమలా భాసిన్
2. మహిళా సాధికారత – ప్రభుత్వ దృష్టి కోణం 9
 – లీనా నాయర్
3. మహిళల ఆర్థిక స్వావలంబన 13
 – ఇలా ఆర్. భట్.
4. లింగ నిష్పత్తి, ఆలోచనా ధోరణులు, ప్రభుత్వ విధానాలు 15
 – మేరీ ఇ జాన్
5. మహిళలు – బహుముఖ పాత్ర, మౌలిక వసతుల ఆవశ్యకత – దేవకి జైన్ 18
6. భారత స్వాతంత్ర్యోద్యమంలో మహిళల పాత్ర 21
 – డాక్టర్ జ్యోతి అత్వాల్
7 క్రీడల్లో మహిళా సాధికారత 25
 – విజయభాను కోటే
8. విజ్ఞాన విపంచి – ప్రాతూరి పోతయ్య శర్మ 28
9. దర్పణం 31
10. తెలంగాణాలో మహిళలకు రక్షణ కవచం–షి టీమ్స్. 33
 – శ్రీమతి స్వాతి లక్రా
11. మహిళా సాధికారత – ముందున్న సవాళ్లు 36
 – డా॥ సుభాష్ శర్మ
12. మీకు తెలుసా? 41
13. పాఠశాల స్థాయిలో బాలికా విద్య – పురోగతి, సవాళ్లు 42
 – షలేంద్ర శర్మ, శశిరంజన్ ఝా
14. అభివృద్ధి మార్గ సూచి 47
15. మహిళా సాధికారత – సామాజిక దృక్పథం 48
 – డా. బి. శ్రీనివాస్
16. నగరాభివృద్ధి ప్రణాళికలో మహిళల ప్రాధాన్యం 51
 – వసంత శోభ తురగా

**ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల గురించిన సమాచారాన్ని అందజేసేందుకు, తెలుగు, హిందీ, ఇంగ్లీషు, అస్సామి, బెంగాలి, తమిళం, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ, మళయాళం, పంజాబీ, కన్నడ, ఒడియా భాషలలో వెలువడుతున్న మాసపత్రిక.**

## యోజన (తెలుగు) చందా వివరాలు

**1 సంవత్సరానికి - రూ. 230/- 2 సంవత్సరాలకు - రూ. 430/- 3 సంవత్సరాలకు - రూ. 610/-**

**మరిన్ని వివరాల కోసం : 040-27546312 /13 / 14 ఈ ఫోన్ నంబర్లకు సంప్రదించండి.**

**చందాను Bharatkosh.gov.in సైట్‌లో Publications Division లింకును క్లిక్ చేసి ఆన్‌లైన్ ద్వారా చెల్లించవచ్చు :**

ఎడిటర్, **యోజన (తెలుగు),** 205, 2వ అంతస్తు, సి.జి.ఓ. టవర్స్, కవాడిగూడ, హైదరాబాద్ – 500 080.

యోజన ప్రచురించిన వ్యాసాలలో వ్యక్తపరిచిన భావాలు ఆయా రచయితలవే, వారు పనిచేస్తున్న సంస్థలు, ప్రభుత్వ అభిప్రాయాలను అవి ప్రతిబింబించవు.
యోజనలో ప్రచురించే ప్రకటనలలోని అంశాలు ఆయా సంస్థలు, వారి ప్రతినిధులకు చెందినవి. ప్రకటన పాఠం / సారాంశం మూలంగా ఎదురయ్యే ఎటువంటి పర్యవసానాలకు యోజన బాధ్యత వహించదు.


ISSN : 0971-8729

# యోజన

చీఫ్ ఎడిటర్స్ డెస్క్

## సంపాదకీయం

### మహిళా సాధికారత




మహిళా సాధికారతకన్నా మెరుగైన అభివృద్ధి సాధనం మరొకటి లేదు అనే ప్రకటన కన్నా, మహిళాసాధికారతను బాగా వివరించే వ్యక్తీకరణ మరోటి లేదు. ఇప్పటివరకూ, మహిళలు సంప్రదాయకంగా గానీ, ఆధునికంగా గానీ సాధించింది పెద్దగా ఏమీ లేదు. అంటే వారి పూర్తి శక్తియుక్తులు ఇంకా బయటకు రావలసి ఉంది. తల్లులుగా వారు మానవసమాజం సజీవంగా కొనసాగటానికి గర్భం దాల్చడం, బిడ్డను కని, పెంచి, బాధ్యతగల భావి పౌరులుగా తీర్చి దిద్దటం అనేది మొదటినుండీ నిర్వహిస్తున్న బాధ్యత. వారు, కుమార్తెలుగా, అక్కచెల్లెళ్ళుగా, భార్యలుగా పురుషునికి అనేక విధాలుగా మద్దతునిస్తున్నారు. ఇక ఆధునిక కాలానికి వస్తే, వాళ్ళు ఉపాధ్యాయులుగా, మేనేజర్లుగా, రాజకీయనేతలుగా అనేకవిధాలుగా రాణిస్తున్నారు. ఇటీవలి కాలంలో వాళ్ళు, లింగ ప్రతిబంధకాలను అధిగమించి, పర్వతారోహకులుగానూ, పైలట్లుగాను, రక్షణ దళాలలో కూడ చురుకైన పాత్రను పోషిస్తున్నారు.

గతంలో అయితే, పురుషుడు లేకుండా మహిళ ఉనికిని సైతం గుర్తించేవారు కాదు. ఒక కూతురుగానో, తల్లిగానో లేదా భార్యగానో మాత్రమే గుర్తింపు ఉండేది. మగవాడి నీడలోనే జీవితం గడపాల్సి వచ్చేది. కుటుంబంలో సైతం ఆమెకు నిర్ణయాధికారం ఉండేదికాదు. ఈ పరిస్థితి, అభివృద్ధి చెందిన పశ్చిమ దేశాలలో సైతం ఇలాగే ఉండేది. అక్కడ మహిళలకు కనీసం ఓటు హక్కు కూడ ఉండేదికాదు. మనదేశంలోకూడ, దాదాపు, ఒక శతాబ్దంపాటు పోరాడితేనే కానీ, తండ్రి ఆస్తిలో వాటా పొందే హక్కు ఓటింగ్ హక్కు చట్టప్రకారం సమానత్వ హక్కు లభించలేదు. స్వాతంత్ర్యానంతరం మన శాసనకర్తలు మహిళలకు పురుషులతో సమాన హక్కులు, గుర్తింపు ఇవ్వవలసిన అవసరాన్ని గుర్తించారు. క్రమంగా ప్రభుత్వాలు అనేక చర్యలను చేపట్టాయి. వారి ప్రతిభను నిరూపించుకునేందుకు అనేక అవకాశాలు వెల్లువెత్తాయి. జాతీయ జనజీవన స్రవంతిలో చురుకైన పాత్రను నిర్వహించసాగారు. పార్లమెంటు చేసిన అనేక చట్టాలు, ప్రభుత్వాలు అమలుచేసిన అనేక పథకాలు మహిళలకు సామాజిక, ఆర్థిక, న్యాయపరమైన అనేక వెసులుబాట్లను కల్పించాయి. అన్నింటికన్నా, మహిళలకు విద్య అక్షరాస్యత అత్యధిక సాధికారతను కల్పించింది. విద్యావంతులైన మహిళలు, తమ వివాహ విషయం లోనూ, జీవనోపాధి విషయంలోనూ, ఎప్పుడు తల్లికావాలనే విషయంలోనూ, తామే సరైన నిర్ణయం తీసుకోవడం ప్రారంభించారు. వివాహమే జీవితానికి అంతిమం అనుకోకుండా, వివాహానికి ఆవలకూడ తమ జీవితలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోసాగారు. దీనితో ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగి తండ్రి గానీ, భర్త గానీ, తన జీవితంలోని పురుషుల ప్రభావంతో కాకుండా తాను స్వంతంగా నిర్ణయాలు తీసుకునే శుభారంభం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో అయితే, మహిళల ఆరోగ్యం, వారి పూర్తి వ్యక్తిగత నిర్ణయాలు అవసరమైన సందర్భాలలో నేటికీ, అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. కనుక, ప్రభుత్వాలకు మహిళల ఆరోగ్యం ప్రాధాన్యతాంశం కావాలి. కనుకనే, "జనని, శిశు సురక్ష కార్యక్రమం, బేటీ పఢావో, బేటి బచావో" వంటి కార్యక్రమాల అవసరం ఏర్పడింది. నేడు ఆమె ఇక ఏమాత్రం, గృహ హింసను, మానసిక వేదనను భరించాల్సిన అవసరం లేదు. ఎప్పుడు గర్భం ధరించాలో, ఎప్పుడు గర్భస్రావం చేయించుకోవాలో ఆమే నిర్ణయించుకోగలదు.

ఇక వైధవ్యంతో గానీ, లేదా పెళ్ళికాకుండా కానీ ఒంటరి మహిళ జీవనం ఇప్పటివరకూ సమాజంలో ఒక ప్రత్యేక సమస్యగా ఉండేది. సమాజం వారి స్థాయిని తగ్గించి చూపేది. ఒంటరి మహిళ నేటికీ అనేకమంది మృగస్థితిలోనున్న పురుషులకు, కొన్ని సందర్భాలలో తోటి మహిళలకు కూడ బలిపశువుగానే ఉన్నది. ఈ పరిస్థితి నేడు క్రమంగా మారుతున్నది. నేటి మహిళ సనాతన మహిళ కన్నా ఎంతో ఆధునికమైనది. అనేక రంగాలలో, సంకెళ్ళను తెంచుకుని ముందుకు అడుగు వేస్తున్నది. నేటి సమాజంలో బలమైన వ్యక్తులలో ఎంతోమంది మహిళలు ఉన్నారు. ఉదాహరణకు, అరుంధతి భట్టాచార్య, ఇందిర నూయి, కిరణ్ మజుందార్ షా, చంద కొచ్చర్ వంటి వారిని పేర్కొనవచ్చు. ఇటీవలే, భారతీయ వాయుసేన భావన కాంత్, అవని చతుర్వేది, మోహనా సింగ్‌లను యుద్ధవిమానాల పైలట్లుగా చేర్చుకుంది. స్వతంత్ర్య భారతదేశంలో మహిళలను యుద్ధవిమానాలు నడపడానికి నియోగించడం ఇదే ప్రథమం. అదేవిధంగా, 2015 గణతంత్రదినోత్సవం సందర్భంగా, త్రివిధ దళాలలోని మహిళా కంటింజెంట్లు ప్రత్యేకంగా కవాతు నిర్వహించాయి. ఈ మహిళా ప్రగతిక్రమమే, మన ప్రధానమంత్రి పేర్కొన్న, 'మహిళాభివృద్ధి, మహిళలద్వారా అభివృద్ధి'కి నాంది పలుకుతుంది.

ప్రపంచ జనాభాలో సగంగా ఉన్న మహిళలకు అన్నిటా సమాన అవకాశాలు అనేది సహజ న్యాయం. కనుకనే, సహస్రాబ్ది లక్ష్యాలలో మహిళాభివృద్ధికి పెద్దపీట వేశారు. "మహిళల అభివృద్ధి లేకుండా ప్రపంచంలో ఎక్కడా సంక్షేమానికి అవకాశమేలేదు. వారి స్థితిగతులను మెరుగు పర్చకుండా అభివృద్ధికి అవకాశమే లేదు. ఎందుకంటే పక్షి ఒక్క రెక్కతో ఎగరలేదుకదా! "అన్న వివేకానందుని మాట అక్షరసత్యం.

■

# భారతీయ దృష్టికోణంలో మహిళా సాధికారత



**మహిళల సాధికారతా లక్ష్యం కేవలం క్రమానుగత లింగ సంబంధాలను మార్చడానికే పరిమితం కాకూడదు. తరగతి, కులం, జాతిలోని అన్ని సంబంధాలనూ మార్చడానికి కృషి చేయాలి. ఎందుకంటే లింగ బేధాలు శూన్యంలో నడిచేవికావు. ఇవి ఆర్థిక, సామాజిక, రాజకీయ వ్యవస్థలతో ముడిపడి ఉంటాయి. మహిళల సాధికారత ఒక వైపే జరిగే ప్రక్రియ కాదు. దీనిలో రెండు వైపుల ప్రయాణం కొనసాగాలి. సాధికారత సాధిస్తూ, సాధికార మవ్వాలి. ఎవరూ సాధికారతలో నిపుణులు లేరు. ఈ ప్రక్రియలో మనమే నైపుణ్యం సాధించాలి. మహిళా సాధికారత అనేది బహుముఖ సమగ్ర ప్రక్రియ.**

నేడు అత్యధిక దేశాలు లింగ సమానత్వం మరియు మహిళా సాధికారతను దేశం, సమాజం, మరియు కుటుంబాల అభివృద్ధికి అవసరమైన అంశాలుగా పరిగణలోకి తీసుకుంటున్నాయి. దేశ జనాభాలో యాభై శాతంగా ఉన్న, అంటే మహిళలు, అమ్మాయిలకు గౌరవం ఇవ్వకుండా ఏ దేశం కూడా సంతోషంగా ఉండలేదు. భారతదేశం లోనే కాకుండా, ప్రపంచంలోని వివిధ దేశాల్లో మహిళలు వివక్షతకు గురవుతున్నారు. వీరు అన్ని స్థాయిలలో నిర్ణయం తీసుకునే అధికారంలో అట్టడుగున ఉండడంతో పాటు అధికారానికి దూరమవుతున్నారు. పితృస్వామ్య ప్రాబల్యం, పురుషులే వనరులు, నిర్ణయాధికారంపై నియంత్రణకలిగి ఉండాలనే సామాజిక వ్యవస్థ దీనికి కారణం. మహిళలపై హింసకు పితృస్వామ్య వ్యవస్థకూడా కారణంగా ఉన్నది. మహిళలను హింస లేదా భయం ద్వారా నియంత్రిస్తున్నారు. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు హింసకు గురైన వారే. అంటే ఒక బిలియన్ (వంద కోట్లు) పైగా మహిళలు, అమ్మాయిలు హింస అనుభవించారని అర్థం. ప్రపంచంలో కుటుంబాలలో జరుగుతునన్నటువంటి ఈ అతిపెద్ద యుద్ధం అత్యంత బాధాకరం.

**భారతదేశంలో మహిళలు అట్టడుగుస్థాయిలో**

భారతదేశంలో మహిళలను సాధారణీకరించడం నిజానికి చాలా కష్టం. వీరు వివిధ తరగతులు, కులాలు, మతాలు, వర్గాలకు చెంది ఉన్నారు. ఇప్పటికీ ఎక్కువ మంది మహిళలు పితృస్వామ్య వ్యవస్థతో బాధపడుతున్నారు. వీరు లింగ అసమానతలను మరియు అణచివేతను అనుభవిస్తున్నారు. మహిళలు సామాజిక మరియు మానవ అభివృద్ధిలో అన్ని సూచికల్లో పురుషుల కంటే వెనుకబడి ఉన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత ప్రతికూల మహిళల లింగ నిష్పత్తులు కలిగి ఉంది. మహిళలకు ఆయుర్దాయం పురుషుల కంటే తక్కువగా ఉంది. మహిళల ఆరోగ్యం, పోషకం మరియు విద్యా స్థాయిలు పురుషుల కంటే బాగా తక్కువ. మహిళా తక్కువ నైపుణ్యం మరియు తక్కువ చెల్లింపు ఉద్యోగాల్లో కేంద్రీకృతమై ఉన్నారు. వీరు పురుషుల కంటే తక్కువ వేతనం, ఆదాయం కలిగి ఉన్నారు. చాలా తక్కువ మొత్తంలో ఆస్తి, ఉత్పత్తి సాధనాలపై నియంత్రణ కలిగిఉన్నారు. దేశంలోని పేదవారిలో మహిళలు మొదటి స్థానంలో

**కమలా భాసిన్,** మహిళా ఉద్యమకర్త.
E-mail: kamla@sangatsouthasia.org

ఉన్నారు. రాజకీయం, సామాజిక నిర్ణయాధికారంలో, మహిళల భాగస్వామ్యం చాలా తక్కువ. పార్లమెంట్‌లో మహిళల ప్రతినిధ్యం 10 శాతానికి మించిలేదు. వీరు హక్కులు, అధికారం నుండి దూరమవుతున్నారు. మహిళల జీవితాలను నిర్దేశించే సాంఘిక, ఆర్థిక, చట్టపరమైన, రాజకీయాలలో కూడా వీరి గొంతు చాలా తక్కువగా వినిపిస్తోంది. భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో మహిళలు అణచివేతలు మరియు భయాల మధ్య నివసిస్తున్నారు. వీరు వివక్ష, నిర్లక్ష్యం, ఇంటి పని భారం, తోబుట్టువులు బాగోగుల భారం మోయాల్సి వస్తోంది. బాలికలు వివిధ భయాల మధ్య నివసించాల్సి వస్తోంది. ప్రేమ, సంరక్షణ, పోషణ, వైద్యం, విద్య పొందడం గగనమవుతోంది. చాలామంది బాలికలు లైంగిక వేధింపుల భయంతో నివసిస్తున్నారు. కఠిన చట్టాలు చేసిన తర్వాత కూడా అత్యాచారాల సంఖ్య పెరుగుతోంది. వివాహం తరువాత కూడా మహిళలే ఒంటరితనం, మానసిక మరియు శారీరక హింసలను ఎదుర్కొంటున్నారు

ప్రభుత్వ చర్యలు, పౌర సమాజ సంస్థలు, స్త్రీ ఉద్యమాల ఫలితంగా కొన్ని మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఉదాహరణకు, మహిళల అణచివేతకు గురవుతున్నారని గుర్తించడం జరిగింది. లింగ సమానత్వ అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని గుర్తించారు. మహిళలపై హింసను గుర్తించడమే కాదు, ఖండించాల్సిందేనని నిర్ణయం తీసుకున్నారు. నిర్ణయాలు తీసుకోవడంలో మహిళల భాగస్వామ్యం ముఖ్యమైనదిగా చూపబడింది. మహిళలకు విద్య, ఉద్యోగావకాశాలు కల్పించడానికి కొన్ని చట్టపరమైన నిబంధనలను మెరుగుపర్చారు. విధాన ప్రకటనలు లింగ ప్రధానమైనవిగా మారాయి. ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర అభివృద్ధి సంస్థల, కార్యక్రమాల్లో, పంచాయతీ రాజ్ సంస్థల్లో మహిళల భాగస్వామ్యం పెరిగింది. ప్రభుత్వం కూడా మహిళల బ్యూరోలు, కమిషన్లు, విభాగాలు ఏర్పాటు చేయడంతో పాటు, మంత్రిత్వ స్థాయిలో మహిళ సమస్యలను పరిశీలిస్తోంది. అయితే, మహిళలు ఇప్పటికీ లింగ సమానత్వం సాధించడానికి సుదీర్ఘప్రయాణం చేయాల్సి ఉంది.

## సాధికారత గతిశీల, రాజకీయ ప్రక్రియ

లింగ సమానత్వం వైపు తరలే క్రమంలో, మహిళలు ముందుగా సాధికారత సాధించాల్సిఉంటుంది. అధికారం సాధించడం అంటే స్వేచ్ఛగా స్వతంత్రంగా చర్యలు తీసుకునే సామర్థ్యం. ఇది ఇతరులను నియంత్రించడానికి లేదా ఇతరులను ప్రభావితం చేసే సామర్థ్యం. అధికారానికి అర్థం స్వయంప్రతిపత్తి, మీ స్వంత ఎంపికలు చేసుకోవడం, స్వేచ్ఛగా, తమ వాణిని వినిపించడం. మానవ సమాజాల్లో అధికారం అనేది శక్తి వనరులు మరియు భావజాల నియంత్రణ నుండి ఉద్భవించింది. వనరులు, భావజాలాన్ని (ప్రజల ఆలోచన, నమ్మకం మొదలైనవి) ఎవరు నియంత్రిస్తారో వారే కుటుంబాలు, సంఘాలు, దేశాలను నియంత్రించ గలరు. మహిళా సాధికారతకు మారుతున్న పితృస్వామ్య ఆలోచనలు మరియు వ్యవస్థల అవశ్యకత ఉంది. మహిళలకు వనరులు (సహజ, మానవ, మేధావి, ఆర్థిక, అంతర్గత వనరులు)లపై నియంత్రణ ఇవ్వడం, నిర్ణయాధికారం ఇవ్వడం అత్యంత అవసరం. మహిళాసాధికారత వారి జీవితాలకు మెరుగు నివ్వాలంటే ప్రస్తుత భావనకు భిన్నంగా ఆలోచించాలి. సాధికారత అంటే ఇతరులపై పెత్తనం మాత్రం కాదు, తమ వాటా కన్నా ఎక్కువ నియంత్రణ అధికారం వారి సొంతం కావాలి.

మహిళా సాధికారత నిరంతరం కొనసాగే ప్రక్రియ. ఇది గతిశీల, ప్రగతిశీల ప్రక్రియ. మహిళల సామర్థ్యం పెంచడంతో పాటు వారికి వనరులపై నియంత్రణ, నిర్ణయాధికారం ఇవ్వడం. అలాగే వారికి గౌరవం, హోదా కల్పించడంతో పాటు స్వయంప్రతిపత్తి కల్పించడం. ఇది వారి ముఖచిత్రాన్ని, సామాజిక చిత్రాన్ని మెరుగు పరుస్తుంది.

ఇది ఒక రాజకీయ ప్రక్రియ ఎందుకంటే మహిళలు, పురుషుల మధ్య ఉన్న సంబంధాలను మార్చడాన్ని ఇది లక్ష్యిస్తుంది.

మహిళల సాధికారత లక్ష్యం కేవలం క్రమానుగత లింగ సంబంధాలు మార్చడానికే పరిమితం కాకూడదు. తరగతి, కులం, జాతిలో అన్ని సంబంధాలు మార్చడానికి కృషి చేయాలి. ఎందుకంటే లింగ బేధాలు శూన్యంలో నడిచేవికావు. ఇవి ఆర్థిక, సామాజిక, రాజకీయ వ్యవస్థలతో ముడిపడి ఉంటాయి. ఈ వ్యవస్థల ఆధిపత్యాలు మార్చకుండా లింగ ఆధిపత్యాలు మార్చలేరు. మహిళా సాధికారత అనేది దేశాల ప్రకృతి సాధికారత, అట్టడుగువర్గాల సాధికారతతో విడివడ ఉండకూడదు. మహిళా పోరాటాలు, ఉద్యమాలను శాంతి ఉద్యమాలు, జీవావరణ ఉద్యమాలు, శ్రామికుల, రైతు ఉద్యమాలు, మానవ హక్కుల ఉద్యమాలు, వికేంద్రీకరణ ఉద్యమాలతో ముడిపెట్టి చూడాలి. ఈ వివిధ ఉద్యమాలు, పోరాటాల వివిధ కోణాలు, వివిధ విభాగాలు అవినాభావ సంబంధాలు కలిగి ఉంటాయి. మహిళల సాధికారతపై మాట్లాడాలంటే స్త్రీవాద భావజాలం, ఆలోచన, సమానత్వం, న్యాయం, ప్రజాస్వామ్యం, స్థిరత్వం వంటి సూత్రాలు ఉండాలి. అయితే, మహిళా నియంతలను, కులాన్ని, పితృస్వామ్యాన్ని ప్రచారం చేసే వారిని సమర్థించకూడదు.

మహిళలు సాధికారత సాధించడానికి అవకాశాలు మెరుగవ్వాలి. ఒక ప్రత్యేక రంగంలో మాత్రమేకాదు. సైనికీకరణ, మానవ హక్కులు, సుస్థిర అభివృద్ధితో పాటు ప్రతి విషయంలో మహిళా దృక్కోణం అవసరం. ప్రతి సమస్యా మహిళల సమస్యే. మహిళల

సాధికారత అన్ని స్థాయిలలో, అన్ని విభాగాలలో బలంగా, విస్తృతంగా జరగాలి. అట్టడుగు స్థాయి వరకూ దీన్ని తీసుకు వెళ్లడానికి మహిళా కార్యకర్తలు, ప్రభుత్వం, మహిళా ప్రతినిధులు, మీడియా, విద్యావేత్తలు, కళాకారులు, మహిళా వ్యాపారవేత్తలు కృషి చేయాలి. సూక్ష్మస్థాయి నుంచి స్థూల స్థాయిలో పని జరగడానికి నెట్‌వర్క్ అవసరం ఎంతైనా ఉంది. మహిళపట్ల సానుభూతి ఉన్న పురుషుల మద్దతు ఎంతైనా అవసరం. మహిళల సాధికారత ఒక వైపే జరిగే ప్రక్రియ కాదు. దీనిలో రెండు వైపుల ప్రయాణం కొనసాగాలి. సాధికారత సాధిస్తూ, సాధికార మవ్వాలి. ఎవరూ సాధికారతలో నిపుణులు లేరు. ఈ ప్రక్రియలో మనమే నైపుణ్యం సాధించాలి. మహిళా సాధికారత అనేది బహుముఖ సమగ్ర ప్రక్రియ. దీనిలో క్రింది వాటిలో కొన్ని అంశాలు లేదా అన్ని ఇవి ఉండవచ్చు అవి:

- మహిళల సహకారం పైకి స్పష్టంగా కనిపించే విధంగా చేయడం: మహిళలు పిల్లలకు జన్మనివ్వడం, ఇంటి అవసరాలు చూడడం, రైతులు, కార్మికులు, కళాకారులు, నిపుణులుగా ఉండడం ఉదాహరణగా చెప్పవచ్చు. వీరు ఉత్పత్తిలో భాగస్వామ్యమై జీడీపీలో ప్రధాన వాటాను సృష్టిస్తున్నారు. వీరు జీవిత నిర్మాతలు, సహజ వనరుల నిర్వాహకులు కూడ.
- సమాజం మహిళల విజ్ఞానం, సామర్థ్యం, నైపుణ్యం గుర్తించే విధంగా చేయాలి. ఆరోగ్యం, హస్తకళలు, వ్యవసాయంలో మహిళలు బహుముఖంగా ఉన్నారు.
- మహిళల ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం పెంపొందించే సామాజిక వాతావరణాన్ని సృష్టించాలి.
- బాలికలు, మహిళలు వారి పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకుంనేందుకు అవకాశాలు కల్పించాలి. వీరు కొన్ని సాంప్రదాయ పాత్రలు, వృత్తులకే పరిమితం కాకుండా వారికి విద్యను అందించాలి.
- తమ జీవితాల పట్ల మహిళలు తామే నిర్ణయం తీసుకునే అధికారం కల్పించాలి. వారు ఎక్కడ, ఏం చదవాలి, ఎంతమంది పిల్లలను కనాలి అనే నిర్ణయాలు వారే తీసుకోవాలి. అన్ని స్థాయిలలో మహిళలు రాజకీయాల్లో పాల్గొనేలా చూడాలి.
- మహిళలు, అమ్మాయిల నిజమైన అవసరాలను గుర్తించాలి. ఇంటా, బయటా వారి హోదా, హక్కులు, బాధ్యతల గురించి అవగాహన కల్పించాలి.
- మహిళలకు కనీస సౌకర్యాలు, వనరులు, ఆహారం, దుస్తులు, ఆరోగ్య భద్రత అందుబాటులో ఉండాలి.
- మహిళలు ఉత్పత్తి, ఆస్తి, ఇతర వనరులపై నియంత్రణ సాధించటానికి సహాయం అందించాలి.

### దృష్టి సారించాల్సిన అంశాలు

మహిళల సాధికారతకు కీలకంగా ఉన్న అంశాలను గుర్తించాల్సి ఉంది. కానీ గతంలో దీనిపై తగినంత శ్రద్ధ చూపలేదు. ఈ అంశాలను సక్రమంగా పరిశీలించి, సమర్థవంతమైన వ్యూహాలను అభివృద్ధి చేయాలి. ఆస్తి, ఇతర ఉత్పాదక వనరులపై మహిళల నియంత్రణ లేకపోవడం మహిళల దుస్థితికి ముఖ్యమైన కారణం. ఇది మహిళలకు అన్ని సమయాల్లో తాము అసురక్షితమనే భయం కల్పిస్తుంది. బీనా అగర్వాల్ తన పుస్తకం "ఏ ఫీల్డ్ ఆఫ్ ఒన్స్ ఓన్: జెండర్ అండ్ లాండ్ రైట్స్ ఇన్ సౌత్ ఏసియా"లో ఆస్తిపై మహిళల యాజమాన్యం, నియంత్రణ లేకపోవడం మహిళల ఆర్థిక, సాంఘిక, సాధికారతపై ప్రభావం చూపే ముఖ్యమైన ఏకైక అంశం అని వాదించారు. ఈ విషయంపై అన్ని స్థాయిలలో అత్యవసరంగా చర్యలు చేపట్టాలి.

లాభదాయకమైన ఉపాధి పొందలేక పోవడం మరొక ముఖ్యమైన సమస్య. వీరు ఉద్యోగం, నైపుణ్య అవకాశాలు అందుకోలేక పోతున్నారు. మహిళలు చేస్తున్న ఇంటి పనికి విలువ లేకుండా ఉంది. వీరు నగదు తీసుకుని రాకపోతే ఒక భారం, బాధ్యతగా భావిస్తారు. ప్రొఫెసర్ అమర్త్య సేన్, ప్రొఫెసర్ జీన్ డ్రేజ్ చేసిన పరిశోధనల్లో తెలిందేమిటంటే బయట పని మరియు ఉపాధి పొందుతుంటే కుటుంబ పంపిణీ వ్యవస్థలో తక్కువ పురుష వ్యతిరేకత ఉంటుంది. అందువలన "లాభదాయకమైన" ఆర్థిక కార్యకలాపాల్లో మహిళలు పాల్గొనడం వల్ల ప్రపంచంలో మహిళల అణచివేతను రూపుమాపవచ్చని తెలిపారు. భారతదేశంలో మహిళలకు ఆదాయ కార్యకలాపాల గురించి తెలిసినా, సహాయం పొందడంలో విఫలమయ్యారు. మహిళలకు శ్రమను పెంచినప్పటికీ వారికి వేతనాలను పెంచలేదు. ఈ సమస్యపై నిశిత పరిశీలన అవసరం.

గృహ అవసరాలు తీర్చడం మరియు పిల్లల పెంపకం మహిళలు ఎక్కువగా చేసేపని. దీనిలోనే మహిళలు సమయం అంతా గడపాల్సి వస్తోంది. విశ్రాంతి లేదు, చదవడానికి అవకాశమూ లేదు. ఇది మహిళల సమానత్వం, సాధికారత మార్గంలో ఒక పెద్ద అడ్డంకిగా ఉంది. కుటుంబంలో ఇతరులు పనిని పంచుకుంటే మహిళల చాకిరీ తగ్గించ వచ్చు. అబ్బాయిలు మరియు పురుషులు పిల్లలను చూడడం లాంటి పనులు చేసి మహిళలకు విశ్రాంతి అందించడానికి చర్యలు తీసుకోవాలి. దీనితో వారి ఇతర ప్రయోజనాలు మెరుగువుతాయి.

మహిళల లైంగికత మీద నియంత్రణ అనే విషయంపై కూడా దృష్టిసారించాల్సి ఉంది. బాల్య వివాహాలు, పరదా, మహిళల చైతన్యంపై ఆంక్షలు పెట్టి మహిళల లైంగికతను నియంత్రిస్తున్నారు. ఇవి బాలికలు, మహిళల స్వయంప్రతిపత్తికి అడ్డుగోడలుగా ఉన్నాయి. పితృస్వామ్య వ్యవస్థలు, పద్ధతులు, ప్రవర్తన

నమూనాల భావజాల ప్రభావం కూడ ఉంది. మీడియా – భావజాలానికి ఒక శక్తివంతమైన సృష్టికర్త. అయితే, అధిక శాతం మీడియా మహిళలకు వ్యతిరేకంగా ఉన్నది. మీడియాలోని మహిళా చిత్రాన్ని మార్చడానికి గణనీయమైన కృషి జరిగింది కాని దురదృష్టవశాత్తు ఫలితాలు నిరాశాజనకంగా ఉన్నాయి.

మతం కూడా పితృస్వామ్య భావజాల సృష్టికర్త. మతపరమైన పాఠాలు, పురాణాలు, మతపరమైన, సాంస్కృతిక ఆచారాల ద్వారా సంక్రమితమైన పురుష ఆధిపత్యాన్ని సవాలు చేయాల్సిన అవసరం ఉంది. దీన్ని చాలా నిశితంగా పరిశీలించాల్సి ఉంది. ఇది రాత్రికి రాత్రే జరిగే పరిణామం కాదు. కాని నిశ్శబ్దంగా ఉంటే మాత్రం మార్పురాదు. కుల, వర్గ, లింగ తదితర అంశాలపై ఆధిపత్యం చలాయించే మతం అంత సులభంగా దీన్ని అంగీక రించదు. మహిళల ప్రాథమిక హక్కులకు, రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరించే మతాలను మరియు పద్ధతులను సవాలు చేయాల్సిన అవసరం ఉంది. ఇది చాలా సున్నితమైన పని. మనోభావాలు దెబ్బతీయ కుండా జాగ్రత్తగా ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉంది.

**మహిళా సాధికారతకు విద్య**

మహిళల విద్య నిజానికి అతి ముఖ్యమైన భాగం. మహిళల సాధికారతకు, భావజాలానికి విద్య ఎంతో అవసరం.

**మనకు కావాల్సిన విద్య రకాలు**

మనం మహిళలను బలోపేతం చేయడం, మహిళా విద్యపై జరుగుతున్న యత్నాలను ద్విగుణీకృతం చేయడం, వారు పితృస్వామ్య జ్ఞానాన్ని, నిబంధనలు, విలువలు, ప్రవర్తనా పద్ధతులను సవాలు చేయడానికి సహాయం, సమాచారం అందించాలి. మహిళలు కేవలం చదవడం, రాయడమే కాకుండా పదాన్ని, ప్రపంచాన్ని అర్థం చేసుకోవడంతో పాటు నియంత్రించ డానికి సహకారం అందించాలి. మహిళలకు మిడిమిడి జ్ఞానం కాకుండా పూర్తిగా తమ జీవితాలను చక్కదిద్దుకునే నైపుణ్యం అవసరం. మహిళల జీవితల్లో వేగంగా మారుతున్న వాస్తవాలను అర్థం చేసుకోవడానికి విశ్లేషణాత్మక నైపుణ్యాలను పొందేందుకు సహాయపడే విద్యను అందించాలి. వారు అరాచక పరిస్థితులను ఎదిరించే విశ్వాసం, బలం ఇవ్వాలి. మనం మహిళలను అక్షరాస్యులుగా చేసి వారిని అక్షరాస్యత తరగతుల కేంద్రకంగా మార్చాలి. వారి జీవితాలపై మరింత నియంత్రణ పొందటానికీ వారు నిశ్శబ్దం వీడి పలువురికి సహాయం అందించడానికి బలమైన మహిళా గ్రూపులుగా తయారు చేయాలి. ఈ బృందాలు వారి పూర్తి సామర్థ్యాన్ని గుర్తించడంతో పాటు మరిన్ని అవకాశాలు పొందాలి. మహిళలు మరింత స్వేచ్ఛను అనుభవించే వాతావరణం సృష్టించాలి. మహిళల సాధికారతా విద్య ఒక సామూహిక ప్రక్రియగా కొనసాగుతున్న కృషికి ప్రతిబింబం. ఇది ప్రతి మహిళను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలి.

మహిళా విద్యా విధానం సాంప్రదాయ బద్ధంగాకాకుండా, వారి భాగస్వామ్యంతో ఉండాలి. స్త్రీలు తమ సొంత అజెండా, ప్రాధాన్యతలు కలిగి ఉండాలి. శిక్షణ వారి చేత నియంత్రించబడాలి. విద్యా విధానం శక్తివంతమైన, సంతోషకరమైనదిగా అనిపించవచ్చు. వారికి ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం కల్పించడానికి, వారి సృజనాత్మకతను పెంపొందించడానికి ఉద్దేశించింది. ఇదే ఒక మాటలో మహిళా సాధికరత. విద్య పీడిత మహిళలకు వారి పోరాటాల్లో శక్తినివ్వాలి. ఇది వివిధ స్థాయిలలో వారి పోరాటాలలో విశ్వాసం, ధైర్యంతో ముందుకు సాగడానికి తోడ్పడాలి.

మనం ఈ విద్యను అందిస్తున్నది స్పర్ధను మరింత పెంచడానికి మాత్రం కాదు. ఇది మహిళల్లో నమ్మకం, సంఘీభావం, స్ఫూర్తిని సృష్టిస్తుంది. ఇది వివిధ స్థాయిలలో సంఘాలు, నెట్‌వర్క్‌ల సృష్టికి సహాయం చేస్తుంది. ఇది స్త్రీని ఒక విశ్లేషణాత్మక ప్రశ్నించే మేధస్సు ఉన్న వ్యక్తిగా రూపొందడానికి ఒక శాస్త్రీయ పద్ధతిని అభివృద్ధి చేయడానికి ఉపకరిస్తుంది. ఇది వారిని స్థానిక, ప్రపంచ, స్థూల, సూక్ష్మ వాస్తవాలు, స్థూల విధానాల, మధ్య సంబంధాలు విశ్లేషించడానికి సహాయ పడుతుంది. మహిళల సాధికారతకు మానవ విలువల సాధికారత తోడై ఉండాలి. అప్పుడు మాత్రమే సమానత్వం, న్యాయం, శాంతి విలసిల్లుతాయి. మహిళలకు సాధికారతతో పురుషులకే ప్రయోజనం అనే విషయం అర్థం చేసుకున్నప్పుడు మాత్రమే శరవేగంతో సాధికారత జరుగుతుంది. ఇదే కుటుంబాలు, దేశాలకు మంచిని చేకూర్చుతుంది. దీన్ని అందరూ గుర్తుంచుకోవాలి..

**నాణ్యతవున్న పురుషులు సమానత్వానికి భయపడరు.**

■

# యోజన

**యోజన** అక్టోబర్, 2016 సంచిక **"జౌళి / వస్త్ర పరిశ్రమ"** అంశంపై ప్రత్యేక సంచికగా వెలువడుతుంది. **యోజన** (తెలుగు) మాసపత్రిక చందా వివరాలకు, www.bharatkosh.gov.in చూడవచ్చు. చిరునామా మార్పు, పత్రిక అందకపోవడం వంటి అంశాలకు 040–27546312 / 13 / 14 నెంబర్లను సంప్రదించవచ్చు. **– సీనియర్ ఎడిటర్**

# మహిళా సాధికారత - ప్రభుత్వ దృష్టి కోణం



**మహిళల స్థితి తెలుసుకోవడానికి అత్యంత ముఖ్యమైన కొలమానం విద్య. నాణ్యమైన విద్యను అందించడానికీ, తగిన నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికీ, ప్రాథమిక, మాధ్యమిక విద్యా స్థాయిలోనూ, ఉన్నత, సాంకేతిక విద్యలోనూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది. పోషణ, విద్య, ఉపాధి వంటి వివిధ రంగాలలో మహిళలకు సమాన అవకాశాలు అందటం లేదు. దీనికి తోడు - మహిళలపై హింస ఒక సవాలుగా కొనసాగుతూనే ఉంది. మహిళలకు సాధికారత కల్పించాలనే వ్యూహంలో చేపట్టే కృషిలో భాగంగా కొత్త "జాతీయ మహిళా విధానం" ప్రతిపాదించడం జరిగింది.**

భారత రాజ్యాంగం లోని ప్రవేశిక, ప్రాథమిక హక్కులు, ప్రాథమిక బాధ్యతలు, మార్గదర్శక సూత్రాలలో - లింగ సమానత్వం గురించి పొందుపరచడం జరిగింది. రాజ్యాంగం - మహిళలకు కేవలం సమానత్వం మాత్రమే కాదు - మహిళలకు అనుకూలంగా చర్యలు తీసుకునే విధంగా రాష్ట్రాలకు అధికారాలను కల్పించింది. సమానత్వం సూత్రాన్నీ, సమ్మిళిత వృద్ధినీ దృష్టిలో ఉంచుకుని మహిళల సాధికారత, పిల్లల పోషణ గురించి అన్ని ప్రయత్నాలు చేయడం జరుగుతోంది. దేశంలోని మొత్తం జనాభాలో 70 శాతం పైన మహిళలు, చిన్న పిల్లలు ఉన్నారు. మహిళల జీవితాల్లో సానుకూల ప్రభావం చూపే ఫలితాలను కలుగజేసే వివిధ చట్టాలను రూపొందించారు. అనేక ప్రణాళికలు, విధానాలు, కార్యక్రమాలను రూపొందించారు.

మహిళా సాధికారత అనేది అనేక లక్షణాలతో కూడిన ఒక జటిలమైన విషయం కావడంతో - మహిళల ఆర్థిక, సామాజిక పరివర్తన ముఖ్య ఉద్దేశ్యంగా ప్రభుత్వం చేపట్టిన ముఖ్యమైన జోక్యాలపై ఈ పత్రం దృష్టి కేంద్రీకరించడం జరిగింది. మహిళల పరిస్థితి ఆర్థిక భద్రతతో సహా ఆరోగ్యం, విద్య, రక్షణ, భద్రత పరిస్థితుల్లో మెరుగుదల సాధించినప్పుడు మాత్రమే - ఈ సాధికారత ప్రక్రియ సాధ్యమవుతుంది.

### ఆరోగ్యం

దేశంలోని అధిక జనాభాకు ముఖ్యంగా పేదవారికి, అణగారినవారికి చౌకగా నాణ్యమైన, ఆరోగ్య పరిరక్షణ కల్పించడం కేంద్ర ప్రభుత్వానికి కష్టసాధ్యం. 2005 నుంచి అమలులో ఉన్న జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ (NRHM) పేరు ఇప్పుడు జాతీయ ఆరోగ్య మిషన్ గా మారింది. మంచి మౌలిక సదుపాయాలూ, మందులు, పరికరాలు, మానవ వనరుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని వివిధ స్థాయిల్లో ఆరోగ్య సదుపాయాలను ఈ మిషన్ కల్పిస్తోంది.

మనుగడ సూచికల మెరుగుదలకు ఆరోగ్యమే ముందస్తు అవసరం కావడంతో - ఆరోగ్య సేవలకు ప్రాధాన్యం ఇవ్వడం కొనసాగుతోంది. భారతదేశంలో మూడింట ఒక వంతుకు పైగా (35.6 శాతం) మహిళలు తక్కువ శరీర ద్రవ్యరాశి సూచికను (BMI) కలిగి ఉండటంతో పోషకాహార లోపం ఒక పెద్ద సవాలుగా మారింది. అదేవిధంగా భారతదేశంలోని ఎక్కువ మంది మహిళలపై పోషకాహార కల్తీ కూడా ప్రతికూల ప్రభావాన్ని

**లీనా నాయర్,** కార్యదర్శి, కేంద్ర మహిళలు, బాలల అభివృద్ధి మంత్రిత్వశాఖ, న్యూ ఢిల్లీ.
E-mail: secy.wcd@nic.in

చూపుతోంది. దీనివల్ల ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు పోషకాహార లోపానికి గురవుతున్నారు. ప్రతి ఇద్దరు మహిళల్లో ఒకరు రక్తహీనతతో బాధపడుతున్నారు. (1). గర్భిణీలలో, చిన్న పిల్లల్లో పోషకాహార లోపం సమస్యను అధిగమించడానికి సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకాన్ని (ICDS) సార్వజనీనం చేసి, పటిష్ఠపరిచారు. 1.9 కోట్ల మంది గర్భవతులు, బాలింతలు, 8.4 కోట్ల అంది ఆరేళ్ళ లోపు చిన్నారుల పోషకాహార అవసరాలను తీర్చడానికి భారత దేశం కట్టుబడి ఉంది (2) . దేశవ్యాప్తంగా ఉన్న 14 లక్షల అంగన్ వాడీ కేంద్రాల ద్వారా అన్ని జిల్లాలు బ్లాకుల్లోని చిన్న పిల్లల సంరక్షణ, అభివృద్ధికి పాటుపడుతున్న – ప్రపంచం లోనే ఏకైక అతిపెద్ద కార్యక్రమంగా ICDS పేరు గాంచింది. బాలింతలు, చిన్న పిల్లల ఆరోగ్య సేవలను అందుబాటులోకి తెచ్చే ప్రక్రియలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణ ఆరోగ్య, పోష్టికాహార దినోత్సవాలను నిర్వహిస్తున్నారు.

ప్రసూతి మరణాల నిష్పత్తి (3) (MMR) ని తగ్గించడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. జననీ సురక్షా యోజన ద్వారా ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించడంతో సహా కొన్ని కీలకమైన చర్యలు చేపట్టింది. ప్రజా ఆరోగ్య సంస్థల్లో జననీ శిశు సురక్ష కార్యక్రమం (JSSK) కింద గర్భిణీలకు శస్త్ర చికిత్సతో సహా ప్రసవాలకు ఎటువంటి ఖర్చులు లేకుండా పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నారు. తల్లులకు, పిల్లలకు అవసరమైన ఆరోగ్య సేవలను ఎప్పటికప్పుడు చూసేందుకు – తల్లి పిల్లల సంరక్షణ కార్డు, గర్భవతిగా ఉన్నప్పుడు, ప్రసవ సమయంలోనూ, ప్రసవం అనంతరం టీకా మందులతో సహా సేవల కోసం తల్లి, పిల్లా సంరక్షణ విధానం, ప్రసూతి సంరక్షణ నాణ్యతను పెంపొందించడానికి వీలుగా తగిన స్థాయిలో దిద్దుబాటు చర్యలు తీసుకోడానికి ప్రసూతి మరణాల సమీక్షలు (MDR) అమలు చేస్తున్నారు (4). ఈ విధమైన ప్రయత్నాల అమలువల్ల భారత రిజిస్ట్రార్ జనరల్, శాంపిల్ రిజిస్ట్రేషన్ విధానం (RGI-SRS) తాజానివేదిక ప్రకారం ప్రసూతి మరణాల నిష్పత్తి ప్రతి లక్ష జననాలకు – 2007–09 సంవత్సరంలో 212 కాగా – అది 2010–12 నాటికి 178 కి తగ్గింది.

13 రాష్ట్రాలకు తాజాగా విడుదల చేసిన NFHS –4 (2015–16) సమాచారం ప్రకారం – గర్భవతిగా ఉన్నప్పుడూ, ప్రసవ సమయంలోనూ దేశంలోని మహిళలకు అవగాహన కల్పించడం వల్ల ప్రసూతి మరణాలు తగ్గాయి (5). గత పదేళ్ళలో కొన్ని రాష్ట్రాల్లో మహిళలు సంఖ్యలో మంచి ఆరోగ్య సదుపాయాలను ఉపయో గించుకోవడం ద్వారా జననాల రేటు రెట్టింపు కంటే ఎక్కువగా నమోదయ్యింది. పునరుత్పత్తికి, పిల్లల ఆరోగ్యానికి సంబంధించి ప్రత్యేక అవసరాలను తీర్చుకునే విధంగా – మహిళల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి జాతీయ ఆరోగ్యవిధానం – 2015 ముసాయిదా కూడా దోహదపడింది. పురుషులకు స్టెరిలైజేషన్, స్త్రీలు గర్భం దాల్చే అవకాశాలు లక్ష్యాలను ఇంకా పెంచవలసిన అవసరం ఉంది.

## విద్య

మహిళల స్థితికి అత్యంత ముఖ్యమైన కొలమానం విద్య. నాణ్యమైన విద్య అందించడానికీ, తగిన నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికీ, ప్రాథమిక, మాధ్యమిక విద్యా స్థాయిలోనూ, ఉన్నత, సాంకేతిక విద్యలోనూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యా పిల్లలందరికీ హక్కుగా చేస్తూ – విద్యా హక్కు చట్టం (RTE) – 2009 ఏప్రిల్ నెల 2010లో అమలులోకి వచ్చింది. ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిల్లో విద్య అందరికీ అందుబాటులో ఉండే విధంగా సార్వజనీనం చేసేందుకు సర్వ శిక్షా అభియాన్ (SSA) ప్రధాన సంక్షేమ కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తున్నారు. దేని ఫలితంగా – దేశవ్యాప్తంగా – గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణ ప్రాంతాల్లోనూ పాఠశాలల్లో బాలికల నమోదు ప్రతి ఏటా స్థిరంగా పెరిగింది. మధ్యలో బడి మానివేసే వారి సంఖ్య తగ్గింది. DISE 2012–13 ప్రకారం – జాతీయ స్థాయిలో బాలబాలికల మధ్య వ్యత్యాసం రేటు ప్రాథమిక స్థాయిలో 1.0గా ఉంది. ప్రాథమికోన్నత స్థాయిలో 0.95గా ఉంది. ప్రాథమిక విద్యను సార్వజనీకరణ చేయడంలో SSA సహాయ పడినప్పటికీ నాణ్యమైన విద్యను అందించడానికి ఇంకా చాలా చేయవలసి ఉంది (6). సర్వ శిక్షా అభియాన్‌కి అనుబంధంగా జాతీయ స్థాయిలో "పడే భారత్ – బడే భారత్'' (7) అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఒకటవ తరగతి, రెండవ తరగతి విద్యార్థులలో నేర్చుకునే స్థాయిని నిర్ణయించడం కోసం ప్రపంచంతో సమానంగా చదవటం, భాషను గ్రహించి వ్రాయడం, గణితంలో శిక్షణ నిస్తున్నారు. ప్రతి పాఠశాలలో 800 శిక్షణ గంటలతో 200 పాఠశాల పని దినాలలో బోధనా, శిక్షణ నిర్వహించడానికి ఈ ప్రచార కార్యక్రమాన్ని ఉద్దేశించారు. స్థానిక సమాజాలు, ప్రయివేటు రంగాల ప్రమేయంతో సర్వ శిక్షా అభియాన్‌లో భాగంగా విద్యాంజలి (పాఠశాల కార్యకర్తల కార్యక్రమం) అనే కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రారంభించారు. పాఠశాలల్లో స్వచ్ఛందంగా తమ సేవలు అందించాలని ఉత్సాహపడే వ్యక్తులను వారి అవసరం ఉన్న చోట చేర్చాలనే యోచనతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

సర్వ శిక్షా అభియాన్ కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇవ్వడంతో దేశంలో మాధ్యమిక విద్యకు డిమాండ్ పెరిగింది. దీంతో 14 నుంచి 18 సంవత్సరాల వయస్సులో

ఉన్న పిల్లలకు మాధ్యమిక విద్యను అందుబాటులోకి తేవాలని, విద్య నాణ్యతను పెంపొందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (RMSA) పథకం 2009 నుంచి అమలుచేస్తున్నారు. ఈ కృషి వల్ల 2001లో 65.38గా ఉన్న మహిళా అక్షరాస్యత రేటు 2011 నాటికి 74.04కు పెరిగింది. CBSE కూడా–"ఉడాన్" పేరుతో విద్యార్థినుల కోసం ఒక ప్రత్యేక పథకాన్ని తీసుకువచ్చింది. ఇంజినీరింగ్ కళాశాలల్లో తక్కువగా ఉన్న విద్యార్థినుల నమోదు నిష్పత్తిని పెంచడం కోసం ఈ పథకం కింద ఉపకార వేతనాలు చెల్లిస్తారు. దీనితో పాటు ఈ పథకం కింద ఆన్ లైన్ వనరుల సహాయంతో సీనియర్ సెకండరీ పాఠశాల స్థాయిలో అందరికీ బోధనా మెళకువలు, గణితం నేర్పుతారు (8).

ఉన్నత విద్యలో సంపూర్ణ అభివృద్ధికి ''రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్'' (RUSA) పథకాన్ని అమలు చేస్తుండగా – ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు విద్యారుణాలు అందచేయడం కోసం "ప్రధానమంత్రి విద్యాలక్ష్మి కార్యక్రమం" కింద ప్రభుత్వం కొత్తగా విద్యాలక్ష్మి (www.vidyalakshmi.co.in) అనే వెబ్ ఆధారిత పోర్టల్ ను కూడా ప్రారంభించింది. బ్యాంకుల ద్వారా విద్యారుణాల గురించి సమాచారం తెలుసుకోడానికీ, దరఖాస్తు చేసుకోడానికి అలాగే ప్రభుత్వ ఉపకారవేతనాలు పొందడానికి – విద్యార్థులకు ఏక గవాక్ష విధానంలో సేవలందించే ఏకైక పోర్టల్ ఇది.

భారత దేశంలో మహిళలు వివిధ రంగాలలో ప్రభావవంతమైన పదవులను అధిష్టించి, ఉన్నత విద్యలో నూతన శిఖరాలను అధిరోహించినప్పటికీ – లింగ వివక్ష ఇంకా కొనసాగుతూనే ఉంది. యువ బాల బాలికల మధ్య సున్నితమైన సంబంధాలను కల్పించి బాల బాలికల హక్కులను గౌరవించే విధంగా సానుకూల సామాజిక నిబంధనలను సృష్టించడానికి దేశ వ్యాప్తంగా కళాశాలల్లో ''జండర్ చాంపియన్''లను నియమించే ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మేరకు విశ్వవిద్యాలయల గ్రాంట్స్ కమీషన్ – అన్ని విశ్వవిద్యాలయాలకు, కళాశాలల కు – దీని అమలుకు మార్గదర్శకాలు జారీ చేసింది.

### భద్రత మరియు రక్షణ

లింగ సమానత్వానికి భరోసా ఇస్తూ – లింగ వివక్షను, మహిళలపై అత్యాచారాలను అరికట్టడం అనేవి సమాజాభివృద్ధికి జాతీయ సమగ్ర లక్షణాలుగా ఉన్నాయి. మహిళలు, బాలికలపై జరిగే అన్ని రకాల హింసాత్మక చర్యలనూ అరికట్టాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఇందుకు అనువుగా చట్టాలను కూడా రూపొందించింది. బాధిత మహిళలకు అండగా ఉండి వారికి పోలీసులు, ఇతర సంస్థలు సహకరించి, హింసవల్ల బాధితులైన వారికి రక్షణ కల్పించే విధంగా చూడడమే ప్రభుత్వం తన విధానంగా పెట్టుకుంది. మానభంగం, లైంగిక వేధింపులకు గురైన మహిళల వాదనలను విని, వారికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోంది. లైంగిక వేధింపులు, హింసలను అరికట్టడానికీ – మహిళలు సురక్షిత వాతావరణంలో పనిచేయడానికీ, జీవించడానికీ, తమ శక్తి సామర్థ్యాలను సద్వినియోగం చేసుకోడానికీ – ఇటీవల కొన్ని చట్టాలు ఎంతగానో తోడ్పాటుతున్నాయి. ఉదాహరణకు – మానభంగం వంటి నేరాలకు పాల్పడితే మరింత కఠిన శిక్షలు విధించడానికి – శిక్షా స్మృతి (సవరణ) చట్టం – 2013ను రూపొందించడం జరిగింది. లైంగిక దాడి, వేధింపులను విస్తృతంగా నిర్వచించడం జరిగింది. యాసిడ్‌దాడులు, లైంగిక వేధింపు, VOYEURISM, STALKING, DISROBING A WOMAN (మహిళలను దోచుకోవడం) వంటి కొత్త నేరాలను భారత శిక్షాస్మృతిలో చేర్చడం జరిగింది. హింసకు గురైన మహిళలకు వెంటనే సహాయం అందించే విధంగా ఆరోగ్య కార్యకర్తలతో సహా ప్రభుత్వ అధికారులను ప్రధానంగా జవాబుదారీ చేస్తూ – చట్టంలో వీలు కల్పించారు. విధి నిర్వహణలో ఉన్న మహిళలకు క్షేమకరమైన రక్షిత వాతావరణం కల్పించడం కోసం పని ప్రదేశంలో లైంగిక వేధింపులు (నివారణ, నిషేధం, పరిహారం) చట్టం – 2013ను ఉద్దేశించారు. వీటితో పాటు ఇతర చట్టాలు కూడా అనుబంధంగా ఉన్నాయి. ఉదాహరణకు – కుటుంబంలో ఎటువంటి హింస నుంచైనా బాధితులైన మహిళల హక్కుల పరిరక్షణకు – గృహ హింస నుండి రక్షణ చట్టం – 2005, బాల్య వివాహాల ఖరారును నిషేధించేందుకు – బాల్య వివాహాల నిషేధ చట్టం – 2006, చిన్న పిల్లలను లైంగిక దాడి వంటి నేరాల నుండి రక్షణ కలిగించేందుకు – లైంగిక నేరాల నుంచి చిన్న పిల్లల రక్షణ చట్టం – 2012, గర్భధారణకు ముందు, ఆ తర్వాత శిశువు లింగ నిర్ధారణ, ఎంపిక నిరోధం కోసం – గర్భధారణ ముందు, శిశు జననానికి ముందు ఆరోగ్య పరీక్షల చట్టం (PC&PNDT) – 1994, చిన్న పిల్లల పట్ల స్నేహ పూర్వక విధానాన్ని అవలంబించడం ద్వారా చిన్నారుల అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా సంరక్షణ, భద్రత, చికిత్స కోసం బాలల న్యాయం (సంరక్షణ, పిల్లల రక్షణ) చట్టం – 2015, మొదలైన చట్టాలు అమలులో ఉన్నాయి. మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవును 12 వారాల నుంచి 26 వారాలకు పెంచుతూ – రాజ్యసభ ఆమోదించిన ప్రసూతి ప్రయోజనం (సవరణ) బిల్లు – 2016 భారతదేశంలో మహిళా ఉద్యోగుల పాత్రను తప్పకుండా ప్రోత్సహిస్తుంది.

రక్షణ, పునరావాసానికి సంబంధించి మహిళల రక్షణ కోసం ప్రభుత్వం నిర్భయ నిధిని ఏర్పాటు చేసింది. దీని కింద కీలక కార్యక్రమాలలో జోక్యం చేసుకోవడం జరిగింది. నిర్భయ నిధి కింద ఇంతవరకు రెండు వేల కోట్ల రూపాయల వ్యయం చేసే 15 ప్రతిపాదనలను సిఫార్సు చేయడం

జరిగింది. వీటిలో భాగంగా – హింసకు గురైన బాధిత మహిళలకు వైద్య సహాయం, పోలీసు సహాయం, న్యాయ పరమైన కౌన్సెలింగు, కోర్టు కేసుల నిర్వహణ, మానసిక, సామాజిక సలహా, సంప్రదింపులు, తాత్కాలిక వసతి సదుపాయాలూ–అన్నీ ఒకేచోట కల్పించడానికి వీలుగా కేంద్రాలు " వన్ స్టాప్ సెంటర్లు" ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా – 24 గంటల అత్యవసర సహాయంతో పాటు– అత్యవసరం కానీ స్పందన కోసం – మహిళా హెల్ప్ లైన్, మహిళలపై నేరాల విషయంలో విచారణ నిర్వహించేందుకు – దేశంలోని అన్ని పోలీసు జిల్లాల్లోనూ విచారణ యూనిట్లు, రైళ్లలో భద్రతను పటిష్టపరిచేందుకు బోగీల్లో సీసీటీవీ నిఘా కెమెరాలు, జాతీయ అత్యవసర స్పందన విధానం, బాధితుల కేంద్ర సహాయ నిధి (CVCF), మహిళలు, పిల్లలపై సైబర్ నేరాల నిరోధక చట్టం (CCPWC) మొదలైనవి ఏర్పాటు చేయడం జరిగింది.

భారతదేశంలో బాలికల ఉజ్వల భవిష్యత్తు, సంక్షేమ కోసం " బేటీ బచావో – బేటీ పఢావో'' (BBBP) అనే బహుళ ప్రయోజన పథకాన్ని రూపొందించడం జరిగింది. తగ్గిపోతున్న బాలిక నిష్పత్తిని పెంచడానికీ, నిత్యజీవితంలో మహిళా సాధికారతకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి – ఈ పథకం దోహద పడుతుంది. స్థానిక స్థాయిలో బాలికల అభివృద్ధికి అనేక వినూత్న చర్యలు చేపట్టడానికి BBBP కార్యక్రమం సహాయ పడుతోంది.

ప్రోత్సాహకరమైన ఫలితాలు, పరివర్తనా సామర్థ్యం గల ఈ పథకాన్ని ముందుగా ప్రారంభించిన 100 జిల్లాలకు అదనంగా ఇప్పుడు తక్కువ CSR గల మరో 61 జిల్లాలకు విస్తరించారు. అలాగే హింసవల్ల బాధపడుతున్న మహిళలకు మద్దతు ఇవ్వడానికీ, సహాయం అందించడానికీ, బాధితులకు నష్ట పరిహార పథకం, మానభంగానికి గురైన బాధితులు క్లిష్ట పరిస్థితుల్లో స్వల్ప కాలంపాటు సహాయం, పునరావాసం పొందేందుకు వీలు కల్పించే "స్వాధార్" గృహ పథకం మొదలైన ఇతర పథకాలు కూడా ఉన్నాయి. కొన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో – పోలీసు దళంలో మహిళల సంఖ్యను పెంచేందుకు – పోలీసు దళంలో 33 శాతం రిజర్వేషన్ కల్పించారు. శిక్షణా కార్యక్రమాలు, పనికి తగిన గుర్తింపు, మహిళలపై జరుగుతున్న నేరాలను అధిగమించేందుకు మహిళా పోలీసు స్టేషన్ల ఏర్పాటు ద్వారా – పోలీసు దళంలో మహిళల సంఖ్యను పెంచడానికి ప్రత్యేక శ్రద్ధతీసు కుంటున్నారు . దీనితో పాటు జండర్ రెస్పాన్సివ్ పోలీసు సేవల కోసం – అలాగే విధానాలలో జండర్ సమస్యలను సమగ్రంగా పరిష్కరించడం కోసం, ప్రోటోకాల్, నిర్వహణ వంటి ఇతర విషయాల కోసం – రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల స్థాయిలో ఒక కొత్త పథకాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టడం జరిగింది. మహిళలు, పోలీసుల మధ్య ముఖ్యంగా కింది స్థాయిలో సమన్వయం చేయడానికి రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల స్థాయిలో మహిళా పోలీసు కార్యకర్తలను (MPVS) నియమించాలన్న ప్రతిపాదన పరిశీలనలో ఉంది. గృహ హింస, బాల్య వివాహం, కట్నం వేధింపులు మొదలైన విషయాలలో మహిళలపై హింస సంఘటనలపై సమీపంలోని పోలీసు స్టేషన్లలో పిర్యాదు చేయడం ఈ MPV ల ప్రధానమైన విధి.

## ఆర్థిక భద్రత

పలు సవాళ్ల మధ్య భారతదేశంలోని మిలియన్ల కొద్దీ మహిళలు పాత అవరోధాలను అధిగమించి స్వంత గమ్యం చేరుకుంటున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (NRLM) వంటి ఫ్లాగ్ షిప్ కార్యక్రమాలు – వేలాది మంది గ్రామీణ మహిళలకు జీవనోపాధి భద్రతతో ఆర్థిక భద్రత కూడా కల్పిస్తున్నాయి. మహిళలకు సాధికారత కల్పించడంతో పాటు సమాంతరంగా గ్రామీణ ఆస్తులు కూడా సమకూరుస్తున్నాయి. మహిళలను ప్రధాన ఆర్థిక స్రవంతి లోకి తీసుకువస్తున్న మరో కార్యక్రమం ''రాష్ట్రీయ మహిళా కోశ్'' (RMK). ఈ పథకం పేద మహిళలకు మార్కెట్ తో సంబంధాలు కలుగజేసి – క్రమం తప్పకుండా నిధులు సమకూరుస్తుంది. అదే విధంగా మహిళా పారిశ్రామికవేత్తలను, స్వయం సహాయ బృందాలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో "మహిళా – ఈ – హాత్"ను ప్రారంభించారు. మహిళా పారిశ్రామికవేత్తల అవసరాలు, ఆకాంక్షలను తీర్చడం కోసం RMK ద్వారా దీన్ని స్టార్టప్ సంస్థగా ప్రారంభించారు. డిజిటల్ ఇండియాలో భాగంగా ప్రారంభించిన వెబ్ ఆధారిత మార్కెటింగు ద్వారా మహిళలకు అంతర్జాతీయ మార్కెట్ తో అనుసంధానమయ్యే అవకాశం కలుగుతోంది. తద్వారా మహిళా పారిశ్రామిక వేత్తలకూ వ్యాపార సమాజానికీ మధ్య సంబంధాలు మెరుగవుతున్నాయి. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రాధాన్యాల్లో ప్రధానమైనది. ప్రధానమంత్రి జన్ ధన్ యోజన (PMJDY) – ప్రప్రథంగా బ్యాంకు ఖాతాలు ప్రారంభించిన లక్షలాది మహిళల్లో విశ్వాసం పెంపొందించింది. పేదరికం, అప్పులతో కూడిన విషవలయాన్ని ఛేదించుకుని బయటకు రావడానికి అవకాశం కల్పించింది. గేట్స్ ఫౌండేషన్ 3వ వార్షిక సర్వే ప్రకారం 47 శాతం మంది మహిళలు ఇప్పుడు PMJDY ఖాతా కలిగి ఉన్నారు(9). జాతీయ నైపుణ్యాభివృద్ధి విధానం కింద మహిళల్లో నైపుణ్యాలను, ఉద్యోగ అర్హతలను పెంపొందించేందుకు, పెద్ద సంఖ్యలో మహిళలకు ఉపాధి కల్పించే రంగాలను గుర్తించడం జరిగింది. మహిళలు పేదరికం నుండి బయటపడి గౌరప్రదమైన ఉపాధి పొందే విధిగా సహాయపడేందుకు ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (PMKVY)ని

*తరువాయి 20వ పేజీలో...*

# మహిళల ఆర్థిక స్వావలంబన



**ఆర్థిక ప్రాతినిథ్యం, ఆర్థిక ఫలాలు రెండూ మహిళలకు అందుబాటులో ఉండాలి. లేకపోతే, ప్రగతి, జీవనోపాధి రెండూ వేర్వేరు అవుతాయి. సమాజంలో అట్టడుగున ఉన్న అతిపేద, పనిచేసుకుంటేనే పొట్టగడిచే మహిళలకు స్థానికంగానూ, ప్రపంచస్థాయిలోనూ ఉన్న మార్కెట్లలో ప్రవేశించే అవకాశాలు కల్పించాలి. సమ్మిళిత, న్యాయబద్ధమైన ఆర్థిక సమాజాన్ని నిర్మించాలంటే మహిళల నాయకత్వాన్ని మరింత ప్రోత్సహించాలి. ఇంతవరకూ మనం మహిళలను చౌకయిన వనరుగానే చూశాం. మహిళలు మొత్తం సమాజానికే ఆస్తి అని అందరూ నమ్మి తీరాలి.**

దేశం స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న సమయంలో అంటే భారతదేశం స్వాతంత్ర్యం పొందుతున్న సమయంలో నేను పెరిగాను. ప్రతి భారతీయుడూ స్వాతంత్ర్య ఫలాలను అనుభవించే రీతిగా మన జీవితాలను, జాతినీ పునర్నిర్మించుకునేందుకు కృషి చేస్తామని యువతరంగా ఆనాడు మేము ప్రతిజ్ఞ చేశాము. దీనికి మహాత్ముడు మాకు మార్గదర్శిగా నిలిచాడు. వ్యక్తిగత పరిశుభ్రత ఎంత ముఖ్యమో, రాజకీయ పరిశుభ్రతకూడ అంతే ముఖ్యమని అయన నమ్మారు. గ్రామాలలోని చెరువులలోను, మరుగుదొడ్లలోనూ పారిశుధ్యం ఎంతముఖ్యమో, మనకు ఆధ్యాత్మిక మోక్ష సాధన కూడ అంతే ముఖ్యమని కూడా ఆయన నమ్మారు. ఆయన నుండి మేము ప్రజల దృక్కోణంనుండి ఆర్థికాభివృద్ధిని చూడటం నేర్చుకున్నాం. ఆయన ఆలోచనలు నాకు, మా "సేవ" సంస్థకు మార్గదర్శకాలైనాయి. ఈ మార్గదర్శకాలలో మొదటిది నిరాడంబరత. ఎందుకంటే, జీవితాన్ని క్లిష్టతరం చేసుకోవడం అభివృద్ధికాదు కనుక. రెండవది అహింస. ప్రాథమికంగా, హింస లేనిచోటే స్వతంత్ర్యం ఉంటుంది. మూడవది శ్రమైకజీవన సౌందర్యం. శ్రమ అనేది ప్రకృతి సహజం. దాని వైరుధ్యమే నేటి అతలాకుతల ఆర్థిక స్థితికి మూలం. ఇక నాలుగవది మానవీయ విలువలు. మానవీయతను పణంగా పెట్టే ఏవిషయమూ ఆమోదయోగ్యం కాదు. ఈ నాలుగు మూలస్థంబాలపై ప్రగతి నిర్మాణం చేయడానికి మాకు మార్గదర్శనం లభించింది. అన్ని ఆలోచనలకూ, మానవుడే కేంద్రకం కనుక, "సేవ" సంస్థలోని మేమందరం సమగ్రమైన లేదా సమీకృత అభివృద్ధి అంటే ఏమిటో అర్థం చేసుకున్నాము. ఇప్పుడు మా దృష్టిలో అభివృద్ధి అంటే, నిర్మాణాత్మక కృషి. చేసే ప్రతి పనినీ, అది మాపైన, సమాజంపైనా, మొత్తం ప్రపంచం పైనా చూపే ప్రభావంతో పోల్చి చూసుకున్నాం. ఇదే మా "సేవ" సంస్థకు మూలాధారమైంది. మొత్తానికి పని అనేది నా హృదయానికి దగ్గరగా ఉంటుంది. మనిషి జీవితానికి పని కేంద్రకం. మొదటి నుండి "శ్రమ" అనేది మన జీవితాలలో ప్రధాన పాత్ర పోషిస్తున్నది. పేద మహిళలతో కలసి పని చేస్తున్నపుడు, పని అనేది వారి జీవితాలలో ఎంత ప్రధానమో గ్రహించాము. పని, వారి జీవితానికి ఒక అర్థాన్నిస్తున్నది. వారికి ఒక గుర్తింపునిస్తున్నది. వారికి జీవనోపాధి నివ్వడమే కాదు, సమాజానికి వస్తు సేవలను ఇస్తున్నది. ఆ విధంగా జాతి నిర్మాణానికి తోడ్పడుతున్నది. దీనికి విరుద్ధంగా పేదరికం సమతుల్యతను కూలదోస్తుంది. ప్రతి దశలోనూ, అంటే వ్యక్తిగతంగా, సమాజపరంగా, పర్యావరణపరంగా అన్ని చోట్లా దోపిడీ ఉన్నది. పేదరికంలో, వివక్షతను

**ఇలా ఆర్. భట్,** వ్యవస్థాపకులు, సెల్ఫ్ ఎంప్లాయ్డ్ విమెన్స్ అసోసియేషన్ (సేవ–SEWA), అహ్మదాబాద్
E-mail: bhattela@sewa.org
రచయిత పద్మశ్రీ, పద్మభూషణ్, రామన్ మేగ్‌సెసె పురస్కారాల గ్రహీత

వర్గ పరంగా, కులం పరంగా, రంగు, మతం, భూమి యాజమాన్య హక్కు, లింగపరంగా, భాషాపరంగా, ఇలా అన్ని దశలలోనూ ప్రతి నిత్యం మనం చూస్తూనే ఉన్నాం. దీనితో ప్రజలు తమ నిజమైన విలువలను కోల్పోయి, కృతక నమ్మకాలను ఏర్పరచు కుంటారు. పేదరికమంటే సమాజం ఆమోదంతో విధించబడిన హింస. పేదరికం, స్వేచ్ఛ లేకపోవడం రెండూ వేరు వేరు కాదు. ఏ దేశంలోనైనా, అట్టడుగు స్థాయి పేద ప్రజలు తమ హక్కులను స్వేచ్ఛగా అనుభవించగలిగిన స్థాయిలోనే, తాను కూడా స్వతంత్రాన్ని అనుభవించగలదు. ఇది నా అనుభవంలో గమనించిన విషయం. కనుకనే, మహిళల సారథ్యంలోనే మనం ఘనవిజయాలను సాధించగలం. మా సేవ సంస్థలోనైతే, మేము అట్టడుగుస్థాయి మహిళలతో కలిసి పనిచేస్తాము కనుక, దోపిడీని అరికట్టడానికి వారిని వర్గాలుగా సంఘటిత పరచి, ప్రోత్సహిస్తాం. మా ఆర్థిక అవసరాల కోసం మేమే ఒక బ్యాంకును ఏర్పాటు చేసుకున్నాం. దేశ ఆర్థిక చట్రంలో ఇమిడిపోయే విధంగా, మా సహకార సంస్థలను ఏర్పాటు చేసు కున్నాము. మాతృత్వం, ఆరోగ్యం, బీమా వంటి అన్ని అంశాలకూ ఈ సహకార సంస్థలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళా రైతులు, ఇతర ఆసక్తి వర్గాలతో స్థానిక మార్కెట్లను అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం చేయడానికి కృషిచేస్తున్నాము. మా సంస్థ సభ్యుల సామర్థ్యాల పెంపుకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తునాము.

సేవ అనేది ఒక ప్రాజెక్ట్ కాదు, సంస్థ కూడా కాదు, డబ్బు సంపాదన దీని లక్ష్యంకాదు. ఉన్నవారికీ, లేనివారికి మధ్య పొంతన కుదర్చడమే ఈ సంస్థ లక్ష్యం. వ్యక్తిగతంగానూ, వ్యష్టిగతంగానూ ఏ విషయంలోనైనా తగిన నిర్ణయం తీసుకునే శక్తిని కల్పించడమే మా లక్ష్యం. అదే సాధికారతకు రాచమార్గం. సహస్రాబ్ది లక్ష్యాల్లో చాలామటుకు మారుమూల ప్రాంతాలవారికి తెలియదు. కనుక అభివృద్ధి కార్యక్రమాల సమాచార పంథాను సమూలంగా మార్చాలి. **పేదరికమంటేనే శక్తిలేకపోవడం. అంటే, వనరులపై నియంత్రణలేకుండా, తగిన నిర్ణయాన్ని తీసుకునే శక్తి లేకపోవడం. ఒక నిర్దిష్ట స్థాయి వరకూ వారిని నిర్ణయాలలో భాగస్వాములను చేస్తే, ఈ శక్తిని కల్పించి నట్లవుతుంది. అన్ని వర్గాలకూ, ముఖ్యంగా మహిళలకు ఈ శక్తి చేకూరాలి.** దానితో వారు చేయదగిన పనిని, జీవనోపాధిని, ఆరోగ్యం, విద్య, పట్టణీకరణ, సమాజంలో శాంతి వారి భవిష్యత్తు వంటివాటిని నిర్ణయించుకో గలుగుతారు. ఆర్థిక ప్రాతినిధ్యం, ఆర్థిక ఫలాలు రెండూ మహిళలకు అందుబాటులో ఉండాలి. లేకపోతే, ప్రగతి, జీవనోపాధి రెండూ వేరువేరు అవుతాయి. దీనికి నా విన్నపం ఏమంటే 1) పేదమహిళలను అభివృద్ధిలో భాగస్వాములను చేయాలి. 2) పేదరిక నిర్మూలనకు ఉపయోగపడే ఏ కార్యక్రమంలో నైనా పని ప్రధానం కావాలి. 3) పేదలకు అభివృద్ధి చెందే అవకాశం ఉన్న రంగాలలోనే పెట్టుబడులు అధికంగా పెట్టాలి. 4) పనిచేస్తున్న పేదలందరికీ వర్తించేలా సామాజిక భద్రతా పథకాన్ని రూపొందించి అమలుచేయాలి. చివరగా, సమాజంలో అట్టడుగున ఉన్న అతిపేద, పనిచేసుకుంటేనే పొట్టగడిచే మహిళలకు స్థానికంగానూ, ప్రపంచస్థాయిలోనూ ఉన్న మార్కెట్లలో ప్రవేశించే అవకాశాలు కల్పించాలి.

## ఎవరు చేయాలి?

నా అనుభవం ప్రకారం సమాజ పునర్నిర్మాణానికి మహిళలే అత్యంత ప్రధానం. ఒక మహిళ కార్మికురాలుగానూ, సదుపాయాలను అందచేసేవ్యక్తిగానూ, తగిన రక్షణ తీసుకునే వ్యక్తిగానూ, చైతన్యపరిచే వ్యక్తిగానూ కూడా పనిచేయగలదు. బంధాలను అల్లడంలో ఆమెకు ఆమే సాటి. సంపదను సమర్థవంతంగా సృష్టించనూగలదు, నిర్వహించనూగలదు. ఎక్కువ ఆచరణ యోగ్యమైన, సృజనాత్మకమైన పరిష్కారాలను అందచేయగలదు. జీవితమంటే కేవలం బతకడం మాత్రమేకాదు. మంచి భవిష్యత్తును నిర్మించుకోవడం. పని లేదా శ్రమ ఈ పనిని చేస్తుంది. దీనివల్ల జీవితానికొక అర్థం, గౌరవం ఏర్పడుతాయి. అయితే, ఈ పని అంటే, కేవలం వేతనం కోసం ఫాక్టరీలలో చేసే పని మాత్రమే కాదు. ఒక యజమానికి బానిసగా బతకడం కాదు. పని అంటే ఆహారాన్ని సంపాదించుకోవడం. పని అంటే నీరు సమృద్ధిగా చేసుకోవడం. ప్రస్తుతమున్న సంప్రదాయ వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగు పరచుకోవడం. దీనితో ప్రజలకు సమృద్ధిగా ఆహారం లభ్యమై, ప్రకృతితో బంధం మరింత బలపడి, మనుషులకు తమపై నమ్మకం మరింత పెరుగుతుంది.

నేడు మనముందున్న అసలు సవాలు అధికారికంగా లెక్కించని ఆస్తులలో వాణిజ్య అవకాశాలు చూడడం. అడవుల నరికివేత కన్నా, చెట్లు నాటడాన్ని మరింత ప్రయోజన కరం చేద్దాం. నూతనంగా తయారు చేయడం కన్నా పాడైనవాటిని పునర్వినియోగ యోగ్యంగా చేద్దాం. వ్యక్తిగత ఆస్తులతోపాటు సమాజ ఉమ్మడి ఆస్తులను ప్రోత్సహిద్దామ్. సరైన నేతృత్వం లభిస్తే, సహకార స్ఫూర్తి ఒక చక్కటి పోటీగా నిలుస్తుంది. మన ఆలోచనలనే కాదు, భాషనుకూడా మార్చుకోవాలి. భారీ స్థాయిలో ఆస్తులను ఏర్పరచడంకన్నా, చిన్న మొత్తాలలోనైనా అట్టడుగు స్థాయిలో మరింత మందికి చేరగలిగితే, మా సేవ బ్యాంక్ మరింత విజయవంతమైందని నేను నమ్ముతాను. సమ్మిళిత న్యాయబద్ధమైన ఆర్థిక సమాజాన్ని నిర్మించాలంటే మహిళల నాయకత్వాన్ని మరింత ప్రోత్సహించాలి. ఇంతవరకూ మనం మహిళలను చౌకయిన వనరుగానే చూశాం. మహిళలు మొత్తం సమాజానికే ఆస్తి అని అందరూ నమ్మి తీరాలి. మహిళల దృష్టినుండి చూస్తే, వారికి కొన్ని లక్ష్యాలేకాదు, విలువలుకూడా ఉన్నాయి. స్త్రీ జాతి నేడు చేయవలసింది డామినేషన్ కాదు, సమ్మిళిత వృద్ధికి కృషి. అదికూడా ఒంటరిగా కాదు, సమూహంగా! నేడు ప్రపంచానికి మహిళా నాయకత్వం మరింతగా కావాలి.

■

# లింగ నిష్పత్తి, ఆలోచనా ధోరణులు, ప్రభుత్వ విధానాలు




**ప్రజలు లింగ నిర్ధారణ పరీక్షలు ఎందుకు చేయించుకుంటున్నారనే దానికి వారి ఆలోచనాధోరణే కారణమని సాధారణ నమ్మకం. ప్రజల ఆలోచనా ధోరణుల్లో మార్పు తీసుకురావలసిన అవసరం వుంది. నిరుపేద కుటుంబాలు కాకుండా, కొద్ది మంది పిల్లలతో తమ ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచు కోవాలని భావించి వారిపై ఖర్చు పెడుతున్న కుటుంబాలే ఎక్కువగా లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడుతున్నాయి.**

భారత్‌లో ప్రతికూల లింగనిష్పత్తి అనే అంశం కనీసం బ్రిటీషు కాలం నుంచి మన చరిత్రలో భాగంగా నిలిచిపోయింది. మళ్ళీ 1970వ దశకంలో ఇదో పెద్ద సమస్యలా పరిణమించింది. 19 వ శతాబ్దంలో రాజపుత్రులు, జాట్‌లు తమ ఆడ శిశువులను ఎందుకు చంపివేస్తున్నారనే విషయాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నించిన బ్రిటీషు అధికారులకు కానీయండి, లేదా స్వాతంత్ర్యానంతరం కూడా పురుషులతో పోలిస్తే మొత్తం మహిళల సంఖ్య ఎందుకు తగ్గిపోతుందని ఆశ్చర్యం వెలిబుచ్చుతున్న జనాభా లెక్కల వారికి కానీయండి, ఈ విషయాన్ని అర్థం చేసుకోవడం లో చిక్కు ప్రశ్నలు, భిన్నాభిప్రాయాలకు కొదవ లేదు. 1980వ దశకం తరువాత, దిగ్భ్రాంతి కలిగించే ఓ కొత్త కోణం వెలుగులోకి వచ్చింది. ఢిల్లీ, అమృత్ సర్, బొంబాయి తదితర పెద్ద నగరాల్లో గర్భస్థ శిశువు అభివృద్ధిని తెలుసుకోడానికి అందుబాటులో వున్న కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని లింగ నిర్ధారణకు వినియోగిస్తున్నారని స్పష్టమయ్యింది. తల్లిగర్భంలో వున్న పిండం ఆడ శిశువని తేలితే, వెంటనే గర్భస్రావానికి పూనుకుంటున్నారని తెలిసింది. వైద్య వృత్తిలో వున్న వారు సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేసి పక్షపాతంతో లింగ నిర్ధారణకు సహకరించడంతో దీన్ని నేరపూరిత చర్యగా పేర్కొంటూ చట్టం చేశారు. లింగ నిర్ధారణ పరీక్షలను నివారించడానికి గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిరోధక చట్టం (పిసి-పి ఎన్ డి టి యాక్ట్) చేశారు. లింగ నిర్ధారణ పరీక్షలను నివారించడానికి దేశవ్యాప్తంగా చెప్పుకోదగ్గ స్థాయిలో సుదీర్ఘ ప్రచారం కొనసాగుతోంది. తప్పు చేస్తున్న వైద్య నిపుణులు, రేడియాలజిస్టులను పట్టుకుంటున్నారు. సాధారణంగా పెద్ద క్లినిక్‌లు, వైద్యులు, రాష్ట్రస్థాయి నిఘా సంస్థలకు అధికారులతో వుండే లాలూచితో తీవ్ర ప్రతిఘటన ఎదురైనప్పటికీ, చివరకు దీన్ని నివారించడానికి చేపట్టిన ప్రచారంలో విజయం సాధించాం. అంకిత భావంతో పని చేస్తున్న కొంతమంది ప్రభుత్వ సిబ్బంది, జిల్లా కలెక్టర్లు, (ఫరీదాబాద్, హైద్రాబాద్ జిల్లా కలెక్టర్లను ఉదాహరణలుగా చెప్పవచ్చు). లింగ నిర్ధారణ సమాచారమిస్తున్న కొందరు వైద్య వృత్తి వారిని పట్టుకోవడానికి (రాజస్థాన్, మహారాష్ట్రలోని బీడ్ జిల్లాలో) స్వచ్ఛంద సంస్థలు, మీడియా వ్యక్తులు వినూత్న రీతిలో స్టింగ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ప్రచారం గర్భస్రావం వంటి

**మేరీ ఇ జాన్,** పరిశోధక విద్యార్థి, సెంటర్ ఫర్ వుమెన్ డెవలప్‌మెంట్ స్టడీస్, న్యూ ఢిల్లీ.
E-mail: maryejohn1@gmail.com

వాటికి వ్యతిరేకంగా పనిచేస్తుందని కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. నిజంగా అవసరమైన వారికి గర్భస్రావం చేయించు కోవడం చాలా కష్టంగా మారింది. (భారత్ లో గర్భస్రావం మహిళల పూర్తి హక్కు కానప్పటికీ మన కుటుంబ నియంత్రణ కార్యక్రమాల్లో భాగంగా వుంది).

### ఆలోచనాధోరణులపై పునః సమీక్ష

ప్రజలు లింగ నిర్ధారణ పరీక్షలు ఎందుకు చేయించుకుంటున్నారనే దానికి వారి ఆలోచనాధోరణే కారణమని సాధారణ నమ్మకం. అందువల్ల, ఆలోచనా ధోరణుల్లో మార్పు తీసుకు రావలసిన అవసరం వుంది. ఆలోచనాధోరణి అనే పదానికి సరైన అర్థం ఏమిటి? నిఘంటువు ప్రకారం ఆలోచనా ధోరణి అంటే, ఒకరు ఏర్పరచుకున్న వైఖరి అని అర్థమవుతోంది. దీనికి ఉదాహరణగా నిఘంటువు ఏమి తెలియజేస్తున్నదంటే "ఈ రుగ్మత నెలకొన్న ప్రాంతం మధ్య యుగాల ఆలోచనా ధోరణి లో కూరుకు పోయింది" అని. ఈ రుగ్మతతో బాధపడుతున్న కుటుంబాల్లో కుమారులు, కుమార్తెలకు ఎంత విలువ నివ్వాలనే విషయంలో నిశ్చిత అభిప్రాయా లున్నాయి. బాలికలను చిన్న చూపు చూడాలనే పాతకాలపు సంప్రదాయం నుంచి వారిలో ఈ భావాలు నాటుకొని పోయాయి. ఆలోచనా ధోరణుల్లో మార్పు రావాలని అంటున్నామంటే, దానికర్థం వారి ఆలోచనల్లో తక్కువ సంప్రదాయం, ఎక్కువ ఆధునికత వుండాలని చెబుతున్నామన్నమాట. బాలల ప్రతికూల లింగ నిష్పత్తిపై జరిపిన పరిశోధనల ఆధారంగా ఏం తెలుస్తున్నదంటే, ఈ సమస్యను మనం తగినంతగా అర్థం చేసుకోలేదని. ఈ విధంగా ఆలోచిస్తున్నారంటే, అటువంటి వ్యక్తుల ఆలోచనలు వారు జీవిస్తున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా లేవని తెలుస్తోంది. ప్రస్తుత కాలం లో కూతురు కాదని కొడుకే కావాలని నిర్ణయించుకునే కుటుంబాలు ఎలా ఆలోచిస్తాయో చూద్దాం. **కుటుంబాలు తమ భవిష్యత్తును సాంప్రదాయబద్ధంగా వస్తున్న ఆలోచన లతో మాత్రమే నిర్ణయించుకోవడం లేదు. తమ ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చుకో డానికి వనరులను ఎలా సమీకరించుకో గలం అనే అంశంపై ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నారు.** మనం జీవిస్తున్న ప్రస్తుత సాంఘిక, ఆర్థిక పరిస్థితుల్లో ఇటువంటి భావాలు రూపుదిద్దుకుంటున్నాయి. మరో విధంగా చెప్పాలంటే, ఈ కాలంలో పిల్లలను కలిగి వుండడం, వారికి తోడ్పాటు నందించడానికి అవసర మైన మార్గాల గురించి తల్లిదండ్రులు సతమతమవుతున్నారు. ఆధునిక పరిస్థితుల్లో ఇదో క్లిష్టమైన పరిస్థితి. మనం నిర్ణయాలు తీసుకోవడంలో 1980 నుంచి అందుబాటులో వున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో పాటు గత కొన్ని దశాబ్దాలుగా వస్తున్న మరే ఇతర అభివృద్ధి ప్రభావితం చేస్తోంది? ఎటువంటి కుటుంబాలు దీనికి ప్రభావితమవుతున్నాయి?

తొలుత, 1990వ దశకం నుంచి భారత్‌లో ఆర్థికాభివృద్ధి పుంజుకున్న సమయంలోనే బాలల లింగ నిష్పత్తి వేగంగా పడిపోవడం గమనార్హం. పెద్ద ఎత్తున ఆర్థిక విస్తరణ, పరివర్తన జరిగినప్పటికీ, నిజానికి, అభివృద్ధి ప్రయోజనాలు అసమానంగా వున్నాయి. పాత ఉద్యోగాల స్థానంలో కొత్తగా ఉపాధి అవకాశాలు పెరగ లేదు. వీటన్నింటిలో మహిళలే సమిధలుగా మిగిలారు. నిరుపేద కుటుంబాలు కాకుండా, కొద్ది మంది పిల్లలతో తమ ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచు కోవాలని భావించి వారి పై ఖర్చు పెడుతున్న కుటుంబాలే ఎక్కువగా లింగ ఎంపికకు పాల్పడుతున్నారు. చాలా మంది తమకు ఒక కొడుకు, ఒక కూతురు చాలని పైకి చెబుతున్నా వాస్తవానికి దాని అర్థం ఏమిటంటే, వాళ్ళు, తమకు కనీసం ఒక కొడుకు, అతి కష్టంగా ఒక కూతురు కావాలని కోరుకుంటున్నారు. అంతేకాకుండా, ఇటువంటి కుటుంబాలు "ఆధునికంగా" తమ పిల్లలను తగినంత జాగ్రత్తగా చూసుకుంటూ వారికి పౌష్టికాహారం, మంచి చదువు, వాళ్ళు పెద్దయ్యాక బాగా స్థిరపడేలా – అబ్బాయికి స్థిరమైన ఉద్యోగం, అమ్మాయికి మంచి వైవాహిక జీవితం వుండాలని కోరుకుం టున్నారు. అయితే, ఇది అనుకున్నంత సులభం కాదు. ఎంతో భారం, శ్రమతో కూడుకున్నది. ప్రత్యేకించి, అస్థిరత్వంతో వున్న ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితుల్లో కూతురిని పెంచి పోషించడం అంత సులభం కాదు. అందువల్ల, సంక్షిప్తంగా చెప్పా లంటే, కూతురు వద్దనే "నిర్ణయానికి" వచ్చారంటే అది ప్రస్తుత పరిస్థితులకు తగినట్లుగా తమ "ఆలోచనా ధోరణి'' వున్నదని రుజువు చేయడానికి కుటుంబాలు ప్రయత్నిస్తున్నాయి.

### ప్రభుత్వ పథకాల క్రియాశీలక పాత్ర

ఇటువంటి పరిస్థితుల్లో, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమకు అందుబాటులో వున్న విధానాలతో వివిధ పథకాలతో కుటుంబాలకు సరైన సంకేతాలు పంపవచ్చు. పైన చెప్పిన విధంగా, పేదరికం ఛాయలు లేని కుటుంబాలు, ఉన్న వనరులను అతి కష్టంమీద సమీకరించుకొని ప్రణాళికా బద్ధంగా తమ పిల్లలను పోషించుకుంటున్న వారే ఒక కొడుకు, ఒక కూతురుతో ''పరిపూర్ణ'' కుటుంబం సాధన దిశగా లింగ ఎంపికకు ఒడిగడుతున్నారు. 2001 జన గణన తర్వాత అనేక రాష్ట్రాల్లో 0–6 మధ్య వయస్సున్న బాలల లింగ నిష్పత్తిలో ఎక్కువ తేడా వున్నట్లు గుర్తించారు. దీంతో చాలా రాష్ట్రాల్లో అనేక సంక్షేమ పథకాలను ప్రారంభించారు. కొన్ని రాష్ట్రాల్లో బాలికల పట్ల వున్న వివక్షను రూపు మాపటానికి అప్పటికే అమల్లో వున్న పథకాలను సవరించారు. ఇటువంటి అనేక పథకాలు, "అప్ని బేటీ అప్ని ధన్", " బంగారు తల్లి" వంటి కార్యక్రమాల ద్వారా బాల్య వివాహాలను అరికట్టడానికీ, దారిద్ర్య రేఖకు దిగువన వున్న కుటుంబాలు తమ బాలికలను 18 ఏళ్ళు పూర్తయ్యే లోగానే పెళ్లి చేసేయ

కుండా నివారించేందుకు చేపట్టారు. దీన్నే షరతులతో కూడిన నగదు బదిలీ పథకంలా మార్పు చేసి హర్యానా, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, మధ్య ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు. తల్లితండ్రులు తమ ఆడపిల్లలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో లాడ్లీ, ధనలక్ష్మి వంటి పథకాలను పలు రాష్ట్రాల్లో ప్రవేశ పెట్టారు. అమ్మాయి పేరిట బ్యాంకు ఖాతా తెరిచి ఆమె పుట్టినప్పటి నుంచి మొదలుకొని టీకా మందులు వేసినప్పుడు, బడికి వెళ్ళి చదువు కొనసాగిస్తున్నప్పుడు ఇలా వివిధ దశల్లో సొమ్ము జమ చేసి చివరగా ఆమెకు 18 ఏళ్ళు పూర్తయ్యే నాటికి పెళ్లి చేసుకోకుండా వుంటే ఈ నిధి మొత్తాన్ని ఆమెకు అందజేస్తారు. నిరుపేద బాలికల తల్లి దండ్రులకు పరిహారం అందజేసి, వారి పై ఆర్థిక భారాన్ని కొంతమేరైనా తగ్గించాలనేది ఈ పథకం లక్ష్యం. అయితే, ఈ పథకాల నుంచి లబ్ది పొందడానికి పెట్టిన అనేక షరతులతో వీటి అమలులో అంతరాయం ఏర్పడింది. ఈ పథకాల అమలు తీరు పై పలు అధ్యయనాలు జరిగాయి. ఈ పథకాల ద్వారా లబ్దిదారులు కాని అర్హులైన బాలికలతో పోల్చినపుడు లబ్దిపొందుతున్న కుటుంబాల బాలికలను బడిలోకొనసాగిం చడంలో కొంత మెరుగుదల వున్నదని తేలింది. ఈ పథకాల లబ్దిదారులను ఎంపిక చేయదానికి విధించిన షరతులే పెద్ద అవరోధంగా మారాయని కొందరు అభిప్రాయ పడ్డారు. ప్రత్యేకించి దారిద్ర్య రేఖకు దిగువున వున్న (బిపిఎల్) కుటుంబాలకు మాత్రమే ఈ పథకాలను వర్తింప జేయడంతో, లింగ ఎంపికకు పాల్పడే అవకాశ మున్న దారిద్ర్య రేఖకు ఎగువున వున్న అనేక కుటుంబాలకు ఈ పథకాల ప్రయోజనాలు అందే అవకాశం లేకుండా పోయింది.

కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల క్రితం "బేటీ బచావో బేటీ పఢావో" అనే కొత్త పథకాన్ని వంద కోట్ల రూపాయల వ్యయంతో ప్రారంభించింది. ఎంతో కాలంగా అనేక జిల్లాల్లో అతి తక్కువ లింగ నిష్పత్తి కలిగిన హర్యానా వంటి రాష్ట్రాల్లో పలు పట్టణాలు, ప్రధాన రహదారులలో పెద్ద పెద్ద హోర్డింగులు, బస్సుల వెనుక ప్రకటనలు వెలిశాయి. రాష్ట్ర ప్రభుత్వ నాయకులు కూడా తమ ప్రసంగాల్లో ఈ పథకం గురించి ప్రస్తావిస్తున్నారు. ఈ పథకాన్ని ఎంతో సదుద్దేశ్యంతో ప్రారంభించినప్పటికీ, కొన్ని పరిమితులతో నగదు బదిలీకి విధించిన షరతులు అవరోధంగా మారుతున్నాయి. ఎందుకంటే, నిధులన్నీ ప్రచారం కోసమే ఖర్చు చేస్తున్నారు. అసలు సమస్య లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడుతూ, తమ బాలికలకు తగినంత చదువు చెప్పించకుండా వదిలేస్తున్న ప్రజల ఆలోచనా ధోరణుల్లో వుంది. ప్రజలు సాంప్రదాయపరమైన ఆలోచనాధోరణులతో బాధపడడం లేదు. పరిస్థితి దారుణంగా ఎందుకు మారుతున్నదంటే, ప్రభుత్వం అమలు చేస్తున్న- "సమగ్ర బాలల అభివృద్ధి పథకం" (ఐ సి డి ఎస్), విద్యా హక్కులకు వెన్నెముకలా పని చేస్తున్న "సర్వ శిక్షా అభియాన్" వంటి ప్రధాన సంక్షేమ పథకాలకు గత రెండు సంవత్సరాలుగా బడ్జెట్లో భారీ కోత విధించారు. బాలికలతో సహా బాలలందరి జీవనాభివృద్ధికి ఎంతో అవసరమైన ప్రాథమిక పౌష్టికాహారం, శిశు సంరక్షణ, సార్వత్రిక పాఠశాల విద్యను అందించడానికి ఈ పథకాలు ఎంతో కీలకమైనవి. లింగ నిర్ధారణ వంటి వాటిని నివారించడానికి ప్రచారం చేసే కంటే ముందు ఆలోచనాధోరణుల్లో మార్పు తీసుకురావడం కోసం సమాజంలో నెలకొన్న పరిస్థితులను సంస్కరించ వలసిన అవసరం వుంది.

సాధారణంగా, లింగ నిర్ధారణ వ్యాప్తిని రూపుమాపాలనుకుంటే, ప్రత్యేకంగా ప్రభుత్వ విధానాలూ, ప్రచార కార్యక్రమాల వల్ల కలుగుతున్న పర్యవసానాలను గుర్తించాలి. సమాజంలో అటువంటి ఆలోచనా ధోరణులు ఏర్పడడానికి వున్న పరిస్థితులపై ప్రజలకు తొలుత అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత వుంది. కనీసం పురుషులు, మహిళలకు సమాన ఉద్యోగ అవకాశాల గురించి ఆలోచించినపుడు తల్లిదండ్రులు తమ కుమారులు, కుమార్తెల విషయంలో వివక్ష చూపించకుంటే మంచిది. తమ కుమార్తెల లైంగిక భద్రత గురించి పెరుగుతున్న తల్లిదండ్రుల భయాందోళనలను నివారించ వలసిన అవసరం వుంది. కుటుంబ సహకారం లేకుండానే తమ ఉజ్వల భవిష్యత్తును తామే నిర్మించుకోగలమన్న విశ్వాసాన్ని ఈనాటి యువతకు కలిగించాలి. ■


## యోజన చందా ఆన్-లైన్‌లో

ప్రచురణల విభాగం వారి యోజన, ఇతర పత్రికలకు చందాను ఆన్-లైన్‌లో చెల్లించవచ్చు. www.bharatkosh.gov.in వెబ్ సైట్‌లో Publications' Divistion వారి linkను క్లిక్ చేసి సూచనలను అనుసరించండి. చెల్లింపు నెట్ బ్యాంకింగ్, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్ ద్వారా చెయవచ్చు.

చందా వివరాలు సంవత్సరానికి రూ. 230/-,
రెండు సంవత్సరాలకు రూ. 430/-,
మూడు సంవత్సరాలకు రూ. 610/-లు.

*సీనియర్ ఎడిటర్*

సమానస్థాయి

విశిష్ట వ్యాసం

# మహిళలు - బహుముఖ పాత్ర, మౌలిక వసతుల ఆవశ్యకత



**తమ జీవితాల్లోనే కాకుండా ఇతరుల జీవితాల్లోను, కుటుంబాల్లోను, సమాజంలోను కూడా పురుషులతో పోల్చితే మహిళలే అధిక బాధ్యత వహిస్తున్న అంశం అందరూ గుర్తించాలి. ఇలా అత్యంత సంక్లిష్ట సమయాల్లో కుటుంబాల్లో మహిళలు పోషించే పాత్రను సామాజిక మద్దతు విధానంగా వ్యవహరించవచ్చు. కుటుంబంలో పిల్లలు, వయసు పైబడిన వారి సంరక్షణలో మహిళలు పోషిస్తున్న పాత్రకు తగు గుర్తింపు ఇవ్వడమే కాకుండా వారి కృషికి సరైన విలువ కట్టాలన్న డిమాండు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోంది.**

సమాజంలోని అట్టడుగు వర్గాల మహిళలు పలు రకాలుగా వివక్షకు గురవుతున్నారు. వారికి సామాజికంగా మరింత మద్దతు ఇవ్వగల విధానాల రూపకల్పన అవసరం. ప్రధానంగా వారి ఆరోగ్యం, విద్య, ఇతర అవసరాలకు సామాజికంగా మద్దతును విస్తరించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాలు రూపొందిస్తున్న సామాజిక పథకాలు మరింత మంచి ఫలితాలు అందించాలంటే ఎలాంటి సామాజిక విధానాలు అవసరం అన్నది ఈ వ్యాసంలో చర్చిద్దాం.

మహిళలు, ప్రత్యేకించి నిరాదరణకు గురవుతున్న వర్గాలు, వెనుకబడిన ప్రాంతాల్లో ఆర్థికంగా అవకాశాలు అందు బాటులోకి రాని వర్గాల మహిళల సామాజిక అవసరాలు తీర్చడానికి చర్యలు తీసుకునే ముందు కుటుంబంలోను, పర్యావరణంలోను కీలక, ఉత్పాదక వనరులుగా వారిని గుర్తించాల్సిన అవసరం ఉంది. తమ జీవితాల్లోనే కాకుండా ఇతరుల జీవితాల్లోను, కుటుంబాల్లోను, సమాజంలోను కూడా పురుషులతో పోల్చితే మహిళలే అధిక బాధ్యత వహిస్తున్న అంశం అందరూ గుర్తించాలి. ఇదే సామాజిక విధానాలకు మూలం కావాలి. సాధారణంగా సామాజిక విధానాలు మహిళలను పురుషుల కన్నా బలహీనులుగాను, పురుషులకు, బాహ్య ప్రపంచానికి బానిసలుగాను భావించడం పరిపాటి. కాని వాస్తవం ఇందుకు పూర్తి భిన్నం. పేదరికం తాండవించే కుటుంబాలను పరిశీలిస్తే ఈ వాస్తవం తెలుస్తుంది. మౌలిక అవసరాలైన నీరు, ఇంధనం, ఆహారం వంటివి అందించడంలో ఆ కుటుంబాల్లో మహిళలే ప్రధాన పాత్ర పోషిస్తారు. ఇలాంటి చాలా కుటుంబాల్లో మహిళలు ధనరూపేణ గాని, ఇతరత్రా వస్తురూపేణ గాని తమ వంతు వాటా అందించే ప్రయత్నం కూడా చేస్తారన్నది వాస్తవం. కరవు కాటకాలు ఏర్పడి పంటలు పండని తీవ్ర నిరాశావహమైన పరిస్థితులు ఆవరించిన సమయాల్లో సాధారణ ఆహార వస్తువులు నిండుకున్న రోజుల్లో మహిళలు సమీపంలోని అడవులకు పోయి కందమూలాలు తవ్వి తీసుకుని వచ్చి కుటుంబానికి ఆహారం అందించే ప్రయత్నం కూడా చేస్తారు.

ఇలా అత్యంత సంక్లిష్ట సమయాల్లో కుటుంబాల్లో మహిళలు పోషించే పాత్రను సామాజిక మద్దతు విధానంగా వ్యవహరించ వచ్చు. నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ మాటల్లో చెప్పాలంటే "మనం మానవాళికి ఎల్లప్పుడూ ఎవరో ఒకరి మద్దతు అవసరం అయిన రోగగ్రస్తులుగా కాకుండా వ్యక్తిగతంగాను, ఉమ్మడిగాను కూడా సమర్థవంతమైన పనులు చేయగల శక్తిగా

**దేవకి జైన్,** DAWN స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, బెంగుళూరు.
E-mail:devakijain@gmail.com
రచయిత పద్మభూషణ్ పురస్కార గ్రహీత

పరిగణించాలి. మహిళలను కేవలం 'వినియోగదారులు' లేదా 'ప్రత్యేక అవసరాలున్న వ్యక్తులు'గా కాకుండా పరివర్తనకు చోదకశక్తులుగా – అవకాశం ఇచ్చినట్టయితే – చక్కని ఆలోచనలు చేయగల, అంచనా వేసి చక్కని పరిష్కారాలు సాధించగల, స్ఫూర్తిని నింపగల, అవసరం అయితే ఆందోళన చేయగల శక్తులుగాను, ప్రపంచంలో పరివర్తన తీసుకురాగల వారుగాను పరిగణించాలి".

సామాజిక విధానాల్లో మహిళలకు అవసరమైన మద్దతు ఇచ్చే విషయంలో పలు అవరోధాలు ఎదురవుతున్నాయి. మహిళాశక్తిని గుర్తించడంలోని లోపం మొదటి అవరోధం. 1970వ దశకంలో గృహసంబంధిత సర్వేలు, గణాంకాల సేకరణలో గాని, తదనుగుణంగా విధానాల రూపకల్పనలో గాని మహిళలను బలహీనులుగా పరిగణించారు. వారికి మద్దతు ఇచ్చేందుకు మౌలికంగా సామాజిక సంక్షేమ పథకాలు రూపొందించాలనే భావించే వారు. ఆ ఆలోచనా ధోరణిని మార్చి ప్రతి సమాజం లోను ఆర్థిక పరివర్తన శక్తులుగా మహిళలకు గుర్తింపు తీసుకురావడానికి మహిళా ఉద్యమకారులు కొన్ని దశాబ్దాల పాటు పోరాడవలసి వచ్చింది. మహిళలను కేవలం సంక్షేమాన్ని ఆకాంక్షించే వర్గంకన్నా ఆర్థిక రంగానికి తమ వంతు వాటా అందించగల శక్తిగా పరిగణించాల్సిన అవసరం ఉన్నదని ప్రపంచానికి చాటి చెప్పారు. సమాజంలో మహిళల పాత్రకు సరైన గుర్తింపు తీసుకు రావడం ద్వారా ఆ పాత్రకు దీటుగా ఆర్థిక, సామాజిక మద్దతు సాధించేందుకు వారు చేసిన కృషి మంచి ఫలితాలనిచ్చింది.

కుటుంబంలో పిల్లలు, వయసు పైబడిన వారి సంరక్షణలో మహిళలు పోషిస్తున్న పాత్రకు తగు గుర్తింపు ఇవ్వడమే కాకుండా వారి కృషికి సరైన విలువ కట్టాలన్న డిమాండు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోంది. రోజులో అధిక సమయం మహిళలు ఈ పనులకు కేటాయించడం వల్లనే వారు బయటకు పోయి పురుషులకు దీటుగా ధనరూపేణ ఆదాయం ఆర్జించలేకపోతున్నారు. ఈ అంశాన్ని గుర్తించడం అత్యంత కీలకం.

మహిళలకు మంచి ఆరోగ్యం కల్పించాలన్నా, వారి సంక్షేమానికి చర్యలు చేపట్టాలన్నా, వారు గౌరవనీయమైన జీవితం పొందాలన్నా వారు ఇంటిపనుల కోసం వెచ్చిస్తున్న శ్రమశక్తిని గుర్తించడం, దానికి విలువ కట్టడం అవసరం. ఇందుకు అనుగుణంగానే మహిళల పనిపై నిర్వచనాన్ని మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉంది.

దేశ జనాభాకు సంబంధించిన వ్యక్తిగత, గృహ సంబంధిత గణాంకాల సేకరణ గణనీయంగా మెరుగుపడాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత డేటా సేకరణ వ్యవస్థలన్నీ పురుషులను కుటుంబంలో ప్రధాన ఆర్జనాపరులుగాను, మహిళలను ఆధార పడేవారిగా లేదా ద్వితీయ శ్రేణి ఆర్జనాపరులు గానే పరిగణిస్తున్నాయి. కానీ, దేశీయంగాను, విదేశాల్లోను నిర్వహించిన అనేక సర్వేలు సమాజంలో మహిళలు ఆర్థికంగా పోషిస్తున్న పాత్రను విలువ కట్టకపోయినా గుర్తించాయి. ప్రత్యేకించి భూమిలేని, నిరుపేద కుటుంబాల్లోని మహిళలను పురుషులతో పోల్చితే, సామాజికం గాను, ఆర్థికంగాను కూడా మెరుగైన వాటా అందిస్తున్నారన్న అంశం ప్రపంచానికి చాటి చెప్పాయి. అందుకే మహిళల అభివృద్ధికి విధానాలు రూపొందించే ముందు డేటా సేకరణను మెరుగుపరచాల్సిన అవసరం ఉంది.

ప్రపంచంలో ప్రత్యేకించి భారతదేశంలో గణాంకాల సేకరణలో భాగంగా ఉపాధికి సంబంధించిన ప్రశ్నావళిలో ఇంటిలో ప్రతి వ్యక్తి ఉపాధి కార్యకలాపాలను ప్రత్యేక ఫార్మాట్‌లో నమోదు చేస్తారు. ఈ గణాంకాల సేకరణ సమయంలో మహిళలు ఇంటి పనుల్లో బందీలైపోతారు. వారు పార్ట్‌టైమ్‌లో 'ఉత్పాదకమైన' పనులు చేస్తున్నా ఇంటి పనులకే పరిమితం చేయడం పరిపాటి.

**శ్రీమతి రెనానా ఝబ్వాలా కూడా తన అధ్యయనంలో ఇదే భావం ప్రకటించారు.**

"అనియత రంగంలో చేసే పనులన్నీ మరుగున పడిపోతాయి గనుక శ్రామికులుగా మహిళలు చేసే పనులు గుర్తింపునకు నోచుకోవు, అదృశ్యంగా ఉండిపోతాయి. ఆర్థికరంగంలో మహిళలు చేసే పనులకు, కుటుంబానికి, సమాజానికి వారందించే సేవలకు తక్కువ విలువ కట్టడం పరిపాటి. అందులోనూ ఇళ్ళలో సంరక్షకులుగా వారు చేసే పనులు, కుటుంబ వ్యాపారాలు, వ్యవసాయ క్షేత్రాల్లో వారు చేసే పనులు విలువవరంగా పరిగణనలోకి రావు. మహిళలకు ఆర్థిక శక్తిగా గుర్తింపు రావాలన్నా, ఆర్థిక, సామాజిక విధానాల రూపకల్పనలో గుర్తింపు రావాలన్నా వారు ఇళ్ళలో చేసే పనులు, సంరక్షణ కార్యకలాపాలకు విలువ కట్టాలి".

11వ పంచవర్ష ప్రణాళిక (2007–2012) రూపకల్పనకు ముందు ప్రణాళికా సంఘం మౌలిక వసతులు, పరిశ్రమలు, వ్యవసాయం రంగాలతో పాటు 'మహిళలు మరియు అభివృద్ధి' పేరిట అధ్యాయాన్ని తయారుచేయడానికి మహిళా ఆర్థికవేత్తలతో ఒక కార్యాచరణ కమిటీని నియమించింది. ఈ అధ్యాయాలు పరిశీలిస్తున్న సమయంలో బడ్జెట్ కేటాయింపులకు ప్రధానమైన 'మౌలిక వసతుల అభివృద్ధి' అధ్యాయంలో 'సామాజిక మౌలిక వసతులు' లేదా 'సాఫ్ట్ మౌలిక వసతులు' పేరిట ఒక విభాగం ఏర్పాటు చేయాలని సూచించింది. నిరుపేద వర్గాల్లో మహిళలు సామాజికంగాను, ఆర్థికంగాను మరింత చురుకైన పాత్ర పోషించడానికి దోహదపడే మద్దతు సేవలు రూపొందించడం సాఫ్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌గా పరిగణనలోకి వస్తాయి. ఉదాహరణకి నీరు, బాలల సంరక్షణ కేంద్రం (క్రెచ్), బాల్వాడి, టాయ్‌లెట్లు, స్నానం చేసే ప్రదేశం, కిచెన్, దుస్తులు ఉతికే ప్రదేశం వంటి అన్ని వసతులతో కూడిన ఒక భవన సముదాయం నిర్మించాలన్నది ఒక ప్రతిపాదన.

ఈ సేవల కల్పనకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిధులతోనే భవనసముదాయం నిర్మించాలని కూడా ప్రతిపాదించారు. మధ్య శ్రేణి, ఉన్నత శ్రేణి నగరాల్లో నిర్మించే కార్యాలయ భవనాలు, వాణిజ్య సముదాయాలకు అవసరమైన భవన నిర్మాణం, విద్యుత్తు, ఇతర సేవలన్నీ ఈ సముదాయాల్లో కూడా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. వాటిపై పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది గనుక, ఈ సముదాయాల నిర్మాణాన్ని కూడా మౌలికవసతుల వర్గీకరణలోనే ఉంచాలని సూచించారు.

ఇలాంటి భవన సముదాయాలు నిర్మించడం వల్ల పేదరికం కోరల్లో చిక్కుకు పోయిన మహిళలు ఇంటికి అవసరమైన ఇంధనం, నీరు తెచ్చుకునేందుకు బయటకు వెళ్ళే సమయంలో ఇంటి పనుల కోసం పెద్ద కుమార్తెను ఇంటిలోనే వదలడానికి బదులు చంటి పిల్లలను చంకనెత్తుకుని తీసుకెళ్ళి ఇలాంటి కమ్యూనిటీ భవనాల్లోని బాలల సంరక్షణా కేంద్రాల్లో వదిలి తమకు కావలసిన చపాతీలు ఇలాంటి కిచెన్లలో తయారుచేసుకుని, దుస్తులు ఉతుక్కుని తమ పనులకు వెళ్ళగలుగుతారు.

1970వ దశకంలో చిన్న వయసులోనే మహిళల్లో మరణాలకు, వారు పనులకు పోవాల్సిన అవసరాలకు ముడిపెట్టిన ఆశ్చర్యకరమైన సంఘటనను విధాన రూపకర్తల దృష్టికి తీసుకువచ్చారు. ఆ సమయంలో 20 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్కులైన మహిళలు కుటుంబ పోషణకోసం ఎక్కువగా పనులకు పోవాల్సి రావడం, ఆ వయోపరిమితిలోనే మరణాలు అధికంగా ఉండడం ఈ ముగింపునకు రావడానికి కారణమయింది. అందులోనూ బీమారు రాష్ట్రాలుగా ప్రాచుర్యంలోకి వచ్చిన బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్‌లలో పేదల జనసాంద్రత అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఈ సంఘటనలు చోటు చేసుకోవడం కూడా ప్రత్యేకంగా ఇలాంటి ముగింపునకు రావడానికి దోహదపడిన అంశం. ఇంటి అవసరాల కోసం మహిళలు తప్పనిసరిగా పని చేయాల్సిరావడం వారి ఆరోగ్యాన్ని దెబ్బతీసిందని భావించారు. అందుకే కుటుంబంలో ప్రత్యేకించి నిరుపేద కుటుంబాల్లో ఆర్థికంగా మహిళలు పోషించే పాత్రకు, సామాజిక సంక్షేమ, సామాజిక విధానాలకు ముడి పెట్టాలనే వాదం బలం పుంజుకుంది.

ప్రణాళికలో మహిళలు ముందు వరుసలో నిలవాలన్నా, మహిళలు, నిరాదరణకు గురవుతున్న వర్గాలపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాలన్నా ఇలాంటి చర్యలు తప్పనిసరి. ఉదాహరణకి ప్రణాళికా ప్రక్రియలో భాగంగా నిర్వహించే సర్వేల్లో మహిళల అభిప్రాయాలు తెలుసుకోవడం, ఫోకస్ గ్రూప్స్ చర్చల్లో మహిళలను కూడా భాగస్వాములను చేయడం అవసరం.

మౌలిక వసతులు, ఉమ్మడి భూముల వినియోగం, సహజ వనరులు, ఉపాధి వంటి సామాజికేతర రంగాలకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించే సమయంలో మహిళలను కూడా భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ముందుకు వచ్చే మహిళా సామాజిక నాయకులను గుర్తించి వారికి ఈ కార్యకలాపాల్లో భాగం కల్పించాలి. ■

*12వ పేజీ తరువాయి...*

## మహిళా సాధికారత - ప్రభుత్వ దృష్టికోణం

ప్రారంభించడం జరిగింది. బాలికల ఆర్థిక భవిష్యత్తును సంరక్షించాలనే ఉద్దేశ్యంతో చిన్న మొత్తాల పొదుపు పథకం "సుకన్య సమృద్ధి యోజన"ను - "బేటీ బచావో బేటీ పఢావో" ప్రోత్సాహక చర్యల్లో భాగంగా ప్రారంభించడం జరిగింది. సుకన్య సమృద్ధి యోజనకి దేశ వ్యాప్తంగా - 2016 జూన్ వరకు 87 లక్షల ఖాతాలు ప్రారంభమయ్యాయి.

### ముగింపు

ఇంత పెద్ద ప్రజాస్వామ్యంలో - ఎన్నో ముఖ్యమైన చర్యలు తీసుకున్నామని చెప్పడంలో సందేహం లేదు. అయితే పితృస్వామ్య ఆలోచనా ధోరణి కొన సాగుతున్నందువల్ల పోషణ, విద్య, ఉపాధి వంటి వివిధ రంగాలలో మహిళలకు సమాన అవకాశాలు అందటం లేదు. దీనికి తోడు - మహిళలపై హింస ఒక సవాలుగా కొనసాగుతూనే ఉంది. మహిళలకు సాధికారత కల్పించాలనే వ్యూహంలో చేపట్టే కృషిలో భాగంగా కొత్త "జాతీయ మహిళా విధానం" ప్రతిపాదించడం జరిగింది. ఆరోగ్యం, విద్య, ఆర్థిక, పరిపాలన, నిర్ణయం తీసుకోవడం, మహిళలపై హింస, గృహ నిర్మాణం, మౌలిక సదుపాయాల పరంగా వాతావరణాన్ని రూపొందించడం, రక్షిత త్రాగు నీరు, పారిశుధ్యం, ప్రసారమాధ్యమాలు, క్రీడలు, సాంఘిక భద్రత, అనుబంధ సేవలు మొదలైనవి, పర్యావరణం, వాతావరణ మార్పులతో పాటు 7 ప్రాధాన్యతా అంశాలను ముసాయిదా విధానంలో చేర్చడం జరిగింది. సైబర్ స్పేస్ ను మహిళలకు సురక్షితంగా ఉండేటట్లు చూడడం, ఎటువంటి ప్రతిఫలం లేకుండా మహిళలు చేసే పనులను తగ్గించే క్రమంలో భాగంగా - పనులను తిరిగి వర్గీకరించడం, రాజ్యాంగ పరిధికి లోబడి వ్యక్తిగత, సాధారణ చట్టాలను సమీక్షించడం, కృత్రిమ పునరుత్పత్తి మెళకువలు పొందడానికి మహిళలకు హక్కులు కల్పించడం, ఒంటరి మహిళల అవసరాలను గుర్తించడం, పారిశ్రామికవేత్తగా పాలుపంచుకునేందుకు తగిన వాతావరణాన్ని కల్పించడం వంటి సవాళ్ళను గుర్తించి పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. నిరంతర అభివృద్ధి సూచికల (SDG) సహాయంతో లింగ వివక్షను రూపుమాపాలన్న ఉద్దేశ్యంతో, నిజమైన సమానత్వంతో కూడిన ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి అజెండాను రూపొందించాలి. పౌర సమాజం, ప్రయివేటు రంగంతో సహా సంబంధిత భాగస్వామ్య పక్షాలన్నిటి సమిష్టి కృషి, సహకారం ద్వారా మాత్రమే ఇది సాధ్యమౌతుంది. ■

ప్రత్యేక వ్యాసం

# భారత స్వాతంత్ర్యోద్యమంలో మహిళల పాత్ర



**1880వ దశకం నుంచే భారతీయ పురుషులు, మహిళలు సాంఘిక సంస్కరణోద్యమాలకు నేతృత్వం వహిస్తూ వచ్చారు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా మహారాష్ట్ర, బెంగాల్‌లో ప్రచురితమైన మహిళల ఆత్మ కథలు, ఇతర రచనల్లో 'వ్యక్తిగతమే రాజకీయం' అన్న నినాదం పొడసూపింది. 19వ శతాబ్దంలో దేశమంతటా మహిళా సంఘాలు ఆవిర్భవించాయి. ఐర్లాండ్ – ఇంగ్లాండ్ సంతతికి చెందిన ఆన్నీ బీసెంట్ (1847–1933) 1917లో భారత జాతీయ కాంగ్రెస్ తొలి మహిళా అధ్యక్షులయ్యారు...**

భారత జాతీయోద్యమంలో బహుముఖమైన, సంక్లిష్టమైన దశలు ఎన్నో ఉన్నాయి. 19వ శతాబ్దం చివరి భాగం నుంచి 1947 వరకు జాతీయతా చర్చల్లో సాంఘిక సంస్కరణ అనే అంశం సజీవంగా కొనసాగింది. అదే సమయంలో సామాజిక, జాతీయ అంశాల పట్ల స్పృహ మహిళల్లో కూడా కొనసాగింది. న్యాయ సంస్కరణల కోసం, సామ్రాజ్య వ్యవస్థలో శాసన మండళ్లలో భారత్ చేర్పు డిమాండ్లు కూడా భారత జాతీయోద్యమం తొలి దశల్లో ప్రధానంగా చోటు చేసుకున్నాయి. 1880వ దశకం నుంచే భారతీయ పురుషులు, స్త్రీలు కూడా సాంఘిక సంస్కరణోద్యమాలకు నేతృత్వం వహిస్తూ వచ్చారు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా మహారాష్ట్ర, బెంగాల్‌లో ప్రచురితమైన మహిళల ఆత్మ కథలు, ఇతర రచనల్లో 'వ్యక్తిగతమే రాజకీయం' అన్న నినాదం పొడసూపింది. పురుషుల ఆధిపత్యం ఉన్న సాంఘిక సంస్కరణల రంగంలోకి మహిళలు అడుగు పెట్టడం అంటే, గతంతో ఉన్న బంధనాలు తెంచుకోవడంతో సమానం. (కొశాంబి,2007).

1920వ దశకంలో మహాత్మాగాంధీ నేతృత్వంలో జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో స్త్రీలను పెద్ద సంఖ్యలో చేర్చుకున్నారు. ఇంటా, వెలుపలా మహిళల హోదా గురించి గాంధీ ఎంతో నైపుణ్యంతో తన భావజాలాన్ని మలచారు. 1920వ దశకం నాటికి స్వాతంత్ర్య సంగ్రామానికి ఒక సామాజిక ప్రాతిపదిక ఏర్పడింది. బాల్యవివాహం, వితంతు పునర్వివాహం వంటి సమస్యలను కూడా గాంధీజీ, స్థానిక సంస్కర్తలు అప్పటికే పట్టించు కుంటున్నారు. 19వ శతాబ్దం చివరి భాగంలో విద్యాసంస్కరణలు, సామాజిక మార్పులు, కొంత మంది మహిళలతో సహా కొత్త పాఠకులు, రచయితలు తయారు అయ్యేందుకు దోహదం చేశాయి. వార్తా పత్రికల ద్వారా చదువుకున్న వారిలో విద్యా, రాజకీయ చైతన్యం పెరిగాయి. 19వ శతాబ్దంలో దేశమంతటా మహిళా సంఘాలు ఆవిర్భవించాయి. 1908లో బెంగాల్‌కి చెందిన విద్యావేత్త, కథా రచయితా రొకేయ సఖావత్ హుస్సేన్ 'సుల్తానా కల' రచించారు. ఈ లఘుకథ మహిళల స్వయంపాలన వ్యవస్థ అనే అంశాన్ని పాఠకులకు పరిచయం చేసింది. బెంగాల్ లో మరిన్ని మహిళా విప్లవ బృందాలు ఉద్భవించాయి. గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ మేనకోడలు అయిన సరళా దేవి చౌధ్రాణి 1910లో భారత స్త్రీ మహామండల్ ఏర్పాటు చేశారు. ఆమె హిందుత్వ పునరుద్ధరణనూ,

**డాక్టర్ జ్యోతి అత్వాల్,** అసోసియేట్ ప్రొఫెసర్, జవాహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, న్యూఢిల్లీ
E-mail: jyoti_atwal@mail.jnu.ac.in

రాజకీయ నిరసనను కలబోశారు. హిందూ అష్టమి పండుగకు ఆమె వీరాష్టమి అని పునః నామకరణం చేసి, చరిత్రలో వీరులకు నివాళి అర్పించారు.

కొత్త శతాబ్దం ప్రారంభమైన దశలో భారత జాతీయ కాంగ్రెస్ రాజకీయ కార్యకలాపాలన్నింటికీ బొంబాయి కేంద్రంగా మారింది. బెంగాల్‌లో ఎక్కువగా అజ్ఞాత సంఘాలే ఉండేవి. స్వదేశీ ఉద్యమం నడిపేందుకు మహిళలకు వారి కుటుంబాల నుంచే మద్దతు లభించేది. విదేశీ వస్త్రాల బహిష్కరణ, మద్యం దుకాణాల పై దాడులు ఈ కార్యకలాపాల్లో ప్రధానంగా ఉండేవి. 'భారత మాత' ఇతివృత్తంగా బెంగాల్ లో ఒక జాతీయతా వ్యవస్థ ఆ సమయంలోనే ప్రారంభమయింది. **1882లో బంకిం చంద్ర ఛటోపాధ్యాయ (1838-1894) మాతృభూమి కోసం ప్రాణాలర్పించిన భారతీయుల విప్లవకారుల జీవితాలను వర్ణిస్తూ 'ఆనంద్ మఠ్' పుస్తకం రాశారు. దీనిలో ఆయన రచించిన వందే మాతర గీతం ప్రజాదరణ పొంది,** ఆ తర్వాత వలసవాద వ్యవస్థను వ్యతిరేకించే భారతీయులకూ, సంఘాలకు జాతీయ గీతంగా మారింది.

మహిళల భాగస్వామ్యంలో రెండో దశలో, స్వదేశీ పాలన, రాజ్యాంగవాదం ప్రాముఖ్యత గడించాయి. ఈ దశలో కొంత మంది పాశ్చాత్య దేశాలకు చెందిన మహిళలు గణనీయమైన పాత్ర పోషించారు. ఐర్లాండ్-ఇంగ్లాండ్ సంతతికి చెందిన ఆన్నీ బీసెంట్ (1847-1933) 1917లో భారత జాతీయ కాంగ్రెస్ తొలి మహిళా అధ్యక్షులు అయ్యారు. థియోసోఫి సిద్ధాంతకర్త, సామ్యవాది అయిన బీసెంట్, లండన్ లో ఉద్యమ ప్రచారంలో శిక్షణ పొందారు. ఐర్లాండ్ నమూనా ఆధారంగా ఆమె హోమ్ రూల్ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఆమె సహచరి, మహిళలకు ఓటు హక్కు కోసం ఐర్లాండ్‌లో పోరాటం జరిపిన మార్గరెట్ కజిన్స్ (1878-1954), భారత మహిళల ఓటు హక్కుల బిల్లును రూపొందించి మహిళల భారత సంఘాన్ని స్థాపించారు. సరోజినీనాయుడు (1879-1949) 1917 కాలంలో ప్రముఖ జాతీయతావాదిగా ఆవిర్భవించారు. 1925లో ఆమె భారత జాతీయ కాంగ్రెస్ రెండో మహిళా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1905లో బెంగాల్‌లో దేశ విభజనకు వ్యతిరేకంగా నిరసన జరుగుతున్న సమయంలో సరోజిని నాయుడు భారత జాతీయోద్యమంలో చేరారు. 1915--1918 మధ్య కాలంలో ఆమె భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటించి మహిళల సాధికారత, జాతీయతావాదం గురించి ఉపన్యాసాలు ఇచ్చారు. భారత మహిళల సంఘం నెలకొల్పడంలో ఆమెకు కూడా సన్నిహిత ప్రమేయం ఉంది. లండన్ వెళ్లిన మహిళల ఓటు హక్కుల ప్రతినిధి బృందంలో ఆమె వెంట ఉన్నారు.

మూడో దశలో, ఒకటో ప్రపంచ యుద్ధం ముగింపు, 1919లో జలియన్ వాలా బాగ్ ఊచకోతతో దేశంలో వాతావరణం మారింది. స్వాతంత్ర్యం విషయంలో దేశప్రజలంతా ఏకమయ్యారు. 1919 సంవత్సరం ప్రారంభంలో బ్రిటిష్ వారు రౌలట్ చట్టం అమల్లోకి తెచ్చి, బహిరంగ సభలు/నిరసన ప్రదర్శనల పైన నిషేధం విధించి, పౌరహక్కులను కాలరాశారు. ఏప్రిల్ 13 వ తేదీన గాంధీజీ సత్యాగ్రహానికి, సహాయ నిరాకరణకూ పిలుపునిచ్చినప్పుడు, పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో పెద్ద సంఖ్యలో శాంతి యుతమైన ప్రదర్శన కోసం సమావేశమయ్యారు. వెయ్యిమందికి పైగా ఉన్న ఈ శాంతియుతమైన ప్రదర్శనకారులపైన బ్రిటీష వారు కాల్పులు జరిపి, మారణహోమం జరిపారు. వలసవాద శక్తుల హింస 1920-22 సంవత్సరాల్లో సహాయ నిరాకరణ ఉద్యమం తదుపరి దశకు తెర తీసింది. స్వదేశీ అజెండాను మించి న్యాయస్థానాలు, పాఠశాలల బహిష్కరణకు ఈ ఉద్యమం పిలుపునిచ్చింది. రాష్ట్రీయ స్త్రీ సంఘ్ వంటి స్వతంత్ర మహిళా సంఘాలను జిల్లా కాంగ్రెస్ కమిటీలలో విలీనం చేశారు. సహాయ నిరాకరణోద్యమం బెంగాల్ సరిహద్దులు దాటి వ్యాపించి, దేశంలో అన్ని ప్రాంతాల నుంచి మహిళలను కలుపుకుంటూ పోయింది. హిందూ-ముస్లిం ఐక్యతకు ఈ ఉద్యమం ప్రతీకగా నిలిచింది.

అహ్మదాబాద్‌లో అలీ బ్రదర్స్ తల్లి, పురుషులతో పాటుగా పికెటింగ్‌లో పాల్గొనవలసిందిగా కోరుతూ ఆరువేల మంది మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. సమాజంలో అణచివేతకు గురైన వర్గాల మహిళలకు కూడా గాంధీజీ ఉద్యమంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర ప్రదేశ్‌లో చైతన్య మూర్తి అయిన దుర్గాబాయ్, ఆలయ వేశ్యలుగా అప్పట్లో పరిగణించిన దేవదాసీలు వెయ్యిమందిని గాంధీజీ ఉపన్యాసం వినేందుకు ఒక చోట చేర్చడం విశేషం. ఈ బృందం నగల రూపంలో 20 వేల రూపాయల విరాళాలను కూడా సేకరించింది.

హిందూ వితంతువులు స్వతంత్ర పోరాటంలో పాల్గొనాలని కూడా గాంధీజీ గట్టిగా విశ్వసించేవారు. సత్యాగ్రహంలో ఎటువంటి శిక్షణ అవసరం లేని ఈ వర్గం మహిళలు ఆదర్శ సంగ్రామ వీరులని గాంధీజీ భావించేవారు. ఒక వితంతు మహిళ వ్యక్తిగతంగా చేసిన పరిత్యాగం ఒక రాజకీయ భావజాలంగా మార్పు చెందగలదని ఆయన నమ్మారు. చెప్పుకోదగ్గ సంఖ్యలో వితంతువులను స్వతంత్ర సేనానులుగా మార్చడంలో గాంధీజీకి పెద్ద ఫలితం లభించనప్పటికీ, ఆయన వైధవ్యంలో ఉన్న త్యాగాన్ని గొప్పగా ఎత్తి చూపేవారు. హిందూ వితంతు మహిళల జీవితాలకు ఒక ఆదర్శవంతమైన, రాజకీయంగా స్వరూపాన్ని ఆపాదించి

శాంతియుతమైన, నిరంతరమైన పోరాటానికి ఉదాహరణగా ప్రజలను జాగృతం చేసేందుకు గాంధీజీ ప్రయత్నించారు. అందువల్ల, వలస పాలనానంతర భారత దేశంలో అతి కష్టంతో జీవన పోరాటం సాగిస్తున్న వితంతు అయిన తల్లి పరాయి పాలనకు వ్యతిరేకంగా ఉన్న గతానికి, సుభిక్షమైన భవిష్యత్తుకి ప్రతీకగా ఆవిర్భవించిందని చెప్పాలి.

తాను బ్రహ్మచర్యం పాటిస్తానని ప్రతిజ్ఞ చేసిన తర్వాత తన శరీర వాంఛలను ఆధ్యాత్మిక శక్తిగా గాంధీజీ ఎలాగైతే మార్చుకున్నారో, అదే విధంగా వితంతువుల పరిత్యాగాన్ని ఒక స్ఫూర్తిగా ఆయన గౌరవించారు.

జాతీయ ఉద్యమంలో తర్వాతి దశలో మహిళలు విస్తృతంగా, వివిధ పాత్రల్లో పాల్గొనడం ప్రారంభించారు. 1920వ దశకంలో రాజకీయంగా ఉద్రిక్తపూరిత వాతావరణంలో, అమెరికాకి చెందిన కథెరిన్ మాయో అనే రచయిత్రి మదర్ ఇండియా అనే పుస్తకం వ్రాశారు. ఆమె మన దేశంలో రెండేళ్లు ఉన్నారు. హిందూ పురుషుల దాష్టీకాన్ని, కుటుంబంలో మహిళలు బానిసలుగా బతుకుతున్న తీరును ఆమె తన పుస్తకంలో తీవ్రంగా విమర్శించారు. భవిష్యత్తులో భౌగోళిక ప్రజాదరణ పొందగల పుస్తకమని దానిని అభివర్ణించారు (మృణాళిని సిన్హా, 2006). ఈ సంఘటనల విషయంలో చెప్పుకోవలసిన అతి ముఖ్యమైన విషయం ఏమిటి అంటే, 19 వ శతాబ్దం నుంచి హిందూ కుటుంబం అనేది బహిరంగ పరిశీలనకు గురి కావడం ప్రారంభమయింది. జాతీయతా వాదులు, సంస్కర్తల నేతృత్వంలో ఉన్న జాతీయోద్యమాలు కుటుంబంపై దృష్టి సారించి, గృహ వాతావరణం నుంచి హింసను తొలగించే పనిలో పడవలసి వచ్చింది. ఈ పుస్తకం పైన దేశంలో అనేక చోట్ల విమర్శలు వెల్లువెత్తాయి. భారతీయ పురుషులు, మహిళలనూ కూడా జాతీయ గౌరవంతో జోడించారు.

1930ల్లో మరొక ముఖ్యమైన పరిణామం శాసనోల్లంఘన ఉద్యమం. స్థానికంగా ఉత్పత్తి చేసే ఉప్పుపై పన్నుల విధింపుకి వ్యతిరేక స్పందనగా ప్రాథమికంగా ఈ ఉద్యమం ప్రారంభమయింది. సబర్మతి నదీ తీరం వెంట 24 రోజుల పాటు యాత్ర జరిగింది. ఈపాటికి యాత్రలకు, బహిష్కరణ కార్యక్రమాలకు, ప్రభాత్ ఫెరే (తెల్లవారు ఝామున వీధుల్లో తిరిగి దేశభక్తి గీతాలు ఆలపించే కార్యక్రమం) మొదలైన వాటికి నేతృత్వం వహించడంతో మహిళలకు శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు. మహిళలు తమ తమ సంఘాల్లో దేశభక్తి బృందాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. వీటిని దేశ సేవికా సంఘాలుగా పిలిచే వారు. మహిళలు స్వచ్ఛందంగా అరెస్ట్ అయ్యేవారు. శాంతియుత ప్రతిఘటన కోసం ఊరేగింపులకు నేతృత్వం వహించేవారు. కొంత మంది మహిళలు మాత్రం తీవ్రవాద బృందాలలో చేరి బ్రిటిష్ అధికారుల హత్యలకు సహాయం అందించేవారు.

1930ల్లో జైల్ భరో ఉద్యమంలో పాల్గొన్నవారిలో సరోజినీ నాయుడు, ముత్తులక్ష్మి రెడ్డి, మార్గరెట్ కజిన్స్, కమలాదేవి చటోపాధ్యాయ ప్రముఖులు. "సంప్రదాయ కుటుంబాలు, ఉదారవాద కుటుంబాలకు చెందినవారు, పట్టణ, గ్రామీణ కేంద్రాలకు చెందినవారు, అవివాహితలు, గృహిణులు, చిన్నా, పెద్దా అందరూ ముందుకి వచ్చి వలస పాలనకు వ్యతిరేకంగా ఉద్యమంలో పాల్గొన్నారు.' (ఫోర్బ్స్, 2005)

పురుషులు అరెస్ట్ అయిన సందర్భాల్లో శాసనోల్లంఘన కార్యక్రమాన్ని కొనసాగించడం, సమావేశాలు నిర్వహించడం వంటి బాధ్యతలను మహిళలు భుజానవేసుకునేవారు. అంతే కాకుండా, నూలు వడకడం, నిరాహార దీక్షల ద్వారా సత్యాగ్రహం మొదలైన గాంధేయ వాద నిర్మాణాత్మక పోరాటాన్ని కూడా వారు జరిపేవారు. 1930 దశకానికి సంబంధించి మహిళలు చెప్పిన కథలు, స్మృతులు ఎన్నో ఉన్నాయి. వారిలో కొంత మందిని సేవికలనీ లేదా స్కౌట్స్ అని పిలిచేవారు. ఉదాహరణకి, 1930 దరిదాపుల్లో లక్నో కాంగ్రెస్ సభను ప్రభుత్వం చట్టవ్యతిరేకమని ప్రకటించింది. ప్రముఖ హిందీ రచయితా మున్షీ ప్రేమ్ చంద్ భార్య శివరాణి తన జ్ఞాపకాల్లో ఇలా రాశారు: పోలీస్ లారీలో కూర్చున్న స్త్రీలు మహాత్మా గాంధీకి జై, భారత్ మాతకి జై అని నినాదాలు చేశారు. ఏడుగురు స్త్రీలు, ఒక ఇన్స్‌పెక్టర్, ఏడుగురు కానిస్టేబుల్స్ ఉన్నారు. మహిళలందరూ కూడా జాతీయ గీతం పాడుతూనే ఉన్నారు. ఇన్స్‌పెక్టర్ లారీలో నుంచి కిందకు దిగినప్పుడు చూస్తే వారి పక్కన కూర్చున్న కానిస్టేబుళ్ల కళ్ళల్లో నీళ్లు కనిపించాయి. శివరాణిని అరెస్ట్ చేసే ముందు ఆ ఇన్స్‌పెక్టర్ 50 మంది స్త్రీలను అరెస్ట్ చేసాడు, కానీ జైలుకు తీసుకుపోలేదు. నగరం వెలుపల ఎక్కడో దూరంగా కొత్త ప్రదేశంలో వారిని విడిచి పెట్టాడు. మహిళా ఆశ్రమంలో 12 వేల మంది హాజరైన ఒక బహిరంగ సమావేశంలో శివరాణి, తానూ అరెస్ట్ అయ్యే ప్రమాదం ఉందని తెలిసి కూడా, ఆవేశపూరితంగా ఉపన్యాసం ఇచ్చారు. 1931 నవంబర్‌లో మరోసారి విదేశీ వస్త్ర బహిష్కరణ జరిపినందుకు శివరాణిని మరో ఏడుగురు మహిళలను అరెస్ట్ చేశారు. (అత్వాల్ 2007). శివరాణీ దేవి సహాయ నిరాకరణ ఉద్యమంలో కూడా పాల్గొన్నారు. మహిళల్లో జాతీయత స్పృహ వివిధ స్థాయిల్లో జాగృతం కావడంతోనే, రాజకీయ స్వేచ్ఛకోసం వారు వివిధ మార్గాలను, పద్ధతులను తమంతట తామే అన్వేషించే పని ప్రారంభించారు.

మరొక ముఖ్యమైన దేశభక్తి సంస్థ హిందూస్తాన్ సామ్యవాద గణతంత్ర సంఘం ద్వారా దుర్గా వదిన అని పిలిచే దుర్గావతి దేవి (1907–1999) ఉద్యమంలో పాల్గొన్నారు. ఆమె, ఆమె భర్త భగవతి చరణ్ వోహ్రా HSRAలో సభ్యులు. సాండర్స్ హత్య అనంతరం మారువేషంలో భగత్ సింగ్

పారిపోయిన రైలు ప్రయాణంలో ఆమె కూడా భగత్ సింగ్ వెంట ఉన్నారు. 1930లో మరొక విప్లవ సంఘటన చిట్టగాంగ్ ఆయుధాగారం దాడి కేసు. కల్పనా దత్ (1913–1995) సూర్య సేన్ నేతృత్వంలోని సాయుధ తిరుగుబాటు బృందం అయిన ఇండియన్ రిపబ్లిక్ ఆర్మీ చట్టగ్రామ్ శాఖలో 1931 మేలో చేరారు. చిట్టగాంగ్ లోని యూరోపియన్ క్లబ్ పైన ఆమె ప్రీతిలత వడ్డేదార్‌తో కలిసి దాడి చేశారు. దాడికి వారం రోజుల ముందు ఆమె ఆ ప్రాంతంలో రెక్కీ – సమాచార సేకరణ – జరుపుతుండగా అరెస్ట్ చేశారు. బెయిల్‌పైన విడుదల కాగానే ఆమె అజ్ఞాతంలోకి వెళ్లి పోయారు. 1933 ఫిబ్రవరి 17న పోలీసులు వారు దాగిఉన్న ప్రదేశాన్ని చుట్టుముట్టి సూర్య సేన్ ను అరెస్ట్ చేశారు. అయితే కల్పన తప్పించుకోగలిగారు. చిట్టగాంగ్ ఆయుధా గారం దాడి కేసులో రెండో అదనపు విచారణలో కల్పనకు జీవిత ఖైదు విధించారు, ఆమె 1939 లో విడుదలయ్యారు.

1930ల్లో కమలాదేవి చటోపాధ్యాయ (1903 – 1988) గాంధీ ఉద్యమంలో, ముఖ్యంగా ఉప్పు సత్యాగ్రహంలో, ప్రధాన నేతగా ఆవిర్భవించారు. ఆ తర్వాత స్వతంత్ర భారత దేశంలో ఆమె భారతీయ చేతి వృత్తులు, చేనేత, రంగస్థల కళలను ప్రోత్సహించడంలో ఎంతగానో ఆసక్తి కనబరిచారు. గాంధీ, నెహ్రూ, సామ్యవాదుల మధ్య త్రికోణం మధ్యలో చిక్కుకున్న కమలాదేవి కాంగ్రెస్ నిర్ణయాల్లో కీలక భాగస్వామి అయ్యారు. భారత ప్రభుత్వం 1955 లో ఆమెను పద్మ భూషణ్, ఆ తర్వాత 1987 లో రెండో అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్‌తో సత్కరించింది. సామాజిక నేతృత్వానికి గానూ ఆమెకు 1966లో రామన్ మెగసెసే అవార్డు కూడా లభించింది. సంగీత నాటక అకాడెమీ జీవన సాఫల్యానికి ఇచ్చే రత్న సదస్య ఫెలోషిప్ ఆమెకు 1974లో లభించింది.

సరోజినీ నాయుడు మరో పక్క ఎక్కువగా రాజకీయ అవకాశాలు పొందారు, 1925లో ఆమె కాన్పూర్‌లో భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక సదస్సుకు అధ్యక్షత వహించారు. 1929లో ఆమె దక్షిణాఫ్రికాలో తూర్పు ఆఫ్రికా భారత కాంగ్రెస్‌కి అధ్యక్షత వహించారు. మన దేశంలో ప్లేగ్ మహమ్మారి వ్యాపించినప్పుడు ఆమె చేసిన కృషికి గుర్తింపుగా బ్రిటిష్ ప్రభుత్వం ఆమెకు కైసర్–ఎ–హింద్ పతకం ప్రదానం చేసింది.

1930లో ఉప్పు సత్యాగ్రహం సమయంలో గుజరాత్‌లోని ధర్సాన ఉప్పు కర్మాగారం వద్ద మహిళా నిరసన ప్రదర్శనకారులలో ఆమె కూడా ఉన్నారు. ధర్సానాలో బ్రిటిష్ ఆధిపత్యంలో ఉన్న సైనికులు సత్యాగ్రహీలను కొట్టారు. 1931లో ఆమె గాంధీ, మదన్ మోహన్ మాలవీయతో కలిసి రౌండ్ టేబుల్ కాన్ఫరేన్స్‌లో పాల్గొన్నారు.

శాసనోల్లంఘనోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన సరోజినీ నాయుడు గాంధీ, ఇతర నాయకులతో కలిసి జైలుకి వెళ్లారు. 1942లో మళ్ళీ క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో ఆమె మళ్ళీ అరెస్టయ్యారు. ఆ తర్వాత 1947 నుంచి 1949 వరకు సరోజినీ నాయుడు ఆగ్రా, అవధ్ సంయుక్త జిల్లాలకు తొలి మహిళా గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.

మరొక జాతీయ నాయకురాలు అరుణా అసఫ్ అలీ (1909–1996), కాంగ్రెస్ లోనూ, వెలుపలా కూడా ఎంతగానో గౌరవం సంపాదించుకున్నారు. క్విట్ ఇండియా ఉద్యమం సమయంలో బొంబాయిలోని గవాలియా ట్యాంక్ మైదానంలో భారత జాతీయ కాంగ్రెస్ పతాకాన్ని ఎగురవేసిన ఘనత ఆమెది. 1958లో ఆమెను ఢిల్లీ తొలి మేయర్‌గా నియమించారు. 1997లో ఆమెకు మరణానంతరం మన దేశంలో అత్యున్నత పౌర పురస్కారం భారత్ రత్నతో గౌరవించారు. అసఫ్ అలీని వివాహం చేసుకున్న తర్వాత ఆమె కాంగ్రెస్ పార్టీలో సభ్యురాలయ్యారు, ఉప్పు సత్యాగ్రహం సమయంలో ప్రజా యాత్రల్లో పాల్గొన్నారు. ఆమెను దేశ దిమ్మరి అనే పేరుతో అరెస్ట్ చేసిన కారణంగా 1931లో రాజకీయ ఖైదీల విడుదలకు నిర్దేశించిన గాంధీ–ఇర్విన్ ఒప్పందం కింద విడుదల చేయలేదు. ఆమెను కూడా విడుదల చేయనిదే తాము కూడా జైలు నుంచి బయటకు వెళ్ళమని పట్టుపట్టిన ఆమె తోటి మహిళా ఖైదీలు గాంధీజీ జోక్యంతోనే తమ పట్టు విడిచారు. ప్రజా ఉద్యమం కారణంగానే ఆ తర్వాత ఆమె విడుదల సాధ్యపడింది. 1932లో ఆమె తీహార్ జైల్లో ఖైదీగా ఉండగా ఆమె రాజకీయ ఖైదీల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపిస్తూ నిరాహార దీక్ష చేపట్టారు. ఆమె దీక్ష కారణంగా తీహార్ జైల్లో ఖైదీల స్థితిగతులు మెరుగు పడ్డాయి. అయితే ఆ తరువాత ఆమెను అంబాలా జైలుకు తరలించి ఏకాంత నిర్బంధం విధించారు. విడుదల తర్వాత ఆమె రాజకీయాల్లో చురుకుగా పాల్గొనలేదు.

1942, ఆగస్టు 8వ తేదీన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బొంబాయి సదస్సులో క్విట్ ఇండియా తీర్మానాన్ని ఆమోదించింది.

స్థూలంగా చెప్పాలంటే, జాతీయో ద్యమంలో పాల్గొన్న భారతీయ మహిళల గురించిన మనోచిత్రం మదర్ ఇండియా, విక్టోరియన్ నైతికత పొరల నుంచి వెలువడ్డ నిర్వచనాలే. జాతీయతా ఉద్యమాలకు నేతృత్వం వహించినవారు ఎక్కువగా ఎగువ మధ్య తరగతి వారే. ఇటీవల సంవత్సరాల్లో దళిత, గిరిజన మహిళలు కూడా చరిత్రలో తమ స్థానం తమకు ఇవ్వాలని కోరుతున్నారు. ఇంకా ఇటువంటి కథలు ఎన్నో రాయవలసి ఉంది. ఎన్నో చరిత్రలు నమోదు కావలసి ఉంది.

■

స్ఫూర్తి

# క్రీడల్లో మహిళా సాధికారత



**ప్రాచీన కాలంలో మహిళలకు కూడా పురుషులతో సమానంగా క్రీడలు, రాజ్య పాలన, సైనిక కృత్యాలలో శిక్షణ ఇచ్చేవారు. నేడు మహిళలు, బాలికలకు ప్రత్యేకమైన క్రీడా అకాడమీలు మరియు ప్రాంగణాల కొరత అధికంగా ఉంది. వీరికి ప్రత్యేకమైన క్రీడా ప్రాంగణాలు, అకాడమీలు ఉండడం చాలా అవసరం. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, రక్షణ దృష్ట్యా కూడా తల్లిదండ్రులు పిల్లలను దూర ప్రాంతాలకు పంపి క్రీడలలో శిక్షణ ఇప్పించలేకపోతున్నారు.**

నేడు దేశమంతా సింధు నామ స్మరణతో మార్మోగుతోంది అయితే ఈ గుర్తింపుకు చేరడానికి ఆమె చేసిన కృషిని అందరూ గుర్తించాలి. మనిషి పుట్టిన తర్వాత మొదట ఆడేది ఆటలే. ఆటలు మన జీవితంలో భాగం. స్కూల్లో చదివినపుడు కూడా, పిల్లలు ఇంటర్వల్ కొట్టేవరకూ ఎదురు చూస్తారు. ఆటల పీరియడ్ కోసం అర్రులు చాస్తారు. ఐదవ తరగతి వరకూ ఆటల్లో లింగ భేదం చాలా తక్కువే అని చెప్పవచ్చు. ఆరవ తరగతి చేరేసరికి క్రీడల్లో లింగ భేదం పొడచూపడం మొదలవుతుంది. సామాజిక వ్యవస్థ ఒక కారణమైతే, కుటుంబ వ్యవస్థ ఒక కారణం. దశాబ్ద కాలంగా మాత్రం క్రీడల్లో పాల్గొనే బాలికలు/మహిళల సంఖ్య పెరిగిందనే చెప్పవచ్చు. చదువుతో పాటు క్రీడల్లో రాణించే బాలికలు/మహిళల సంఖ్య గణనీయంగా పెరిగింది. కాలం ఇంకా మారాలి. ప్రపంచ వేగంతో పోటీ పడే అన్ని రంగాల్లో మాదిరిగానే క్రీడా రంగంలో మహిళలు ఇంకా వేగంగా దూసుకు వెళ్ళాలి. క్రీడారంగం మహిళా ప్రగతికి ఒక మినహాయింపు అనే ఆలోచన నుండి ముందు బాలికలు/మహిళలు బయటికి రావాలి.

**1970: కమల్జిత్ సంధూ ఏషియన్ గేమ్స్‌లో బంగారు పతకం గెలుచుకున్న మొదటి భారతీయ మహిళ.**

మన జనాభా పరంగా ఆలోచిస్తే, జనాభాలో సగం భాగం మహిళలే. మరి ఈ సగ భాగానికి పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ భాగం అందడం లేదన్నది వాస్తవం. ముఖ్యంగా క్రీడా రంగంలో ఆశించిన అభివృద్ధి, మహిళా ప్రాతినిధ్యం ఇంకా కొరవడి ఉంది. పాఠశాల స్థాయి నుండే క్రీడల్లో శిక్షణ, ప్రోత్సాహం ఉండాలి. సాధించిన విజయాలకు తగిన ప్రచారం, భవిష్యత్ ప్రగతి కొరకు ప్రణాళిక ఉండాలి. క్రీడా స్ఫూర్తి మెండుగా ఉండాలి, ఆత్మవిశ్వాసం ఉండాలి. తమ పథంలో ఆటంకాలు, సవాళ్లు ఎదురైనా వాటిని అధిగమించే ఆత్మస్థైర్యం కలిగి ఉండాలి. క్రీడ స్ఫూర్తి జీవితం పట్ల అవగాహను కూడ పెంచుతుంది. దేశానికి వన్నె తెచ్చే పతకాలను సాధించడంలో ఇప్పటికే వివిధ క్రీడల్లో కొందరు మహిళలు ముందున్నారు. ప్రభుత్వం కూడా క్రీడల ఆవశ్యకతను, మహిళా ప్రాతినిధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నేడు క్రీడా రంగంలో ఎన్నో మార్పులు చేస్తోంది.

పర్వతారోహణ, హాకీ, కబడ్డీ, అథ్లెటిక్స్, క్రికెట్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్.....ఏదైనా కానీ మహిళలు చేపట్టలేని క్రీడ లేదు.

**విజయభాను కోటే,** ఫ్రీలాన్సర్, విశాఖపట్నం
E-mail: rajsamvizzi@gmail.com

కావలసినది ఆత్మస్థైర్యం, సమాజం మరియు కుటుంబం నుండి ప్రోత్సాహం.

గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు, యువత ఎక్కడ కాస్త ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ ఆటలు మొదలు పెడతారు. పట్టణాల్లో పార్కులు, మినీ స్టేడియం లు ఉంటాయి. కానీ అక్కడికి అందరికీ ఉచిత ప్రవేశం ఉండదు. మనకు ఉన్న కొరత క్రీడా అకాడమీలు, క్రీడా ప్రాంగణాలు. వీటి కొరత వల్ల అన్ని ప్రాంతాల్లోనూ క్రీడాభివృద్ధి కుంటుపడుతుంది. ముఖ్యంగా మహిళలు, బాలికలకు ప్రత్యేకమైన క్రీడా అకాడమీలు మరియు ప్రాంగణాల కొరత అధికంగా ఉంది. వీరికి ప్రత్యేకమైన క్రీడా ప్రాంగణాలు, అకాడమీలు ఉండడం చాలా అవసరం. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, రక్షణ దృష్ట్యా కూడా తల్లిదండ్రులు పిల్లలను దూర ప్రాంతాలకు పంపి క్రీడలలో శిక్షణ ఇప్పించలేకపోతున్నారు. ఇపుడు "పైకా" ఆటలు కాస్త ఊరట కలిగిస్తున్నప్పటికీ వాటి అమలు తీరు ఇంకా మెరుగు పడాల్సి ఉంది.

**వివిధ క్రీడల్లో మహిళల స్థానం:**

ప్రాచీన కాలంలో మహిళలకు కూడా పురుషులతో సమానంగా క్రీడలు, రాజ్య పాలన, సైనిక కృత్యాలలో శిక్షణ ఇచ్చేవారు. మధ్య యుగంలో మహిళల అణచివేత వలన బాలికలు, మహిళలు ఎన్నో సామాజిక అంశాల నుండి క్రమంగా దూరం అయ్యారు. ఆధునిక కాలంలో అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని ఆశించినప్పటికీ మార్పు రావడానికి చాలా సమయం పట్టింది. రెండు దశాబ్దాల క్రితం నుండి క్రీడలలో మహిళా ప్రాతినిధ్యం క్రమంగా బలాన్ని పుంజుకుంది. ఇందుకు ప్రభుత్వం కూడా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టింది. పి.టి. ఉష విజయాలను చూశాక, సమాజం దృష్టి అథ్లెటిక్స్ వైపు మళ్ళింది. ఆడపిల్లలను ఆటలకు పంపవచ్చని తల్లిదండ్రుల్లో ఆలోచన పెరిగిందని చెప్పవచ్చు. మహిళలు వివిధ క్రీడల్లో రాణించిన ప్రతిసారి సమాజం అభిప్రాయంలోనూ, ఆచరణలోనూ మార్పులు చోటు చేసుకుంటూ వచ్చాయి. సానియా మీర్జా విజయ పరంపర, సైనా నెహ్వాల్ విజయ భేరి ప్రపంచపు అభిప్రాయాలను మార్చడానికి ప్రయత్నించాయి. ఇపుడు ప్రపంచం మొత్తం దృష్టి కేంద్రీకరించిన రియో ఒలింపిక్స్‌లో 119 మంది భారత క్రీడాకారులలో 54 మంది మహిళా క్రీడాకారులు ఉన్నారు. అంటే దాదాపు యాభై శాతం మహిళా ప్రాతినిధ్యం ఉండడం అభినందనీయం. అయితే వీరిలో కేవలం ముగ్గురు మహిళలు మాత్రమే పతకాల స్థాయికి రావడం మన శిక్షణా సౌకర్యాల లేమిని తెలియజేస్తోంది.

**కేంద్ర మహిళా సాధికారత శాఖ:**

ఈ శాఖలో క్రీడల అభివృద్ధికి, టోర్నీల నిర్వహణకు సంఘాలను ఏర్పాటు చెయ్యాలి. మహిళా ఒలింపిక్ సంఘాలను ప్రాంతాల వారీగా ఏర్పాటు చెయ్యాలి. మహిళల ప్రాతినిధ్యాన్ని తీర్చిదిద్ది, అంతర్జాతీయ స్థాయిలో మహిళా క్రీడాకారులను తయారుచేసేందుకు ప్రత్యేక పథకాలను అమలుపరచాలి.

SRM యూనివర్సిటీ తమిళనాడు తమ విద్యార్థులకు స్పోర్ట్స్ స్కాలర్ షిప్ (క్రికెట్, బాస్కెట్ బాల్, వాలీ బాల్, ఫుట్ బాల్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్ మరియు చెస్) ఇస్తుంది. అలాగే రిజ్వీ కాలేజీ, ముంబై, ఢిల్లీ యూనివర్సిటీ, సెయింట్ స్టీఫెన్ కాలేజీ, ఢిల్లీ వివిధ క్రీడలకు స్పోర్ట్స్ స్కాలర్ షిప్ అందిస్తున్నాయి. ఇందుకు గాను స్కాలర్ షిప్‌కు అప్లై చేసే విద్యార్థులు చాలా కఠినమైన పరీక్షలను నెగ్గవలసి ఉంటుంది. వారు క్రీడలను తమ ప్రొఫెషన్‌గా మార్చుకునేందుకు దోహదపడతారు ఈ కాలేజీ వారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) మరియు నేతాజీ సుభాష్ జాతీయ క్రీడా సంస్థ (NSNIS) వారు రాష్ట్ర స్థాయి మరియు జాతీయ స్థాయి స్కాలర్‌షిప్‌లతో పాటు మహిళా క్రీడాకారులకు ప్రత్యేకమైన స్కాలర్‌షిప్‌లు అందిస్తారు. ఇక్కడ కోచ్‌లకు కూడా శిక్షణ ఇచ్చే విభాగం ఉంది. TNEA మరియు అన్నా యూనివర్సిటీ, తమిళనాడులో స్పోర్ట్స్ కోటా సీట్లను పెంచి, 51 క్రీడలలో శిక్షణ ఇస్తూ తమ ఇంజనీరింగ్ కళాశాలలో క్రీడలను ప్రోత్సహిస్తున్నారు.

**ప్రభుత్వ పథకాలు:**

- మహిళా అకాడమీల సంఖ్య పెరగాలి.
- టోర్నమెంట్లను అన్ని స్థాయిల్లోనూ పెంచాలి. (గ్రామీణ, జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి)
- మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీయాలి.
- చిన్న ప్రాంతాల్లో కూడా మినీ స్టేడియంలు, ఇండోర్ స్టేడియంలు నిర్మించాలి.
- ప్రతి ప్రాంతంలోనూ ఆటలకు మైదానాలు, పార్కులు ఉండేలా చర్యలు తీసుకోవాలి.
- కార్పోరేట్ జంగిల్స్
- ప్రతి క్రీడలోనూ మహిళా ప్రాతినిధ్యం పెరిగేలా చర్యలు తీసుకోవాలి.
- దేశ ప్రతిష్టను ఇనుమడింపజేసే విధంగా మహిళా క్రీడాకారులను తయారుచేసు కోవాలి.
- అర్జున, రాజీవ్ గాంధీ ఖేల్ రత్న, పద్మశ్రీ, పద్మభూషణ్ లాంటి పురస్కారాలతో పాటు మహిళా క్రీడాకారుల పేర్లతో పురస్కారాలను ఇవ్వాలి.
- ప్రభుత్వం ప్రతి ప్రాంతంలోనూ స్పోర్ట్స్ అకాడమీలను ఏర్పాటు చెయ్యాలి.
- యూనివర్సిటీలు, కాలేజీలు స్పోర్ట్స్ స్కాలర్షిప్స్ ఇవ్వాలి.

- క్రీడాకారులను పూర్తి స్థాయిలో ఆటకు సిద్ధం చెయ్యగలవి స్పోర్ట్స్ అకాడమీలు.
- అంతర్జాతీయ క్రీడలు జరిగినపుడు ఈ అకాడమీల గొప్పతనం మనకు అర్థం అవుతుంది.
- ఆటలు ఐకమత్యాన్ని పెంచుతాయి. జాతీయ భావాన్ని ఇనుమడింపజేస్తాయి. ఈ వాస్తవం ప్రజలకు బోధపడేలా చర్యలు తీసుకోవాలి.
- క్రీడలలో దిశానిర్దేశం కొరకు ఒక ప్రత్యేకమైన విభాగాన్ని ఏర్పాటు చెయ్యాలి.
- నిధుల కొరత లేకుండా చూడాలి. ప్రభుత్వ నిధులు క్రీడల నిర్వహణకే గాక, శిక్షణ సమయంలో క్రీడాకారుల అవసరాలను తీర్చడం కొరకు కూడా వినియోగించాలి.
- క్రీడలలో శిక్షణ ఇవ్వడానికి నైపుణ్యం కలిగిన శిక్షకులను నియమించాలి.
- శిక్షణ తీసుకునే క్రీడాకారులకూ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ఆడే క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి.
- అవసరమైన సామాగ్రి ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.
- దేశవ్యాప్తంగా శిక్షణా సంస్థలు ఉండాలి.
- క్రీడా విధానాలకు మార్పులు మరియు సవరణలు చేసి, నేటి సమాజానికి అవసరమైన యువ క్రీడాకారుల తయారీకి సంసిద్ధతను సాధించాలి.

**కొన్ని వైఫల్యాలు:**

వదోదరకు చెందిన పుష్పా గుప్త నూడుల్స్ అమ్ముకుంటోంది. ఎన్ సి సిలో షూటింగ్ టోర్నీల్లో ఎన్నో పతకాలు సాధించింది. ఇలా ఎంతో మంది క్రీడాకారులు క్రీడా రంగాన్ని ఎన్నుకుని, అందులో సరైన ప్రోత్సాహం కరువై, జీవనోపాధి దొరక్క ఆ రంగాన్ని వదిలేసి, నిరాశగా వేరే రంగాలవైపు మళ్ళుతున్నారు. ఇటువంటి వారిని చూసి క్రీడలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు. ముఖ్యంగా ఆడపిల్లల తల్లిదండ్రులు క్రీడల్లో పాల్గొనడానికి తమ పిల్లలకు అవకాశం ఇవ్వడానికి సందేహిస్తున్నారు. ఇందుకు తగిన కారణాలు లేకపోలేదు. ఏ రంగంలోనైనా లైంగిక వేధింపులు ఉన్నా, ఈ రంగంలో ఎక్కువ అనే నానుడి ఉంది. అంతే గాక క్రీడల్లో రాణించడానికి క్రీడాకారులు మాదక ద్రవ్యాలకు బానిసలు అవుతారని, స్టిరాయిడ్స్ తీసుకుంటారని ప్రజల్లో ఒక విశ్వాసం ఉంది. అలాగే క్రీడా చట్టాలు క్రీడాకారులకు సరైన న్యాయం చేయలేవనీ, దిశానిర్దేశానికి సరైన అకాడమీలు లేవని చాలా మంది అభిప్రాయం. ఆర్థిక పరంగా నిమ్న, మధ్య తరగతి వర్గాలు క్రీడల వైపు దృష్టి సారించడానికి భయపడతారు. అలాగే క్రీడా రంగంలో సినిమా రంగంలో వలే క్రీడాకారులకు అభద్రతా భావం ఏర్పడుతుందని, వారు ఓడిపోయినపుడు సమాజం, కుటుంబం, ప్రభుత్వం వారికి తోడు నిలవరనీ, ఇందువల్ల క్రీడాకారులు మాదక ద్రవ్యాలకు బానిసలు అవుతారని, ఆత్మహత్యలు చేసుకుంటారని ఒక అభిప్రాయం ఉంది. ఇది దేశానికి అవమానం. ఇటువంటి క్రీడాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి. వారికి తగిన సదుపాయాలు కల్పించి, జీవనోపాధి కల్పించాలి. ఉత్తమ శిక్షణను అందించి అంతర్జాతీయ పోటీలకు పంపించాలి.

**కొన్ని వాస్తవాలు:**

- హర్యానాలో ఎక్కువగా బాలికల భ్రూణ హత్యలు ఉంటాయి. కానీ ఇక్కడ మహిళా క్రీడాకారులు పెరిగేకొద్దీ సామాజికంగా కూడా మార్పు కనిపిస్తోందని భావిస్తున్నారు ఇక్కడ భ్రూణ హత్యలకు వ్యతిరేకంగా పోరాడుతున్న సామాజిక కార్యకర్తలు.
- ప్రభుత్వాలు ఇప్పటికే ప్రాంతీయ క్రీడా అకాడమీల ఏర్పాటుకు కృషి మొదలు పెట్టాయి.
- గిరిజన మరియు గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికి తీసేందుకు గిరిజన క్రీడా పాఠశాలలు మరియు ప్రాంతీయ క్రీడా టోర్నీల నిర్వహణకు నడుం కట్టింది.
- గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు చర్చలు జరుగుతున్నాయి.
- నిష్ణాతులైన కోచ్ ల నియామకానికి కసరత్తులు జరుగుతున్నాయి.

క్రీడలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. మానసిక, శారీరక వికాసానికి క్రీడల ఆవశ్యకతను గుర్తించాలి. ఈ కాలంలో క్రీడల ప్రాముఖ్యతను అందరూ గుర్తించారు. ఈ రంగాన్ని జీవనోపాధిగా కూడా స్వీకరిస్తున్నారు. బ్యాడ్మింటన్ లో సైనా నెహ్వాల్ ప్రపంచంలో రెండవ ర్యాంకును సాధించింది. నేడు మన పి.వి.సింధు రియోడిజెనేరో ఒలింపిక్స్ బ్యాడ్మింటన్ పోటీల్లో రజత పతకం సాధించి మహిళ శక్తిని నిరూపించింది. భారతదేశం బ్యాడ్మింటన్‌లో అగ్రస్థానంలో నిలిచేలా చేసింది. ఆసియా పవర్ హౌస్‌గా పేరు గాంచిన ఫుట్ బాల్ క్రీడలో మహిళలు ఇంకా ప్రగతి సాధించాల్సి ఉంది. వాలీబాల్‌లో మహిళల ప్రాతినిధ్యం కూడా తక్కువే. సానియా మీర్జా అంతర్జాతీయ క్రీడా రంగంలో భారత్ కు కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టిన టెన్నిస్ లో ఎన్నో విజయాలను నమోదు చేసుకుంది. ఈ క్రీడను ఉన్నత శిఖరాలపై నిలబెట్టింది. అలాగే మహిళా క్రికెట్ జట్టు నెమ్మదిగానే అయినా, బలాన్ని పుంజుకుని మంచి టీంగా పేరు పొందింది. క్రీడా ప్రావీణ్య లోపం మన దేశంలో చాలా చోట్ల కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంది. క్రీడా రంగానికి ఇంకా వన్నె తేవాలంటే భారతదేశంలోని అన్ని ప్రాంతాల నుండీ మరుగున ఉన్న క్రీడాకారులను వెలికి తీసి, సాన బెట్టి, వెలుగులోకి తీసుకురావాలి. ఈ

*తరువాయి 35వ పేజీలో...*



# విజ్ఞాన విపంచి

ప్రాతూరి పోతయ్య శర్మ

1. ఇటీవల మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డవలప్‌మెంట్‌ని ఎకనామిక్ / కామర్స్ క్లస్టర్ నుండి, ఏ క్లస్టర్ లోనికి మర్చారు?
ఎ) ఇన్‌ఫ్రాస్ట్రక్చర్
బి) సోషల్ సెక్టార్ క్లస్టర్
సి) రెగ్యులేటరీ డి) ఇవేవికావు
2. అతిసప గోడ వివరాలేవి?
ఎ) $ 1,50,000 తో బంగ్లాదేశ్‌లో నిర్మించ దలిచారు.
బి) 1038 నుండి 10 సంవత్సరాల పాటు అతిస బుద్ధిస్ట్ టీచర్, టిబెట్‌లో నివశించారు.
సి) 3 అంతస్థుల బిల్డింగ్ ఎత్తులో ఉంటుంది.
డి) పైవన్నీ.
3. "గోదాన్", "నిర్మల" నవలలు ఎవరు రచించారు?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) ప్రేమ్‌చంద్
సి) బంకిం చంద్ర ఛటర్జీ
డి) రాజారామ్మోహన్ రాయ్
4. INSPIRE (ఇన్నోవేషన్ ఇన్‌సైన్స్ పర్స్యూట్ ఫర్ ఇన్‌స్పైర్డ్ రిసెర్చ్) అవార్డుల పేరుని దేనిగా మార్చనున్నారు?
ఎ) RAPID
బి) MANAK (మిలియన్ మైండ్స్ ఆగ్‌మెంటింగ్ నేషనల్ ఆస్పిరేషన్స్ అండ్ నాలెడ్జ్)
సి) PRAGATI డి) NITI ఆయోగ్
5. సమాచార హక్కు చట్టం (RTI)లో సెక్షన్ 24 కింద, ఇటీవల వేటిని మినహాయించారు?
ఎ) స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్
బి) రిసెర్చ్ & ఎనాలిసిస్‌లింగ్
సి) నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్
డి) అస్సాం రైఫిల్స్
6. ఈ క్రింది వాటిల్లో ఏది కరక్ట్?
ఎ) వూడీ (Woody) దీవుల మరోపేరు, యాన్‌గ్జింగ్ (Yonxing) దీవులు.
బి) పార్సెల్ దీవుల మరోపేరు, గ్జిషా (Xisha) దీవులు.
సి) స్ప్రాట్లీ దీవులు, సౌత్ చైనా సముద్రంలో వున్నాయి.
డి) పైవన్నీ (ఇటీవల చైనా చర్యలవల్ల వార్తలో వున్నాయి.
7. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ కన్వెన్షన్స్ 182 మరియు 138 ప్రకారం వేటిని నిషేధించాలి? వివరాలేవి?
ఎ) అన్నిరకాల బాలకార్మికుల సేవలను.
బి) భారతదేశంలో 14 ఏళ్ళ వయస్సులో వున్న బాలురు.
సి) ఇటీవల చైల్డ్ లేబర్ ప్రొహిబిషన్ & రెగ్యులేషన్) సవరణ బిల్లు 2016ను పార్లమెంట్ ఆమోదించింది.
డి) పైవన్నీ.
8. రైల్వే బోర్డ్ ఛైర్మెన్ ఎవరు?
ఎ) ఎ.ఎస్. కిరణ్ కుమార్ బి) ఎ.కె.మిట్టల్
సి) ఎస్. క్రిస్టోఫర్ డి) రఘురాంరాజన్
9. ఇటీవల వార్తల్లో వచ్చిన "నైన్ డాష్ లైన్" దేనికి సంబంధించినది?
ఎ) కంప్యూటర్ లాంగ్వేజ్
బి) సౌత్ చైనా సముద్రంలో చైనా గీసుకున్న సరిహద్దు రేఖ.
సి) గణితశాస్త్ర సూత్రం
డి) రసాయనశాస్త్ర సూచిక
10. "త్రిపురసుందరి ఎక్స్‌ప్రెస్" ఏ నగరాల మధ్య నడుస్తుంది?
ఎ) కోల్‌కత–ఢాకా
బి) అగర్తలా నుండి న్యూఢిల్లీ
సి) ఢిల్లీ–లాహోర్ డి) చెన్నయ్–కోల్‌కత
11. 2016 ఒలింపిక్ క్రీడల వివరాలేవి?
ఎ) పాల్గొన్న దేశాలు సుమారు 205
బి) పోటీల సంఖ్య (స్పోర్ట్స్ 42 & ఈవెంట్స్ 306)
సి) చిహ్నం – వినిసియస్ డి) పైవన్నీ
12. 2016 ఒలింపిక్స్ తొలి బంగారు పతక విజేత ఎవరు?
ఎ) దీపాకర్మాకర్ బి) వర్జీనియా థ్రాషర్.
సి) మైకేల్ ఫెల్ప్స్. డి) మిల్కాసింగ్
13. వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (WII) ఎక్కడుంది?
ఎ) భోపాల్ బి) డెహ్రాడూన్
సి) లక్నో డి) బెంగళూరు
14. ఇటీవల పాక్షికంగా కూలిన మహాద్ బ్రిడ్జ్ ఏ నది మీద బ్రిటీష్ కాలంలో నిర్మించారు?
ఎ) సబర్మతి
బి) సావిత్రి నది (రాయ్‌గఢ్ జిల్లా మహారాష్ట్ర)
సి) తపతి డి) కొయ్‌నా
15. గుజరాత్ నూతన ముఖ్యమంత్రి ఎవరు?
ఎ) జయేష్ రాడాడియా బి) నితిన్ పటేల్
సి) విజయ్ రూపాని డి) గణపత్‌వాసవ
16. 2016లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎవరికి అశోక్‌చక్ర ప్రకటించారు?
ఎ) లెఫ్టినెంట్ కల్నల్ నిరంజన్
బి) హవల్దార్ హంగ్‌పన్ దాదా
సి) కార్పోరల్ గురుసేవక్ సింగ్
డి) వీర్ సింగ్
17. 2016లో 70వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎవరికి రాష్ట్రపతి పోలిస్ శౌర్య పతకాలు ప్రకటించారు?
ఎ) దూదేకుల సిద్ధయ్య & చౌగోని నాగరాజు
బి) బాలగంగి రెడ్డి సి) సతీష్
డి) డి. బాలకృష్ణ.
18. "గంగా అమర్ మా, పద్మా అమర్ మా" అనే గీతంలో 'పద్మ' అనే పేరు ఏ నదికి బంగ్లాదేశ్‌లో ఉంది?
ఎ) మహానది బి) గంగా
సి) బ్రాహ్మణినది డి) వంశధారానది
19. మరకానా స్టేడియం ఏక్కడుంది?
ఎ) అర్జంటీనా బి) రియోడి జనీరో
సి) చిలీ డి) పనామా
20. రియోలో 2016 ఒలింపిక్ క్రీడల ప్రారంభోత్సవ రోజున భారత జాతీయ పతాకం పట్టుకుని, మన క్రీడాకారుల బృందాన్నీ ముందుకు నడిపించిదెవరు?
ఎ) దీపాకర్మాకర్ బి) సచిన్ టెండూల్కర్
సి) అభినవ్ బింద్రా సి) కోనేరు హంపి
21. మహాశ్వేతాదేవి రాసిన పుస్తకాలేవి?
ఎ) హజార్ ఛురాషిర్‌మా
బి) అరణ్యేర్ అధికార్, శిశు
సి) ద్రౌపది, స్తన్యదాయిని
డి) పైవన్నీ
22. "ది హోం అండ్ ది వరల్డ్" రచయిత ఎవరు?
ఎ) రబీంద్రనాథ్ ఠాగూర్.
బి) లియో టాల్ స్టాయ్

సి) జె.కె. రౌలింగ్   డి) యం.కె. గాంధి

23. నిజాంసాగర్‌ని 1931లో నిర్మించినదెవరు?
ఎ) అసఫ్‌జా వంశస్థులు
బి) కుతుబ్ షాహీలు
సి) కాకతీయులు   డి) శాతవాహనులు

24. జువాంగ్ గిరిజనులు ఎక్కడ నివశిస్తారు? వివరాలేవి?
ఎ) నాగడా పర్వతాలు, జాజ్‌పూర్ జిల్లా, ఒడిశా
బి) పర్టిక్యులర్‌లీ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్, కిందికి వస్తారు.
సి) సివియర్ యూక్యూట్ మాల్ న్యూట్రిషన్ & మీడియం యూక్యూట్ మాల్ న్యూట్రిషన్ క్రింద వీరి పిల్లలు బాధపడుతున్నారు.
డి) పైవన్నీ.

25. 2009-10 కాలంలో కొన్ని రాష్ట్రాలు స్పెషల్ కేటగిరి స్టేటస్ కింద "బ్లాక్‌గ్రాంట్స్" పొందాయి. ఏ ఫార్ములా క్రింద?
ఎ) గాడ్గిల్-ముఖర్జీ ఫార్ములా
బి) సంతానం కమీటి ఫార్ములా
సి) గజేంద్ర గడ్కర్ ఫార్ములా
డి) టెండూల్కర్ ఫార్ములా

26. మెగ్లెవ్ (Maglev) (మాగ్నటిక్ లెవిటేషన్) రైళ్ళు ఎంత వేగంతో ప్రయాణిస్తాయి? (గంటకు కిలోమీటర్లలో)?
ఎ) 1000   బి) 500   సి) 800   డి) 600

27. గూడ్స్ & సర్వీసెస్ టాక్స్ (GST) బిల్లు-2014కు ఎవరెవరి ఆమోదం కావాలి?
ఎ) లోక్‌సభ   బి) రాజ్యసభ
సి) 16 రాష్ట్రాల శాసన సభల ఆమోదం.
డి) పైవన్నీ (చివరగా రాష్ట్రపతి ఆమోదం కావాలి. ఇది రాజ్యాంగ సవరణ బిల్లు కాబట్టి)

28. నేపాల్ నూతన ప్రధాన మంత్రి ఎవరు?
ఎ) బిద్యా భండారి
బి) పుష్పకమల్ దహల్, "ప్రచండ"
సి) సుశీల్ కొయిరాలా   డి) ఇబోబిసింగ్

29. "గ్రీన్ మసాలా బాండ్స్" జారీచేసి NTPC ఎంత నిధులు సేకరించదలిచింది? (కోట్ల రూపాయలలో)
ఎ) 1,500   బి) 2,000
సి) 3,000   డి) 4,000

30. ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమీటి (IOC) కి ఇటీవల ఎంపికైన మెంబర్ ఎవరు?
ఎ) నీతా అంబానీ   బి) P.T. ఉషా
సి) అంజూ బాబీ జార్జ్   డి) అశ్వినీపొన్నప్ప

31. భారత రాజ్యాంగం పదవ షెడ్యూల్‌లో ఏది ఉంది?
ఎ) లోక్‌పాల్ బిల్లు   బి) యాంటి-డిఫెక్షన్ చట్టం
సి) GST బిల్లు   డి) ఫ్యాక్టరీ చట్టం

32. పప్పుధాన్యాల ధరలు అందుబాటులో ఉండేందుకు, కేంద్ర ప్రభుత్వం ఎన్ని టన్నుల కందిపప్పు, మినపప్పు దిగుమతి చేసుకోదల్చింది?
ఎ) 30,000   బి) 16.47 మిలియన్లు
సి) 17.15 మిలియన్లు   డి) 20,000

33. "స్కార్‌బరో షోల్" ఏ సముద్రంలో ఉంది?
ఎ) బంగాళాఖాతం
బి) సౌత్ చైనా సముద్రం
సి) అరేబియా సముద్రం
డి) అట్లాంటిక్ మహాసముద్రం

34. ఇటీవల జాతికి అంకితం ఇచ్చిన కుడంకుళం న్యూక్లియర్ పవర్ స్టేషన్ ఏ దేశ సహకారంతో నిర్మించారు?
ఎ) అమెరికా   బి) రష్యా
సి) ఫ్రాన్స్   డి) బ్రెజిల్

35. భారతదేశంలో పేదరికం, పుట్టుకతో వస్తుందని చాలా మంది అనుకుంటారు. అలాగే ఏ కారణాల వల్ల కూడ రావచ్చును?
ఎ) దీర్ఘకాలవ్యాధులు   బి) అంగ వైకల్యం
సి) నిరుద్యోగం   డి) పైవన్నీ.

36. మేజర్ ధ్యాన్ చంద్ నేషనల్ స్టేడియం ఎక్కడ ఉన్నది?
ఎ) కోల్‌కత   బి) న్యూఢిల్లీ
సి) భోపాల్   డి) పాట్నా

37. ఈత పోటీ (Swimming)లో గల రకాలేవి?
ఎ) ఫ్రీస్టైల్, బ్యాక్‌స్ట్రోక్   బి) బ్రెస్ట్‌స్ట్రోక్, బటర్‌ఫ్లై
సి) మెడ్లీ (Medley)   డి) పైవన్నీ

38. బ్లాక్ సీ (నల్ల సముద్రం) పెనిన్స్యులా (ద్వీపకల్పం) లో గల దేశం ఏది?
ఎ) క్యూబా   బి) ఉక్రెయిన్
సి) మెక్సికో   డి) పనామా

39. 'ఫ్యాక్టరింగ్' అంటే ఏమిటి?
ఎ) ఫ్యాక్టరీలు పెట్టడం.
బి) ఇదొరకమైన ఆర్థిక లావాదేవి. ఇన్‌వాయిస్ (బిల్లు)లను థర్డ్ పార్టీ వారికి డిస్కౌంట్ పద్ధతిలో అమ్మటం.
సి) బ్యాంకులు స్థాపించడం.
డి) షేర్ మార్కెట్ విధానం

40. ఇటీవల RBI దేన్ని ప్రయారిటీసెక్టార్ లెండింగ్ (Lending) లోకి చేర్చింది?
ఎ) ఫ్యాక్టరింగ్ ట్రాన్సాక్షన్
బి) విమానయాన కంపెనీలు పెట్టడం
సి) వ్యవసాయం   డి) చేతివృత్తులు

41. GST లో ఉండే మూడు రకాలుఏవి?
ఎ) సెంట్రల్ GST
బి) IGST (ఇంటర్ స్టేట్ సప్లైస్ కోసం)
సి) స్టేట్ GST (రాష్ట్రం లోపలి సరుకు రవాణా కోసం)
డి) పైమూడు (GST గూడ్స్ & సర్వీసెస్ టాక్స్)

42. భారతదేశంలో ఉన్న స్పెషల్ ఎకనామిక్ జోన్ల (SEZ)ల వివరాలేవి?
ఎ) దేశంలో 329 నోటిఫైడ్ SEZ లున్నాయి. వీటిలో 204 మాత్రమే పనిచేస్తున్నాయి.
బి) 31.03.2016 నాటికి SEZలు రూ. 3.76 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాయి.
సి) SEZలలో 16 లక్షల మంది పని చేస్తున్నారు. 2015-16 లో SEZల ఎగుమతుల విలువ రూ. 4.67 లక్షల కోట్లు.
డి) పైవన్నీ.

43. సిటిజన్ షిప్ (ఎమెండ్‌మెంట్) బిల్లు 2016కి ఆమోదం లభిస్తే ఏ దేశాల నుండి వలస వచ్చిన వారికి 6 సంవత్సరాల తర్వాత సిటిజన్ షిప్ (పౌరసత్వం) భారతదేశంలో లభిస్తుంది?
ఎ) ఆఫ్ఘనిస్తాన్   బి) పాకిస్తాన్
సి) బంగ్లాదేశ్   డి) పైవన్నీ

44. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (WHO) వేటిని నెగ్లెక్టెడ్ ట్రాపికల్ డిసీజెస్ (NTD) (వ్యాధులు) అని పేర్కొన్నది?
ఎ) యాస్   బి) కాలా అజార్
సి) కొన్ని రకాల పరాన్న జీవుల మరియు బాక్టీరియాల వల్ల వచ్చే వ్యాధులను
డి) పైవన్నీ

45. మేటర్నిటి (Maternity) బెనిఫిట్స్ (అమెండ్‌మెంట్స్) బిల్లుకి ఆమోదం లభిస్తే మహిళలకు ప్రసూతి సెలవు ఎన్ని వారాలకి పెరుగుతుంది?
ఎ) 12   బి) 26   సి) 48   డి) 52

46. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు హైదరాబాద్‌ని పాలించిన నిజాం నవాబు కింద దాదాపు 1,32,000 చదరపు కి॥మీ॥ పాలనలో ఉన్నాయి. ఈ కిందివాటిల్లో ఏది కరెక్ట్?
ఎ) తెలంగాణ, కొంత కర్ణాటక, కొంత మహారాష్ట్ర ప్రాంతాలున్నాయి.
బి) 1941 లెక్కల ప్రకారం జనాభా 1,63,38,534
సి) అప్పటి నిజాం ప్రధానమంత్రి, నవాబ్ ఆఫ్ ఛత్తారి   డి) పైవన్నీ.

47. 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి ఎంతగా నిర్ధారించదల్చింది?
ఎ) 10.99 శాతం   బి) 15 శాతం
సి) 8 శాతం   డి) 6 శాతం

48. తొలి న్యూక్లియర్ సప్లయర్స్ ఇన్స్యూరెన్స్ పాలసీని ఎవరు విడుదల చేశారు? వివరాలేవి?

ఎ) ఇండియా న్యూక్లియర్ ఇన్స్యూరెన్స్ పూల్ (INIP) విడుదుల చేసింది.

బి) న్యూ ఇండియా ఎష్యూరెన్స్ కంపెనీ & INIP కలిసి పని చేస్తున్నాయి.

సి) గ్లోబల్ న్యూక్లియర్ ఇన్స్యూరెన్స్ పూల్‌లో, INIP 27 వది. జనరల్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా దీనిలో ప్రధాన పాత్ర వహించింది.

డి) పైవన్నీ

49. ఇంటర్ లింకింగ్ రివర్స్ (ILR) ప్రాజెక్ట్‌ల విలువ రూ. 5,60,000 కోట్లు. దీని వివరాలేవి?

ఎ) నేషనల్ వాటర్ డవలప్‌మెంట్ ఏజెన్సీ ఇంతవరకు 16 పెనిన్స్యులార్ నదులు, 14 హిమలయ నదుల అనుసంధానానికి గుర్తించింది.

బి) కెన్-బట్వానదుల అనుసంధానం ఉంది.

సి) దామన్‌గంగా-పింజాల్ నదుల అనుసంధానం ఉంది.

డి) పైవన్నీ

50. 64వ నెహ్రూ ట్రోఫీ బోట్ రేస్ ఏ సరస్సులో నిర్వహించారు?

ఎ) దాల్ లేక్ బి) పున్నమాడ లేక్

సి) కొల్లేరు సరస్సు డి) పులి కాట్ సరస్సు

51. 4,500 సం॥ల పురాతన హరప్ప నాగరికత చరిత్రగల 'ధోళవీర' ప్రదేశం ఎక్కడుంది?

ఎ) రాజస్థాన్

బి) ఖదిర్ దీవి, గ్రేట్‌రాన్ ఆఫ్ కచ్, గుజరాత్.

సి) ఉత్తరప్రదేశ్ డి) బీహార్

52. 'ధోళవీర' హరప్పా నాగరికత ప్రదేశాన్ని ఎవరు కనుగొన్నారు?

ఎ) ఛార్లెస్ మెట్‌కాల్ఫ్ బి) జగత్ పతి జోషి

సి) జేమ్స్ అగస్టన్ హికీ డి) తుల్సి రామ్

53. క్రీస్తుపూర్వం 3000 సం॥రాల నుండి క్రీస్తుపూర్వం 1500 సం॥రాల మధ్యకాలంలో ధోళవీర పరిఢవిల్లిన హరప్పా సంస్కృతిని ఎన్నికాలుగా వర్గీకరించారు?

ఎ) ఎర్లీ హరప్పా సంస్కృతి దశ, మెఛూర్ హరప్పా సంస్కృతి దశ.

బి) లేట్ హరప్పా సంస్కృతి

సి) పోస్ట్ హరప్పా సంస్కృతి దశ డి) పైవన్నీ.

54. రూ. 7.89 కోట్లతో ప్రారంభించిన ఎలిఫెంట్ కారిడార్ ప్రాజెక్ట్‌లో ఏ మార్గాలున్నాయి?

ఎ) పాక్రంథాలం-పెరియా, పెరియా-కొట్టియూర్

బి) నీలాంబూర్-గుడల్లూర్, తిరునెల్లి-కుద్రకోడ్

సి) సౌత్‌వైనాడ్-మలబార్‌శాంక్చువరి

డి) పైవన్నీ

55. భారతదేశ సుప్రీంకోర్టులో అధికారికంగా మొత్తం ఎంతమంది న్యాయమూర్తులుంటారు.

ఎ) 25 బి) 31 సి) 24 డి) 20

56. భారత రాజ్యాంగం (122 సవరణ) బిల్లు. 2014 (GSTబిల్లు) ఆమోదించిన తొలి రాష్ట్ర శాసనసభ ఏది?

ఎ) గుజరాత్ బి) అస్సాం

సి) రాజస్థాన్ డి) మధ్యప్రదేశ్

57. గౌహతి హైకోర్టు న్యాయ పరిధిలోకి వచ్చే రాష్ట్రాలేవి?

ఎ) అస్సాం-నాగాలాండ్ బి) మిజోరం

సి) అరుణాచల్ ప్రదేశ్ డి) పైవన్నీ

58. మాటర్ హార్న్ శిఖరం ఎక్కడుంది?

ఎ) టాంజానియా

బి) స్విస్ ఆల్ఫ్స్ పర్వతాలలో

సి) దక్షిణాఫ్రికా డి) అర్జెంటీనా

59. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) సలహా ప్రకారం ప్రతివ్యక్తి మంచి ఆరోగ్యంకోసం వారంలో కనీసం ఎన్ని గంటలు ఫిజికల్ వ్యాయమం పనులు చేయాలి?

ఎ) 10 బి) 70 సి) 50 డి) 150

60. పబ్లిక్-ఫండెడ్ స్కీంల ఖర్చు ఆమోదించే అధికారం కేంద్ర మంత్రులకు, రూ. 150 కోట్ల నుండి ఎంతకు పెంచారు?

ఎ) రూ. 200 కోట్లు బి) రూ. 500 కోట్లు

సి) రూ. 1000 కోట్లు డి) రూ. 2000 కోట్లు

61. యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్ (USOF) లో ఉన్న రూ. 70,000 కోట్ల నుండి ఎంత మొత్తాన్ని ఇటీవల డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్‌ల కోసం విడుదల చేశారు? (రూ. కోట్లలో)

ఎ) 10,000 బి) 500 సి) 200 డి) 400

62. ఆక్యుపేషనల్ సేఫ్టీ & హెల్త్ బోర్డ్ ఆఫ్ ఇండియాని ఏర్పాటు చేయటానికి ఏ చట్టాన్ని సవరించదలిచారు?

ఎ) I.D. యాక్ట్ బి) ఫాక్టరీస్ యాక్ట్

సి) ట్రేడ్ యూనియన్ యాక్ట్ డి) ఇవేవికావు

63. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?

ఎ) నేషనల్ డిఫెన్స్ కాలేజ్ : న్యూఢిల్లీ

బి) కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ : సికింద్రాబాద్

సి) స్టాఫ్‌కాలేజ్ : వెల్లింగ్‌టన్

డి) పైవన్నీ (ప్రొఫెషనల్ మిలిటరీ ఎడ్యుకేషన్ అందిస్తున్నాయి.

64. కాన్ స్టాంటినో స్కీ ప్యాలెస్ ఎక్కడుంది?

ఎ) సెయింట్ పీటర్స్ బర్గ్ దగ్గర, రష్యా

బి) క్యూబా

సి) వాషింగ్‌టన్. డి.సి, అమెరికా

డి) టర్కీ

65. ఇండస్ట్రియల్ ఎంప్లాయ్‌మెంట్ (స్టాండింగ్ ఆర్డర్స్) సెంట్రల్, 2016 సవరిస్తూ "ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయ్‌మెంట్" ఏ రంగ కార్మికులకు అనుమతించబోతున్నారు?

ఎ) బ్యాంకింగ్ బి) టెక్స్‌టైల్స్

సి) ఇన్స్యూరెన్స్

డి) డిఫెన్స్ రంగ పరిశ్రమలు

66. బొగాటా (Bogata) జలపాతం ఎక్కడుంది?

ఎ) భద్రాచలం ఏజెన్సీ (ఖమ్మం జిల్లా)

బి) కవ్వాల్ టైగర్ రిజర్వ్ (ఆదిలాబాద్ జిల్లా)

సి) మహబూబ్‌నగర్ జిల్లా

డి) మెదక్ జిల్లా

67. 2012 వరకు ఇన్‌ఫ్లెషన్ రేటుని, భారత ప్రభుత్వం ఎంత స్థాయిలో ఉంచాలని ప్రకటించింది?

ఎ) 4% (+) ఆర్ మైనస్ 2%

బి) 2% సి) 5% డి) 6%

68. 'వాట్సన్' సూపర్ కంప్యూటర్ ఎవరు నిర్మించారు?

ఎ) చైనా బి) IBM, USA

సి) జపాన్ డి) రష్యా

69. సాంచిస్థూపం (విదిషా) ఎక్కడుంది?

ఎ) బీహార్

బి) రైసెన్ జిల్లా, మధ్యప్రదేశ్

సి) వారణాసి డి) మహారాష్ట్ర

70. అత్యంత పరిశుభ్రమైన రైల్వే స్టేషన్లు ఏవి?

ఎ) గాంధీధాం; జాంనగర్; సూరత్

బి) రాయ్‌చూర్ సి) మధుబని

డి) ప్రతాప్‌గఢ్.

## జవాబులు (సెప్టెంబర్ - 2016)


| | | | |
|---|---|---|---|
| 1-బి | 19-బి | 37-డి | 55-బి |
| 2-డి | 20-సి | 38-బి | 56-బి |
| 3-బి | 21-డి | 39-బి | 57-డి |
| 4-బి | 22-ఎ | 40-ఎ | 58-బి |
| 5-ఎ | 23-ఎ | 41-డి | 59-ఎ |
| 6-డి | 24-డి | 42-డి | 60-బి |
| 7-డి | 25-ఎ | 43-డి | 61-ఎ |
| 8-బి | 26-బి | 44-డి | 62-బి |
| 9-బి | 27-డి | 45-బి | 63-డి |
| 10-బి | 28-బి | 46-డి | 64-ఎ |
| 11-డి | 29-బి | 47-బి | 65-బి |
| 12-బి | 30-ఎ | 48-డి | 66-ఎ |
| 13-బి | 31-బి | 49-డి | 67-ఎ |
| 14-బి | 32-ఎ | 50-బి | 68-బి |
| 15-సి | 33-బి | 51-బి | 69-బి |
| 16-బి | 34-బి | 52-బి | 70-ఎ |
| 17-ఎ | 35-డి | 53-డి | |
| 18-బి | 36-బి | 54-డి | |

**సుధీర:**



భారతీయ రక్షణ దళాలకు ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా గత రెండు దశాబ్దాలనుండీ యుద్ధ విద్యలు నేర్పుతున్నది ఒక అతివ అంటే ఆశ్చర్యం కలగక మానదు. ఈ సుధీర వనిత శ్రీమతి సీమా రావు మన దేశంలోని ఏకైక మహిళా కమెండో శిక్షకురాలు. మిలిటరీ యుద్ధ విద్యలలో 7వ డిగ్రీ బ్లాక్ బెల్ట్ పొందిన ఈమె, శత్రువుకు దగ్గరగా ఉండి చేసే యుద్ధవిద్యలలో సిద్ధ హస్తురాలు. "జీత్ కునే దో" అనే ప్రత్యేక యుద్ధ కళలో నిష్ణాతులైన ప్రపంచంలోని పదిమంది మహిళల్లో ఈమె ఒకరు. ప్రముఖ హాంగ్ కాంగ్ (చైనా) నటుడు బ్రూస్ లీ సృష్టించిన కళ ఈ "జీత్ కునే దో".

**దేశీయతే ముద్దు:**




మహిళలకు నెలసరి చికాకులు ప్రకృతి సహజంగా వచ్చినవి. ఇటీవలి కాలంలో, అందరూ, మార్కెట్‌లో దొరికే రెడీమేడ్ పాడ్లనే అధికంగా వాడుతున్నారు. ఇవి వాడటానికి సులభంగానే ఉంటాయి కానీ, వాటిలో ఉపయోగించే ప్లాస్టిక్, రసాయనాలు ఎంతోమందికి అనేక విధాలుగా హాని చేస్తున్నాయి. అంతేకాదు, వీటిలో ఉపయోగించే ప్లాస్టిక్ భూమిలో కలవడానికి కనీసం 700 సంవత్సరాలు పడుతుందట! ఇది గమనించిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 11వ తరగతి చదువుతున్న ఇంద్రగంటి ధన్య అనే అమ్మాయి ఒక కొత్త ప్రయోగం చేసింది. ఇంటి దగ్గర ఎవరికి వారు అతి సులభంగా తయారు చేసుకునే ఈ పాడ్లను సులభంగా ఉతకవచ్చు కూడ!

**మహిళా సాంకేతికత:**




మహిళలను ఆర్థికంగా మరింత పరిపుష్టం చేయడానికి డెహ్రాడూన్ లోని పెట్రోలియం-ఇంధనవనరుల విశ్వ విద్యాలయం వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. వెనుకబడిన ఉత్తరాఖండ్ గ్రామాల్లోని మహిళల జీవనోపాధిని ఆధునిక సాంకేతకత సహాయంతో పనికిరాని కాగితాలను రీసైక్లింగ్ చేసి, వెదురు గుజ్జును కలిపి ఆకర్షణీయమైన బొమ్మలు, పెన్ స్టాండులు, మొదలైనవాటి తయారీ, సమాచార సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ, ఔషధ మొక్కల పెంపకం వంటు గిట్టుబాటైన కార్యకలాపాలలో శిక్షణ ఇస్తారు. ముందుగా ప్రయోగాత్మకంగా డెహ్రాడూన్‌కు 20 కిమీ.ల దూరంలో ఉన్న ఆరు గ్రామాలు ఎంపిక చేసుకుని, ముందుగా పరిస్థితులను విశ్లేషించి, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**గర్భస్రావ చట్టంలో మార్పులు:**




కొన్ని ప్రత్యేక పరిస్థితులలో గర్భస్రావ చట్టం, 1971కి విరుద్ధంగా 24 వారాల గర్భస్థ పిండాన్ని ఎబార్ట్ చేయడానికి సుప్రీం కోర్టు అనుమతించింది. విషయంలోకి వస్తే, జస్టిస్ జె.ఎస్. కేహర్ నేతృత్వంలోని సుప్రీం కోర్టు ధర్మాసనం ఒక మానభంగ బాధితురాలి ప్రాణానికి, ఆ గర్భంవల్ల ప్రాణహాని ఉన్నట్లు గుర్తించి ఈ అనుమతినిచ్చింది. గర్భంలోని పిండం అన్ని శరీరభాగాలూ, మెదడు సక్రమంగా ఎదగకపోయినా, చట్టంలోని సెక్షన్ 5 ప్రకారం గర్భస్రావానికి అనుమతించ వచ్చని, అటార్నిజనరల్ ముకుల్ రోహత్గి వాదించారు. అయితే శారీరక, మానసిక వైకల్యాలను గుర్తించడానికి చట్టం నిర్దేశించిన 20 వారాల కాలం సరిపోదు కనుక, 24 వారాల సమయం తీసుకున్నట్లు తెలుస్తున్నది.

**నేటి రుద్రమదేవి :**



గుంజన్ సక్సేనా, శ్రీవిద్య రాజన్‌లు మన దేశం గర్వించదగ్గ యుద్ధరంగ పైలట్లు. కార్గిల్ యుద్ధంలో గాయపడిన సైనికులను తరలించడానికీ, శత్రువుల ఉనికిని గుర్తించడానికీ, వీరిద్దరూ చూపిన ధైర్య సాహసాలు అసమానమైనవి. నేరుగా తాము యుద్ధంలో పాల్గొనకపోయినా, యుద్ధరంగం నుండి గాయపడిన సైనికులను తరలిస్తున్నప్పుడు ఒకసారి గుంజన్ హెలీకాప్టర్ పక్కనే బాంబు పేలినా చలించలేదు. యుద్ధరంగ అనుబంధ సేవలను అందించినందుకు గుంజన్ సక్సేనాకు శౌర్యవీర పతకం లభించింది.

**'స్నేహ' పూర్వక వితరణ:**



సాధారణంగా మనం, మిగిలిపోయిన ఆహారపదార్థాలను ఎవరికైనా ఇస్తుంటాము.

కానీ, చెన్నైకి చెందిన స్నేహ మోహన్ దాస్ అనే విద్యార్థిని, ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. తనకు తెలిసిన వారందరినీ, రోజూ తాము వండుకునే ఆహార పరిమాణానికి మరికొంత జోడించి వండమని అభ్యర్థించింది. అలా మిగిలిన అహారాన్ని సేకరించి, ఫుట్పాత్ వాసులకూ, రోడ్లపైనే నిద్రించే పేదలకూ అందించడం ప్రారంభించింది. దీనితో ఇలాంటి నిర్భాగ్యులకు మిగిలిపోయినదికాక, తాజా ఆహారం అందుతున్నది. క్రమంగా ఆమె ఫేస్ బుక్ సహకారంతో ఒక ఫుడ్ బ్యాంకును కూడ ప్రారంభించింది. ఆవిడ కృషిని గుర్తించి క్రమంగా ఎందరో చేతులు కలిపారు. నేడు ఈ ఉద్యమంలో రెండు వేలమందికి పైగా పాలు పంచుకుంటున్నారు.

**చదువులేకపోయినా.....:**



లోకజ్ఞానానికీ, చదువుకూ సంబంధం లేదని అనేకసార్లు నిరూపితమైంది. హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన కింక్రీ దేవి అలాంటి మహనీయుల్లో ఒకరు. రాష్ట్రంలోని సిర్మార్ జిల్లా సున్నపురాయికి ప్రసిద్ధి. అయితే, స్థానిక నేతలు విచక్షణారహితంగా ఈ సున్నపురాయి గనులను తొలుస్తూ, పర్యావరణకాలుష్యానికి కారణమవుతుంటే ఆవిడ చూస్తూ ఊరుకోలేక పోయింది. తన చిన్నతనపు రోజులకూ, నేటికీ పర్యావరణం ఎంత దిగజారిందో గమనించి, ఇలాంటి విచక్షణారహిత చర్యలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతులను చేయనారంభించింది. రాయడం, చదవడం రాకపోయినా, ప్రజల మనస్సులను ఆకట్టుకుంది. సిమ్లా హైకోర్టులో దాఖలు చేసిన పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్‌కు స్పందన లేకపోవడంతో, సుప్రీం కోర్టు వరకూ వెళ్ళి, పోరాడి మరీ, ఈ గనులతవ్వకాన్ని నిలిపివేయించింది. ఆమె కృషిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం 1999లో స్త్రీ శక్తి పురస్కారంతో సత్కరించింది.

**చదువుల సరస్వతులు:**



ముగ్గురు అమ్మాయిల విశిష్ట కథ ఇది. వారణాసి దగ్గరలోని సజోయి గ్రామానికి చెందిన తబస్సుమ్, తరన్నుమ్, రుబీన అనే ఇంటర్మీడియట్ చదివే అమ్మాయిలు తోటి గ్రామస్థులలో అక్షరాస్యత అతి తక్కువగా ఉండటం చూసి, ఎలాగైనా గ్రామంలోని పిల్లలందరినీ బడికి పంపే ఏర్పాటు చేయాలని సంకల్పించారు. మొదట్లో వారి ప్రయత్నాలకు అవమానాలు, అవహేళనలూ ప్రతిగా లభించాయి. మూనివేసిన పాఠశాలల భవనాలను పశువుల కొట్టాలుగా మార్చిన ఊరి పెద్దలు, వాటిని ఖాళీ చేయించడానికి నిరాకరించగా, తమతమ ఇళ్ళలోనే పాఠాలు చెప్పడం ప్రారంభించారు. వారణాసిలోని హ్యూమన్ వెల్ఫేర్ అసోసియేషన్ అనే స్వచ్ఛంధ సంస్థ సహకారంతో ఎక్కువమంది పిల్లలను ఆకర్షించడమే కాక, వారి తల్లి తండ్రులను కూడ ఆకర్షించనారంభించారు. నేడు ఆ గ్రామంలో 90 శాతం పైగా పిల్లలు అక్షరాస్యులు.

**ఆరోగ్య లక్ష్మి:**




కేంద్ర మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన సమగ్ర శిశు అభివృద్ధి విభాగంవారు రెండు తెలుగు రాష్ట్రాలలో అధికంగా ఉన్న మాతా శిశు రక్త హీనతను దృష్టిలో పెట్టుకుని, ఆరోగ్యలక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంగన్ వాడి కేంద్రాలలో చేరిన శిశువుల తల్లులలో అత్యంత బలహీనంగా ఉన్న వారిని గుర్తించి, వారికి నెలకు 25 రోజుల పాటు, అన్నం, ఆకుకూర పప్పు లేదా సాంబారు, కాయగూరలు, గుడ్డుతో ప్రొటీన్లు అధికంగా ఉండే బలవర్ధక ఆహారాన్ని అంద చేస్తున్నారు. వీరిలో గర్భవతులకు ప్రాధాన్యం. దీనితోపాటు, నెలకు 30 రోజులూ ఉడికించిన గుడ్డు, 200 మి.లీ. చిక్కటి పాలు అందచేస్తారు. దీనితోపాటు, ఏడు నెలలనుండి మూడు సంవత్సరాల వరకూ వయసు ఉన్న పిల్లలకు నెలకు 16 రోజులు గుడ్డు, మూడునుండి ఆరు సంవత్సరాల వయసు వరకూ నెలకు 30 రోజులూ గుడ్డు అందచేస్తారు.

**స్వధార్ పథకం :**




అమానవీయ నేరాలకు బలైన మహిళలకు, ఎలాంటి ఆసరా లేని మహిళలకు న్యాయపరమైన, సామాజిక పరమైన సహాయసహకారాలనందించడానికి కేంద్రం స్వధార్ అనే ఒక పథకాన్ని ప్రారంభించింది. తాత్కాలిక నివాస వసతి, వృద్ధాశ్రమాలు, వారికి తగిన ఆవాసము, ఆహారము, బట్టలు, మానసిక మద్దతు, అవసరమైన సలహాలు, సూచనలను ఒక్కప్యాకేజిగా అందచేసే పథకం ఇది. కనీసం 200లమందికి సరిపడేటట్లు, మొత్తం 19 గృహాలను ముందుగా రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రారంభించారు. ■

పరిష్కారం

# తెలంగాణాలో మహిళలకు రక్షణ కవచం-షి టీమ్స్.




**తమపై జరుగుతున్న అన్యాయాలు, అత్యాచారాలను సహించకుండా మహిళలు గొంతెత్తడానికి తగిన అవగాహన కల్పిస్తున్నారు. బహిరంగ ప్రదేశాలలో మహిళలను వేధిస్తే, వారు మానసిక ఆందోళనకు గురవ్వడం వల్ల ఆత్మస్థైర్యం క్షీణించి, వారు బయటకు రావడానికే భయపడతారు. పర్యవసానంగా సామాజికాభివృద్ధిలో వారి పాత్ర లోపిస్తుంది. స్త్రీలను వేధించే వారిలో షీ టీమ్స్ సహకారంతో పరివర్తన తెచ్చి వారు సమాజంతో పునరేకమయ్యేలా చేయడం, బాల్య, కిశోర దశలో వున్న వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడం, ఈవ్ టీజింగ్ వ్యతిరేక ప్రచార కార్యక్రమాల్లో వారు పాల్గొనేలా చేయడం ఈ బృందాలు చేస్తున్న పని.**

ఆమె భద్రతకు హామీ సెక్యూరిటీ ఫర్ హర్ ఎస్యూర్డ్. ఇది తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు ఇచ్చిన బహుమానం. విశేష ప్రజాదరణ పొందిన ఈ కార్యక్రమం మొదట హైదరాబాదులో మొదలై, క్రమంగా మొత్తం పది జిల్లాలకూ విస్తరించింది. ఒక సీనియర్ ఐ.పి.ఎస్. అధికారిణి నేతృత్వంలో ఎక్కడా రాజీ పడకుండా ఒక్క హైదరాబాదులోనే వంద బృందాలను ఏర్పాటు చేశారు. బస్టాపులు, మహిళా కళాశాలలు వంటి ప్రాంతాలలో కీలక సమయాలలో ఈ బృందాలు నిఘా పెట్టి, మహిళలను వేధించే వారిని పట్టుకుని, మొదటి సారి అయితే మందలించి, తగిన బోధచేసి వదిలేయడం, తిరిగి అదే తప్పు చేస్తూ దొరికితే, నిర్భయ చట్టం క్రింద శిక్షలు విధించడం చేస్తున్నారు. ఆకతాయిలతో పాటు, వారి కుటుంబ సభ్యులకు కూడ తగిన 'బోధ' చేయడం, ఇలా పట్టుబడిన వారిపై "యాక్టివిటీ షీట్" తెరవడం, బాధితుల వివరాలను గోప్యంగా ఉంచడం, కళాశాలలో ఈవ్ టీజింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టడం వంటి చర్యలతో అనతి కాలంలోనే ప్రజాభిమానాన్ని చూరగొన్నారు. దీనితోపాటు, మహిళలకు కూడ, తమపై జరుగుతున్న అన్యాయాలు, అత్యాచారాలను సహించకుండా తగినవిధంగా గొంతెత్తడానికి తగిన అవగాహన కల్పిస్తున్నారు. పోస్టర్లు, కరపత్రాలు, సినిమా స్లైడులు, ట్రాఫిక్ కూడళ్ళలో డిస్ ప్లే బోర్డులు ఏర్పాటు చేయడం, పాఠశాల, కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు ప్రాథమిక న్యాయ అంశాలపై అవగాహన కల్పించడం, లఘు చిత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. క్యాబ్‌లు, ఆటోలు తదితర వాహనాలపై నిఘా పెట్టారు.

బహిరంగ ప్రదేశాలలో మహిళలను వేధిస్తే, వారు మానసిక ఆందోళనకు గురవ్వడం వల్ల ఆత్మ స్థైర్యం క్షీణించి, వారు బయటకు రావడానికే భయపడతారు. పర్యవసానంగా సామాజికాభివృద్ధిలో వారి పాత్ర లోపిస్తుంది. నగరంలోని మొత్తం వంద బృందాలలో, 60 కేవలం సైబరాబాదు పరిధిలోనే ఉన్నాయి. అందునా, పది ఐ.టి. కంపెనీల పరిధిలో పనిచేస్తున్నాయి.

**కౌన్సిలింగ్:**

స్త్రీలను వేధించే వారిలో షీ టీమ్స్ సహకారంతో పరివర్తన తెచ్చి వారు సమాజంతో పునరేకమయ్యేలా చేయడం, బాల్య, కిశోర దశలో వున్న వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడం, ఈవ్ టీజింగ్ వ్యతిరేక ప్రచార కార్యక్రమాల్లో వారు

**శ్రీమతి స్వాతి లక్రా,** అదనపు పోలీసు కమీషనర్ (క్రైమ్స్) హైదరాబాద్ నగర పోలీసు విభాగం.
E-mail: addlcp_cr@hyd.tspolice.gov.in

పాల్గొనేలా చేయడం ఈ బృందాలు చేస్తున్న పని. మైనర్ బాలురను సంస్కరించడానికి స్వచ్ఛంద సంస్థలు కూడా తోడ్పాటు నందిస్తున్నాయి.

### పరివర్తన

కౌన్సిలింగ్‌లో పాల్గొన్న అనంతరం అనేక మంది యువకులు, తాము చేస్తున్న తప్పును తెలుసుకొని పశ్చాత్తాప పడుతున్నారు. వీరిలో అనేక మంది ఫేస్ బుక్, వాట్సప్ తదితర సోషల్ మీడియా ద్వారా ఈవ్ టీజింగ్ వ్యతిరేక ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడానికి స్వచ్ఛంధంగా ముందుకు వస్తున్నారు. మరి కొంత మంది ఈవ్ టీజింగ్ వ్యతిరేక పోస్టర్లు తయారు చేసి తమ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో ప్రదర్శిస్తున్నారు. దీనితో వారి ప్రవర్తనలో పరివర్తన కనిపిస్తోంది.

### సామాజిక బాధ్యత

**మహిళలపై వేధింపుల విషయంలో ప్రజలు తమ దృష్టికి వచ్చిన విషయాలను పోలీసులకు ఫిర్యాదు చేయడానికి సంకోచించరాదు. ఫిర్యాదు చేసే వారి వివరాలు గోప్యంగా ఉంటాయి.**

### ఫలితాలు

షీ టీమ్స్ కార్యరూపంలోకి రావడంతో బహిరంగ ప్రదేశాలలో మహిళల పై వేధింపులు బాగా తగ్గాయి. ఫోన్ కాల్స్, ఈ-మెయిళ్లు, సామాజిక మీడియా ద్వారా మహిళలను వేధిస్తున్న అసాంఘిక శక్తులను అంకిత భావం తో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ట్రాక్ చేసి పట్టుకుంటున్నారు.

### వయస్సులవారీగా నిందితుల వర్గీకరణ

మహిళలపై నేరాలకు పాల్పడుతున్న వారిలో ఎక్కువ శాతం 20 ఏళ్ల లోపు వయస్సున్న యువకులే! వయస్సుల వారీగా నిందితుల వర్గీకరణ ఇలా వుంది. మైనర్లు - 23 శాతం, 18 నుంచి 20 ఏళ్ల లోపు - 41 శాతం, 21-40 ఏళ్ల మధ్య 35 శాతం, 41-55 ఏళ్ల మధ్య -0.67 శాతం, 55 ఏళ్ల పైబడిన వారు 0.33 శాతం.

### నేరాల స్వభావం

మహిళపై నేరాలను పరిశీలిస్తే స్త్రీలను వెంబడించి వేధించే కేసులే ఎక్కువగా వెలుగులోకి వస్తున్నాయి. మహిళలను వెంబడించడం - 42 శాతం కేసులు , ఫోన్ ద్వారా వేధింపులు - 23 శాతం, అశ్లీల వ్యాఖ్యలు చేయడం- 21 శాతం, సామాజిక మీడియా ద్వారా మహిళలకు అశ్లీల ఫోటోలు పంపించడం - తొమ్మిది శాతం, ఉద్దేశ పూర్వకంగా తాకడం - మూడుశాతం, బాధితుల అనుమతి లేకుండా ఫోటోలు తీయడం- రెండు శాతం కేసులు నమోదవుతున్నాయి.

### షీ టీమ్స్‌ను సంప్రదించడానికి మార్గాలు

100 నెంబరుకు డయల్ చేసి లేదా sheteamhydpolice.telengana.gov.in వెబ్ సైటు ద్వారా సంప్రదించవచ్చు. ఈ మైల్ అడ్రసు : hydsheteam@gmail.com, ఫేస్ బుక్ అయితే : SHE TEAM Hyderabad, వాట్సప్ : 9490616555 మొబైల్ అప్లికేషన్ :HAWK EYE Hyderabad ట్విట్టర్ ద్వారా @SHE TEAMS,

చిరునామా: షీ టీమ్స్, గ్రౌండ్ ఫ్లోర్, HACA భవన్, సైఫాబాద్, హైదారాబాద్ .

### భరోసా

### మహిళలు, బాలల సహాయ కేంద్రం హైదారాబాద్ నగర పోలీసుల చొరవతో:

అయితే కేవలం నిరోధక చర్యల వల్ల మాత్రమే పరిష్కారం లభించదు. ఇప్పటికే ఈ సమస్యకు బాధితులైన మహిళలు, చిన్న పిల్లల కు తోడ్పాటు నందించడానికి "భరోసా" అనే సమగ్ర సహాయ కేంద్రాన్ని హైదారాబాద్ పోలీసు విభాగం ప్రారంభించింది. బాధితులకు అన్ని విధాలా సాయం చేయడం, వారి ఆవేదనను అర్థం చేసుకొని పునరావాసం కల్పించడం దీని లక్ష్యం. భౌతికంగా, లైంగికంగా, మానసికంగా, ఆర్థికంగా వేధింపులకు గురవుతున్న మహిళలను ఆదుకోవడానికి ఇది తోడ్పడుతుంది. వయస్సు, కులం, మతం, చదువు, జాతి, సంస్కృతితో నిమిత్తం లేకుండా బాధిత మహిళలందరికీ ఇది సహాయకారిగా ఉంటుంది. లాభాపేక్ష లేని సంస్థగా "భరోసా" సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం కింద మార్చి 2016న నమోదు అయింది. ఇందు కోసం కార్యనిర్వాహక మండలితో పాటు మరో సలహా మండలిని కూడా ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్యమైన ప్రభుత్వ విభాగాల నోడల్ అధికారులు, న్యాయ, శిక్షణా సంస్థలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, వైద్య, న్యాయ, పునరావాస రంగాలకు చెందిన ప్రముఖులు సభ్యులుగా వున్నారు. తెలంగాణా రాష్ట్ర మహిళాభివృద్ధి-బాలల సంక్షేమ శాఖ ఆర్థిక సహాయంతో, నగర పోలీసు విభాగం ఈ భరోసా కేంద్రాన్ని, సైఫాబాదులోని హాకా భవన్‌లో నిర్వహిస్తున్నది.

### ఎలా పని చేస్తుంది:-

1 గృహహింసకు గురైన బాధితులకు భరోసా కార్యక్రమం కింద అన్నివిధాలా సహాయ, సహకారాలతో పాటు పునరావాసం కూడ కల్పిస్తున్నారు.

2 ప్రతి క్లైంటుకూ మంచి శిక్షణ పొందిన ఒక కౌన్సిలర్ సహాయముంటుంది. బాధితురాలి పరిస్థితులకు తగినట్లుగా ఇక్కడ సహాయం అందుతుంది.

3. అవసరమైన బాధితులకు పోలీసుల, న్యాయ పరమైన సహాయం కూడ ఉంటుంది.

4. తగిన వైద్య సహాయం అందించడానికి క్లినికల్ సైకాలజిస్టులు అందుబాటులో ఉంటారు. అవసరమైతే దంపతులిద్దరికీ, వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇస్తారు.

5. భరోసా కేంద్రంలో అత్యవసర సహాయానికి, తగిన సాక్ష్యాధారాల నమోదుకు తగిన వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు.

6. బాలలపై అత్యాచారం జరిగిన కేసుల్లో బాధితుల వాంగ్మూలాలను స్నేహపూర్వక వాతావరణం లో నిపుణుల చేత నమోదు చేయిస్తారు.

7. అత్యాచారం, లైంగిక దాడి జరిగిన కేసుల్లో బాధితుల వాంగ్మూలాన్ని మేజిస్ట్రేటు ఎదుట నమోదు చేయడానికి వీడియో కాన్ఫరెన్సు సౌకర్యం కూడ అందుబాటులో ఉంటుంది.

8. పోలీసు విభాగం ఆధ్వర్యం లో 24/7 పని చేసే హెల్ప్ లైను నెంబరు 100 కు మహిళా బాధితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ ను "భరోసా" సహాయక కేంద్రానికి మళ్లిస్తారు. బాధితులు ఫోన్ చేస్తే, శిక్షణ పొందిన సహాయకులు సాధ్యమైనంత త్వరగా వారికి కౌన్సిలింగ్ చేస్తారు. అనంతరం, సంబంధిత సేవల నిపుణుల వద్దకు బాధితులను పంపిస్తారు.

9. బాధితులకు నిపుణుల సేవలు అవసరమైన సందర్భాల్లో ప్యానెల్‌లో వున్న నిపుణుల వద్దకు వారిని పంపించి ఉపశమన చర్యలు తీసుకుంటారు.

10. ప్రతి కేసును ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన డైనమిక్ సాఫ్ట్‌వేర్‌తో నమోదు చేస్తారు.

11. ఫేస్ బుక్, ట్విట్టర్, వర్డ్ ప్రెస్ బ్లాగ్ వంటి సామాజిక మీడియాల్లో కూడా "భరోసా" చురుగ్గా వుంది. బాధితులు తమ సందేశాలను, ఫిర్యాదులను సునాయాసంగా నమోదు చేయడానికి అవకాశం వుండడంతో భరోసాకు ప్రజలనుంచి మంచి స్పందనలభిస్తోంది. మరింత సహాయం పొందడానికి "భరోసా" వెబ్ సైటులో సంప్రదించ వలసిన వారి ఫోన్ నెంబర్లు, తదితర సమాచారం వున్నాయి.

**భరోసాను సంప్రదించడానికి మార్గాలు:**

ఈ-మెయిలు:
bharosahydpolice@gmail.com
ఫేస్ బుక్:
www.facebook.com/
bharosahydpolice
ట్విట్టర్ : @bharosahyd
వెబ్ సైటు:
www.bharosahydpolice.org
చిరునామా: భరోసా సపోర్ట్ సెంటర్ ఫర్ వుమెన్ అండ్ చిల్డ్రన్, గ్రౌండ్ ఫ్లోర్, హాకా భవన్, సైఫాబాద్, హైదరాబాద్
సంప్రదించవలసిన ఫోన్ నెంబరు:
040-27852500
బాలల హెల్ప్ లైన్ నెంబరు: 1098
హెల్ప్ లైన్ నెంబరు: 100

*27వ పేజీ తరువాయి...*

## క్రీడల్లో మహిళా సాధికారత

మధ్య విద్యారంగంలో క్రీడల ప్రాముఖ్యతను పెంచారు. గ్రామీణ ఆటల ప్రాముఖ్యతను గుర్తించి, విద్యా కార్యక్రమాల్లో భాగంగా వీటిని చేర్చారు. స్కూళ్ళల్లో ఆటల పట్ల నిరాదరణకు పగ్గం వేస్తున్నారు. దీనికి బదులుగా ప్రతి పాఠశాలలోను సరైన క్రీడా ప్రాంగణం ఆట వస్తువులు ఉండాలి. క్రీడల నిర్వహణకు ఆర్థిక వనరుల కొరత లేని పక్షంలో క్రీడల అభివృద్ధి వీలవుతుంది. క్రీడల పట్ల ఆసక్తి ఉన్నవారు, ఆ క్రీడలను తమ ప్రొఫెషన్‌గా మార్చుకొనే అవకాశం లేక, క్రీడాభివృద్ధిపై నమ్మకం లేక, ఆటలను వదిలి, ఏదో ఒక ప్రొఫెషనల్ కోర్సు వైపు మొగ్గు చూపుతున్నారు. జీవనోపాధికి క్రీడలు బాటలు వేయవన్న చెడు నిజాన్ని సమాజం కూడా చెపుతూ వస్తోంది. పురోభివృద్ధి, భవిష్యత్తు ఉండవన్న నమ్మకం వల్ల తల్లిదండ్రులు క్రీడల వైపు పిల్లలను మళ్ళనివ్వడం లేదు. మహిళా క్రీడాకారుల పట్ల ఉన్న వివక్ష వలన ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారతదేశంలో ఎన్నో వందల క్రీడలు ఉన్నా, కొన్నింటికి మాత్రమే విపరీతమయిన క్రేజు ఉంది. దాని వలన ఆడితే క్రికెట్టో, టెన్నీసో ఆడాలి తప్ప మిగిలిన క్రీడల జోలికి వెళ్ళకూడదన్న అభిప్రాయం ప్రజల్లో నాటుకుపోయింది. దేశవ్యాప్తంగా ఎంత మంది ఎంత సంపాదను, ఉద్యోగాలను బహుమతిగా అందించిన, సింధు తన క్రీడాలో మరిన్ని పతకాలు సాధించడమే తన ముందున్న లక్ష్యంమన్న మాటను అందరు స్ఫూర్తిగా తీసుకోవాలి.

మరి ఈ క్రీడలకే అత్యధిక పారితోషకాలు, ప్రచారాలూనూ....ప్రతి ఆటకూ తగిన ప్రోత్సాహం, ప్రాముఖ్యత కల్పించాలి. గ్రామ వికాస కార్యక్రమాల్లో క్రీడలు కూడా ఒక భాగం కావాలి. క్రీడాకారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఏ రంగంలో రాణించినా, ప్రోత్సాహకాలు ఇస్తూ, ప్రచారం కల్పించాలి. క్రీడా ఉత్సవాలను నిర్వహించాలి. స్థానిక/ప్రాంతీయ క్రీడల నిర్వహణ సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి. ఇండోర్ గేమ్స్ నిర్వహణలో ఉన్న లోపాలను అధిగమించాలి. వికలాంగులకు క్రీడలు నిర్వహించాలి. క్రీడా రంగంలో జీవనోపాధి కలిగిన వారికి మెరుగైన వేతనాలు అందించాలి. క్రీడా చట్టాల సవరణకు శ్రీకారం చుట్టాలి. ఇందువల్ల క్రీడాకారులకు వారికి అన్ని విధాలా న్యాయం అందుబాటులో ఉంటుందని నమ్మకం కలుగుతుంది.

**"క్రీడలు మహిళా సాధికారతను సాధించడానికి గొప్ప ఆయుధాలు"**

**"క్రీడలు జాతీయ సమైక్యతా సాధనకు ఉత్తమ మార్గాలు"**

**ఒకే రాత్రిలో మార్పు రాదు, కానీ నెమ్మదిగా వస్తుంది. అది నిలకడగా నిలుస్తుంది.**

## గమనిక

'ఉత్తరాభిప్రాయం' శీర్షిక
సాంకేతిక కారణాలవల్ల
ఈ సంచికలో ప్రచురించ
లేకపోయినందుకు చింతిస్తున్నాం.
ఈ శీర్షిక అక్టోబర్ సంచికలో
యధావిధిగా కొనసాగుతుంది

**- సీనియర్ ఎడిటర్**

# మహిళా సాధికారత – ముందున్న సవాళ్లు



**పౌరుడు అనే పదంలో కేవలం పురుషుడు మాత్రమే భాగస్వామి అయ్యాడు అంతేతప్ప స్త్రీకి అందులో భాగస్వామ్యం లేదు. స్త్రీ పురుష సమానత్వం భారత్‌లో అన్ని రంగాల్లో ఒకే మాదిరిగా లేదు. ప్రధానంగా కుటుంబ వ్యవస్థ మొత్తం పురుషుడే కేంద్రంగా సాగుతుంది. మూడు పరస్పర సంబంధాల ప్రాతిపదికన మహిళలు వెనుకబడినట్లు గుర్తించారు. 1) మహిళల దారిద్ర్యం 2) క్రమబద్ధీకరణ లేకపోవడం, అసంఘటిత రంగం 3) లైంగిక పరంగా మహిళలపై దాడులు పెరగడం, అలాగే మహిళలు, బాలికల అక్రమ రవాణా కూడా ఒక కారణంగా ఉంది.**

క్రీ.శ.1789లో ప్రారంభమైన ఫ్రెంచ్ విప్లవం మానవ చరిత్రలో సమూలమైన మార్పులు తెచ్చింది. అయినప్పటికీ మహిళలు, బానిసల జీవితాల్లో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు. ప్రధానంగా పురుషుల హక్కుల కేంద్రంగానే ఈ విప్లవం సాగింది. పౌరుడు అనే పదంలో కేవలం పురుషుడు మాత్రమే భాగస్వామి అయ్యాడు అంతేతప్ప స్త్రీకి అందులో భాగస్వామ్యం లేదు. గ్రామీణ భారత సమాజంలో సైతం స్త్రీ పురుష సంబంధాలను బేరీజు వేసినప్పుడు అటు శారీరకంగానూ, సామాజికంగానూ, ప్రోత్సాహంలోనూ పరస్పర వ్యత్యాసం కనిపిస్తుంది.

ముఖ్యంగా స్త్రీ పురుష సమానత్వం భారత్‌లో అన్ని రంగాల్లో ఒకే మాదిరిగా లేదు. ప్రధానంగా కుటుంబ వ్యవస్థ మొత్తం పురుషుడే కేంద్రంగా సాగుతుంది. కుటుంబ పెద్దగా పురుషుడే వ్యవహరించడం భారతీయ కుటుంబాల్లో కనిపిస్తోంది. అంతేకాదు పాఠశాలల్లో బాలికల – బాలుర నమోదులో విపరీతమైన వ్యత్యాసం కనిపిస్తోంది. 6 నుంచి 9 సంవత్సరాల మధ్య బాలికల పాఠశాల నమోదు 95.4 శాతంగా ఉంటే, 10 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బాలికల పాఠశాల నమోదు 93.7 శాతంగా ఉంది. ఇక 15 నుంచి 17 సంవత్సరాల వయస్సు బాలికల నమోదు 83.8 శాతంగా ఉంది. ఇక బాలికా విద్యలో తొలి ఐదు స్థానాల్లో ఉన్న రాష్ట్రాల విషయానికి వస్తే కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ, జమ్మూ కాశ్మీర్ లు ఉన్నాయి. అలాగే బాలికా విద్యలో రాజస్థాన్, గుజరాత్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్‌లు చివరి స్థానాల్లో ఉన్నాయి. మరోవైపు సమాన వేతన చట్టం ప్రకారం, స్త్రీ పురుషులకు సమాన వేతనం ఇవ్వాల్సి ఉంది. అయితే గ్రామీణ, పట్టణ భారతంలో మాత్రం వాస్తవానికి స్త్రీ పురుషుల వేతన నిష్పత్తి 20 నుంచి 50 శాతం తేడాను గమనించవచ్చు. అయితే అక్షరాస్యత క్రమం పెరిగే కొద్దీ లింగ నిష్పత్తి పరంగా ఇరువురి వేతన వ్యత్యాసం సమాన స్థాయికి వస్తోంది. మూడు పరస్పర సంబంధాల ప్రాతిపదికన మహిళలు వెనుకబడినట్లు గుర్తించారు. 1) మహిళల దారిద్ర్యం 2) క్రమబద్ధీకరణ లేకపోవడం, అసంఘటిత రంగం 3) లైంగిక పరంగా మహిళలపై దాడులు పెరగడం, అలాగే మహిళలు, బాలికల అక్రమ రవాణా కూడా ఒక కారణంగా ఉంది.

అలాగే మహిళల ఆరోగ్య పరిస్థితి సైతం దేశవ్యాప్తంగా కూడా ఆందోళనకరంగానే

**డా॥ సుభాష్ శర్మ,** అదనపు కార్యదర్శి, కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ, న్యూ ఢిల్లీ.
E-mail: sush84br@yahoo.com

ఉంది. ముఖ్యంగా గర్భస్త మరణాల రేటు 2000 సంవత్సరంలో లక్షకు 301 గా ఉంటే 2013 నాటికి 167కి తగ్గింది. ప్రధానంగా వేలాది మహిళలు గర్భ సంబంధిత అవాంతరాలను అధిగమించలేకపోతున్నారు. ఇందుకు ప్రధాన కారణాలను విశ్లేషిస్తే 30 శాతం హిమొరేజ్, 19 శాతం అనీమియా, 16 శాతం సెప్సిస్, 10 శాతం గర్భవిచ్ఛిత్తి, 8 శాతం టాక్సిమియా, 17 శాతం ఇతర కారణాల వల్ల గర్భం విఫలం అవుతోంది. ప్రధానంగా దారిద్ర్యం, నిరుద్యోగం, అవగాహనా లేమి, వైద్యం అందుబాటులో లేకపోవడం (ఆసుపత్రులు, మంచాలు, డాక్టర్లు, నర్సులు, మందులు ఇతరత్రా) ఇదిలా ఉంటే ఆసుపత్రుల్లో కాన్పుల శాతం పెరిగింది. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ లెక్కల ప్రకారం 2006-11 మధ్య కాలంలో 42 శాతం నుంచి 84 శాతం వరకు పెరిగింది.

ఇక మరో అంశం మహిళ పట్ల జరుగుతున్న నేరాలు. ఈ విషయంలో సైతం దేశంలో అసంతృప్తికరంగానే గణాంకాలు నమోదవుతున్నాయి. ప్రధానంగా మైనర్ బాలికలతో సహా యువతులపై లైంగిక దాడులు పెరిగాయి. ముఖ్యంగా నేరాల స్వభావ రీత్యా చూస్తే లైంగికదాడులు, అపహరణ, భౌతిక దాడులు, ఈవ్ టీజింగ్, వరకట్న హత్యలు పెరిగాయి. 2013లో 3.095 లక్షల నేరాలు నమోదయ్యాయి. 2013లో ఈ నేరాల సంఖ్య 22 శాతంగా ఉంటే, 2012లో 21 శాతంగా ఉంది, 2011లో 27 శాతంగా ఉంది. (2011లో మొత్తం 500 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తే, 2013-14లో కేవలం 212 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేశారు) ప్రతి 20 నిమిషాలకు ఒక లైంగికదాడి నేరం నమోదయింది. దురదృష్టవశాత్తు 65 శాతం కేసుల్లో మహిళలు బహిర్భుమికి వెళ్లినప్పుడే సంభవించాయి. (నేటికి దేశంలో 50శాతం జనాభాకు మరుగు దొడ్లు అందుబాటులో లేవు). చాలావరకు సంఘటనలు పోలీసు స్టేషన్లలో కేసులుగా నమోదు కావడం లేదు. ప్రధానంగా అవగాహనా లేమి, నిందితులు మరలా దాడి చేస్తారనే భయంతో నేరాలు నమోదు కావడంలేదు. అలాగే స్థానిక పోలీసుల నుంచి సహాయం అందకపోవడం, అలాగే సమాజంలో గౌరవానికి భంగం ఇలా పలు అంశాల ఆధారంగా నేరస్తులు తప్పించు కోవడం దురదృష్టకరంగా మారింది. ప్రధానంగా 16 డిసెంబర్ 2012న న్యూఢిల్లీలో జరిగిన నిర్భయ లైంగికదాడి అనంతరం ఉవ్వెత్తున లేచిన ప్రజాందోళన అనంతరం నిందితులను విచారించి ఒక మైనర్‌కు తప్ప మిగితా వారికి మరణ దండన విధించారు. ఇదిలా ఉంటే వీరి మరణ దండనపై నిర్ణయం నేటికి సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉంది.

**మహిళా సాధికారత జాతీయ విధానం (2001)..**

ఈ విధానం ప్రకారం లింగ వివక్షను రూపుమాపే దిశగా చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రణాళికా బద్ధంగా, అలాగే ప్రయోగాత్మకంగానూ, ఒక కార్యక్రమాన్ని రూపొందించారు. ఇందులో భాగంగా సరిపడా నిధులను సైతం నిర్ణయించారు. అలాగే మహిళలకు సంబంధించిన సమగ్రమైన వివరాలను సేకరించడానికి సైతం విధానంలో పేర్కొన్నారు. దీని జాతీయ కౌన్సిల్‌కు ప్రధాని నేతృత్వం వహించగా, స్టేట్ కౌన్సిల్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రులు నేతృత్వం వహించారు, అలాగే ఇతర ప్రతినిధులు అలాగే సదరు విభాగాలు, మంత్రిత్వ శాఖలను ఇందులో భాగస్వామ్యం చేశారు. అలాగే జాతీయ, రాష్ట్ర మహిళా కమిషన్లు, సాంఘిక సంక్షేమ బోర్డులు, ఎన్‌జీవోలు, మహిళా సంఘాలు, ట్రేడ్ యూనియన్లు, కార్పోరేట్ సెక్టార్, ఆర్థిక సంస్థలు, పలువురు నిపుణులు, విద్యావేత్తలు సైతం భాగస్వాములయ్యారు. అలాగే మహిళలకు సమగ్ర పథకం రూపొందించడం కోసం ప్రతీ మంత్రిత్వ శాఖ నుంచి సుమారు 30 శాతం నిధులను కేటాయించారు. ఇందులో మహిళలు, బాలల అభివృద్ధికి సంబంధించిన రివ్యూను సంబంధిత మంత్రిత్వ శాఖలు నిర్వహించాల్సిన బాధ్యత కూడా ఉంది. ఇక ఈ విధానంలో ప్రధానాంశాల విషయానికి వస్తే ..

1. మహిళ సాధికారత కోసం వారి జీవనంలోని అన్నిదశల్లోనూ తోడ్పడేలా చర్యలు తీసుకోవడం.
2. మహిళల అవసరాలు తీర్చడం కోసం న్యాయ, చట్టపరంగా అన్ని చర్యలు తీసుకోవడం.
3. మహిళల సమానత్వం దిశగా అడుగు వేయడం, అధికార పంపిణీలోనూ, విధాన నిర్ణయాల్లో భాగస్వామ్యం పెరిగే దిశగా అడుగు వేయడం.
4. లింగ ఆధారిత అభివృద్ధి దిశగా విధానాలు రూపొందించడం.
5. అలాగే ఒక సమగ్ర విధాన నిర్మాణం చేపట్టడం.
6. మహిళల సాధికారత కోసం తోడ్పడే సామాజిక సంస్థలతో కలిసి పనిచేయడం.
7. ప్రపంచ స్థాయిలో అమలవుతున్న మహిళా సాధికారత అంశాలను గమనించి వాటిని అమలు చేయడం.

ఐక్యరాజ్యసమితి అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ఎనిమిది సహస్రాబ్ది లక్ష్యాలను ప్రకటించింది. ఇందులో మూడో లక్ష్యం విషయానికి వస్తే నేరుగా మహిళా సాధికారతను బలోపేతం చేసేలా ఉంది. ఇందులో భాగంగా లింగ వివక్షతను తొలగించడం ప్రాథమిక, ఉన్నత విద్యలో కొనసాగుతున్న వివక్షను నిర్మూలించడం కూడా ప్రధానంశంగా ఉంది. ఇక అలాగే ఈ లక్ష్యాన్ని 2015 నాటికల్లా సాధించాలని నిర్ణయం తీసుకున్నారు. కానీ మన దేశం 2015 నాటికి ఈ లక్ష్యాన్ని చేరుకోవడంలో వెనుకబడింది. అయినప్పటికీ పలు ప్రాంతాల్లో స్కూళ్లలో బాలికల సగటు నమోదు పెరిగింది.

అలాగే శిశుమరణాల రేటును సైతం మిలీనియం లక్ష్యానికి అనుగుణంగా

తగ్గించలేకపోయాం. దీంతో పాటు మహిళా ఉపాధి అంశంలోనూ అనుకున్న లక్ష్యాన్ని సాధించలేదు. సరళీకృత ఆర్థిక విధానాలను అమలు చేసిన నేపథ్యంలోనూ మహిళల ఉపాధి అవకాశాల్లో గణనీయమైన మార్పు ఏదీ చోటు చేసుకోలేదు. మరోవైపు దేశ ఆర్థిక వ్యవస్థలో నిరుద్యోగం అనేది అన్ని రంగాల్లో పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం తయారీ రంగం ఇప్పుడిప్పుడే మెరుగవుతోంది. మరోవైపు 2009-10 నాటికి టెండూల్కర్ కమిటీ సిఫార్సుల ప్రకారం దారిద్ర్య రేఖ కింద దేశంలోని 29.8 శాతం(35 కోట్లు) మంది ప్రజలు ఉన్నారనేది కఠోర సత్యం. ఇదిలా ఉంటే 2002 నుంచి 2015 నాటికి 7.5 శాతం వృద్ధి రేటు సాధించాం. 2030 నాటికి సుదీర్ఘ లక్ష్యాల్లో భాగంగా శిశు మరణాల రేటును 25 కు తగ్గించడం, విద్యలో లింగ వివక్షను రూపుమాపడం, అందరికీ సమానత్వం, మహిళలు, బాలికల పట్ల హింస, దాడులను నిరోధించడం ఉన్నాయి. మరోవైపు విద్య సైతం మహిళల జీవన విధానంలో విప్లవాత్మకమైన మార్పుకు దోహదకారి అవుతోంది. ముఖ్యంగా విద్యాధికులైన మహిళలు యుక్త వయస్సు వచ్చే వరకు వివాహం కోసం ఎదురుచూడటం, వ్యక్తిగత శుభ్రత, ఆధునిక వైద్య విధానాల వైపు మొగ్గు చూపడం లాంటి అంశాలపై మొగ్గు చూపుతున్నారు. ఇది ఆహ్వానించదగిన పరిణామం. విద్యావిధానం ద్వారానే మహిళలు ఉపాధి రంగంలోనూ ప్రతిభ చూపే అవకాశం ఉంది. అలాగే పాఠశాలల్లోనూ, కళాశాలల్లోనూ భవనాలు, టాయిలెట్లు, లైబ్రరీలు ఏర్పాటు చేయాల్సి ఉంది. సుశిక్షితులైన ఉపాధ్యాయుల అవసరం కూడా ఎంతైనా ఉంది. అలాగే పాలిటెక్నిక్ కోర్సులను విస్తృతపరిచి మహిళల భాగస్వామ్యం పెంపొందించాల్సి ఉంది. మార్కెట్‌లో డిమాండ్‌ను బట్టి కొత్త కోర్సులను ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉంది. ఉపాధి కల్పనకు సంబంధించిన మంత్రిత్వ శాఖ సైతం బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది.

### మహిళల కోసం కేంద్ర ప్రభుత్వ పథకాలు ...

సబల (రాజీవ్ గాంధీ వయోజన బాలిక సాధికారత పథకం) స్కీంను దేశ వ్యాప్తంగా సుమారు 205 జిల్లాల్లో అమలు చేశారు. దీనికింద కేంద్ర సహకారంతో 100 శాతం నిధులతో పోషకాహారం మినహా కార్యకలాపాలైన ఐరన్, ఫోలిక్ ఆసిడ్ మాత్రల పంపిణీ, నిరంతర వైద్య పరీక్షలు, కుటుంబ విధానాలపై కౌన్సెలింగ్ నిర్వహణ, 11-16 సంవత్సరాల బాలికలకు ఉపాధి శిక్షణ లాంటివి చేపట్టారు. అలాగే కేంద్రం అందించే 50శాతం నిధులతో పోషకాహారం కూడా అందించారు. 2014-15 మధ్య కాలంలో సుమారు 98.15 లక్షల మంది బాలికలకు పోషకాహారం అందగా, సుమారు 0.42 లక్షల మంది బాలికలకు ఉపాధి శిక్షణ లభించింది. ఈ పథకానికి సంబంధించిన ఒక విజయగాథను చూస్తే పశ్చిమ బెంగాల్‌లోని మాల్డా జిల్లాలోని ఇంగ్లీష్ బజార్‌లో కాజల్ భగత్ తనకు 18 ఏళ్ల లోపు వివాహం చేయాలని చూస్తే అందుకు నిరాకరించింది. స్థానికంగా ఉన్నటువంటి ఓ అంగన్‌వాడీ వర్కర్ ద్వారా చైతన్య వంతు రాలైనట్లు తెలిపింది.

ఇక మరో పథకం ''మాతృత్వ సహయోగ్ యోజన'' ఈ పథకాన్ని దేశ వ్యాప్తంగా సుమారు 53 జిల్లాల్లో ఐసీడీఎస్ పథకం ద్వారా అమలు చేశారు. దీని ద్వారా 19 సంవత్సరాలు పైబడిన గర్భిణులకు వరుస రెండు కాన్పులకు ఆరువేల చొప్పున రెండు విడతల్లో ఇచ్చేందుకు సంకల్పించారు. ఈ కేంద్ర ప్రాయోజిత పథకాన్ని 200 జిల్లాలకు అదనంగా విస్తరించారు. జాతీయ ఆహార భద్రత చట్టం ప్రకారం ఈ పథకంలో కేంద్ర వాటా 2015-16 నాటికి రూ.1497 కోట్లకు చేరింది.

### ఇక మూడో పథకం స్వధార్ పథకం..

ఈ పథకాన్ని మహిళలకు ప్రభుత్వ ఆసరా కోసం రూపొందించారు. ఇందులో భాగంగా భర్తను కోల్పోయిన స్త్రీలు, జైళ్ల నుంచి బయటకు వచ్చిన మహిళలు, ప్రకృతి వైపరీత్యాల్లో సర్వంకోల్పోయిన మహిళలు, వ్యభిచార కూపం నుంచి బయటపడిన వారు, తీవ్రవాద, ఇతర హింసాత్మక ఘటనల్లో బాధిత మహిళలు, ఎయిడ్స్ లాంటి దీర్ఘకాలిక ప్రాణాంతక వ్యాధులతో ఉన్న మహిళలకు తోడ్పాటు అందిచడమే లక్ష్యంగా కేంద్రం ఈ పథకాన్ని రూపొందించింది. 2001-02 సంవత్సరంలో ప్రారంభించిన ఈ పథకం ద్వారా నివాసం, ఆహారం, దుస్తులు అందించేలా స్వధార్ గృహాలను నిర్మించారు. వీటి సంఖ్య ప్రస్తుతం 311కు చేరింది. ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మహిళా కార్పోరేషన్ల ఆధ్వర్యంలో పనిచేస్తున్నాయి. అలాగే 2013-14 మధ్య కాలంలో స్వధార్ పథకానికి కేంద్రం 75 కోట్లు కేటాయించింది. ఇక స్వధార్ మొత్తం ఖర్చు రూ. 53.74 కోట్లుగా ఉంది. అలాగే 2014-15 నాటికి స్వధార్ బడ్జెట్‌ను 115 కోట్లకు పెంచారు.

అలాగే నాలుగో పథకం 'ఉజ్వల'. దీని లక్ష్యం మహిళల అక్రమ రవాణాను అరికట్టడమే, అలాగే పునరావాసం కల్పించడం కోసం ఉద్దేశించడమైనది. ఇందులో భాగంగా 2014 -15 నాటికి సుమారు 289 ప్రాజెక్టులను ప్రారంభించారు. ఇందులో 165 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఐదో పథకం, స్టెప్ ఈ పథకం మహిళలకు ఉపాధి శిక్షణ, ఉద్యోగ కల్పన కోసం ఉద్దేశించినది. ఈ పథకాన్ని 1986-87లో ప్రారంభించారు. కేంద్ర ప్రాయోజితమైన ఈ పథకం కింద 16 సంవత్సరాల మధ్య బాలికలు ఉపాధి శిక్షణ ఇచ్చేందుకు ఉద్దేశించడమైనది. దీనికి 2013-14 మధ్య కాలంలో సుమారు 7 కోట్లకు పైగా నిధులను కేంద్రం కేటాయించింది.

ఆరో పథకం, 915 వర్కింగ్ ఉమెన్ హాస్టళ్ల స్థాపన, ఈ పథకంలో భాగంగా కేంద్ర

నిధులతో సుమారు 68వేల631 మంది పనిచేసే మహిళలకు ఆశ్రయమిస్తూ హాస్టళ్లను స్థాపించారు. వీటి నిర్మాణం కోసం 2014-15 సంవత్సరంలో 25 కోట్లను కేటాయించారు. చివరగా స్త్రీశక్తి పురస్కర ప్రదానం ఈ పురస్కారాలను ప్రతీ సంవత్సరం ఏదైనా ఒక సంస్థ లేదా వ్యక్తులకు అందించేందుకు కేంద్రం ఉద్దేశించింది. 3లక్షల రూపాయల ప్రోత్సాహకాన్ని కూడా అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే ఒక్కో రాష్ట్రానికి చెందిన మహిళకు రాజ్య మహిళా సమ్మాన్ కింద 40వేల రూపాయల నగదును అందించ నున్నారు, అలాగే ఒక్కో జిల్లాకు చెందిన ఒక మహిళకు జిల్లా మహిళా సమ్మాన్ పురస్కారం అందించనున్నారు. దీని కింద రూ. 20వేల నగదు అందిస్తారు. అలాగే కేంద్ర ప్రభుత్వం "బేటీ బచావో, బేటీ పఢావో" పథకాన్ని అమలుచేస్తున్నది.

**సిఫార్సులు :**

ప్రఖ్యాత నిపుణులు వాన్ స్టార్వెన్ మహిళల సంతానోత్పత్తికి సంబంధించిన ఆరు సిఫార్సులను చేశారు. ఇవి ప్రపంచ వ్యాప్తంగా విస్తృతంగా చర్చ అనంతరం పలు సంస్థలు ఆమోదించాయి.

1. గర్భనిరోధకాలు అందుబాటులో ఉంచడం
2. సంతానం విషయంలో నిర్ణయాధికారం కలిగిఉండటం.
3. లైంగిక విద్యను అందుబాటులో ఉంచడం, లైంగిక సంబంధిత అంశాలపై సమాచారాన్ని అందుబాటులో ఉంచడం.
4. సంతానోత్పత్తికి సంబంధించి వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచడం
5. అలాగే ప్రత్యామ్నాయ సంబంధాల దిశగా ప్రయత్నించడం.
6. ఆర్థిక వనరులను అందుబాటులో ఉంచడం.

మరోవైపు కేంద్ర పాలిత ప్రాంతాలు, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం 30 శాతం నిధులను మహిళా అభ్యున్నతికై ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది. సంఘటిత రంగంలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం అలాగే ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ, ప్రైవేటు రంగంలోనూ కేవలం మహిళలకు సామాజిక న్యాయం జరిగేలా వాటా కల్పించడం లాంటి చర్యలు తీసుకోవాల్సి ఉంది. స్వయం ఉపాధి గ్రూపులు బ్యాంకుల సహకారం అందక పోవడంతో వెనకబడిపోతున్నాయి.

చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యం లేకపోవడం కూడా స్త్రీలకు నిర్ణయాధికారం సాధించడంలో వెనకడుగు పడేలా చేస్తోంది. ముఖ్యంగా చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు 2010లో రాజ్యసభ ఆమోదించినప్పటికి లోక్‌సభలో మాత్రం పాస్ కాలేకపోయింది. ఇదిలా ఉంటే మహారాష్ట్ర, బీహార్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లోని పంచాయితీ రాజ్ ఎన్నికల్లో 50 శాతం మహిళా రిజర్వేషన్లు కల్పించారు. మిగితా రాష్ట్రాల్లో మూడింట ఒక వంతు రిజర్వేషన్ అమల్లో ఉంది.

ఇక నాలుగో సిఫార్సు నీడ తోడు లేని అభాగ్యులైన మహిళలు ఉదాహరణకు ఉత్తర ప్రదేశ్‌లోని వృందావన్‌లో వేలాది మంది మహిళలు విధవలుగా జీవితం గడుపు తున్నారు. వారికి సంబంధించిన ఆశ్రమాలను ఆక్రమించడంతో వీరంతా నీడలేని వారిగా మారారు. వీరికి ఎలాంటి గుర్తింపు కార్డులు లేని పరిస్థితి ఉంది. అలాగే దేశంలో పలు రెడ్ లైట్ ఏరియాల్లోని వ్యభిచార కూపాల్లో మగ్గే లక్షలాది మంది మహిళలకు సైతం ఇదే గతి పట్టింది. వీరికి విముక్తి కలిగించేలా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే వీరందరికీ పునరావాసం కలిగించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వాలు తీసుకోవాల్సి ఉంది.

ఇక ఐదో సిఫార్సు విషయానికి వస్తే ముఖ్యంగా వ్యవసాయ రంగంలో మహిళా కార్మికుల పరిస్థితులు చాలా దిగజారిపోయి ఉన్నాయి. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో నెలకొన్న అనిశ్చితి, అలాగే గిట్టుబాటు ధర లభించకపోవడం, దళారీ వ్యవస్థ పాతుకుపోవడం, అతి తక్కువ కూలీ రేట్లు చెల్లించడం వంటి పరిస్థితులు నెలకొని ఉన్నాయి.

అలాగే 2013-14 సంవత్సరంలో బీహార్‌లో సుమారు 6000కు పైగా గర్భస్థ సంబంధిత మరణాలు సంభవించాయి. కానీ బీహార్ అధికార యంత్రాంగం కేవలం 352 మంది మాత్రమే గర్భ సంబంధింత మరణాలు నమోదైనట్లు పేర్కొంది. ఇక్కడ ఒక చారిత్రక ఘటన తెలపాల్సిన అవసరం ఉంది. 300 ఏళ్ల క్రితం మొఘల్ రాజు షాజహాన్ తన సతీమణి ముంతాజ్ గర్భ సంబంధిత కారణాలతో మరణించగా ఆమె స్మృత్యార్థం తాజ్ మహల్ నిర్మించారు. కానీ సరిగ్గా అదే సమయంలో స్వీడన్ కు చెందిన చక్రవర్తి సతీమణికి సైతం గర్భ సంబంధిత ఇబ్బందులు తలెత్తితే వెంటనే ఫ్రాన్స్ కు చెందిన సుశిక్షితులైన డాక్టర్లను తెప్పించి వైద్యం చేయించారు. అంతేకాదు దేశమంతటా నర్సింగ్ స్కూళ్లను స్థాపించి భవిష్యత్తులో దేశంలో మరెవరికీ ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం స్వీడన్‌లో ప్రపంచంలో అత్యల్పంగా మాతా శిశు మరణాల రేటు ( కేవలం 8) నమోదవుతోంది. అలాగే శిశుమరణాల రేటు కేవలం 5గా ఉంది. అదే సమయంలో భారత్ మాతా శిశు మరణాల రేటు(2014) 38 గా ఉంది.

మరోవైపు భారత్ తన జీడీపీలో కేవలం 1.3 శాతాన్ని ఆరోగ్యం కోసం ఖర్చు పెడితే అదే బ్రిటన్ 7.6 శాతం ఖర్చు పెడుతోంది. అమెరికా 8.1 శాతం ఖర్చు పెడుతోంది. ప్రస్తుతం "ప్రధాన్ మంత్రి సురక్షా బీమా యోజన", "ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి

యోజన'' పథకాలు కొంత ఊరటను ఇస్తున్నాయి. అలాగే మిషన్ ఇంద్రధనుష్ పేరిట ఇచ్చే ఏడు వ్యాక్సిన్ల పథకం సైతం సత్ఫలితాలను ఇస్తోంది. స్వచ్ఛ భారత్ పేరిట చేపట్టిన మిషన్ వల్ల ఆరోగ్య సంబంధితమైన అవగాహన పెరుగుతున్నది. తద్వార ఆరోగ్యం, విద్య, అభివృద్ధిపై పెట్టే ఖర్చులో తలసరి 9 డాలర్లు ఖర్చు తగ్గుతుందని అంచనా వేశారు. ఇక మరోవైపు దేశంలో 640 జిల్లాల్లో కేవలం 193 మాత్రమే మెడికల్ కాలేజీలు, ఆసుపత్రులు ఉన్నాయి. దేశంలోని 70 నుంచి 80 శాతం వైద్య అవసరాలను ప్రైవేటు రంగం తీర్చడం గమనార్హం.

ఇక చివరగా దేశంలోని 16 రాష్ట్రాల్లో 212 ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేశారు. కేవలం మహిళలపై జరుగుతున్న అత్యాచారాల నిరోధానికై ఉద్దేశించినవి. ఆశ్చర్యకరంగా యూపీ, బీహార్, గుజరాత్ రాష్ట్రాల్లో ఇలాంటి ఏర్పాట్లు జరగలేదు. అయితే వీటి నిర్వహణకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ 80 కోట్ల మేర సాలీనా బడ్జెట్ కేటాయింపులు చేస్తోంది. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల నిర్వహణ కోసం కేంద్రమే 80 శాతం నిధులను కేటాయించాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఆగస్టు 2014లో ప్రతి జిల్లాలో ఒక ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటుచేసే దిశగా నిర్ణయం తీసుకుంది. దేశంలో 2012 గణాంకాల ప్రకారం 8233 వరకట్న మరణాలు సంభవించాయి. అదే 2001-2012 లో 91,202 వరకట్న మరణాలు సంభవించాయి. కానీ శిక్షకు నోచుకున్న కేసులు కేవలం 15 శాతంగానే ఉన్నాయి.

మహిళలను ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్యం చేయడం, వారికి రక్షణ కల్పించడం, అభివృద్ధిలో భాగస్తులను చేయడం వంటి చర్యల వల్ల దేశంలో మహిళల అభ్యున్నతికి పునాదులు పడతాయి. అలాగే మహిళలు స్వశక్తితో ముందడుగు వేయాలంటే ప్రపంచ పోకడలను గమనిస్తూ, స్థానికంగా ఎదగాల్సిన అవసరం ఉంది. ■

## 70 సంవత్సరాల స్వాతంత్ర్యం - స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకుందాం





**70 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలపై ఫోటో, పుస్తక ప్రదర్శనను హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని పీపుల్ ప్లాజా వద్ద ఆగస్టు 19, 2016న ప్రారంభించిన కేంద్ర సమాచార, ప్రసారశాఖా మంత్రి శ్రీ యం. వెంకయ్య నాయుడు.**




మీకు తెలుసా?

# చరిత్రకు అందని అమరవీరులు.




**శ్రీమతి అరుణ అసఫ్ అలీ:** ఉప్పు సత్యాగ్రహం (1930)తో స్వాతంత్ర్య పోరాటంలోకి అడుగుపెట్టిన అరుణ అసఫ్ అలీ, జులై 16, 1909న ఒక బెంగాల్ కుటుంబంలో జన్మించారు. అయితే, గాంధీ-ఇర్విన్ ఒప్పందం తరువాత ఆమె అరెస్టు అయ్యారు. మళ్ళీ 1941లో మరొకసారి అరెస్టు అయ్యారు. అగష్టు తొమ్మిది, 1942 న గవాలియా ట్యాంకు మైదానంలో మొదటిసారిగా మన త్రివర్ణ పతాకాన్ని ఆమె ఎగుర వేశారు. సెప్టెంబర్ 26, 1942న ఆవిడ ఆస్థిపాస్తులన్నిటినీ ప్రభుత్వం స్వాధీనంచేసుకుని, ఆవిడ ప్రభుత్వానికి లొంగిపోతే వాటిని తిరిగి అప్పగిస్తామని ప్రకటించింది. కానీ, ఆ ధీర వనిత ఈ ప్రతిపాదనను తిరస్కరించడంతో ప్రభుత్వం ఆ ఆస్తులన్నిటినీ అమ్మివేసింది. రామమనోహర్ లోహియాతో కలసి ప్రజలలో మరింత చైతన్యం తేవడానికి ఆవిడ ఇంక్విలాబ్ (విప్లవం) పత్రాన్ని ఆవిష్కరించడంతో, వేలాది మంది ప్రభుత్వోద్యోగులు, విద్యార్థులు మూకుమ్మడిగా స్వాతంత్ర్య పోరాటంలోకి అడుగు పెట్టారు. ఆవిడను, ప్రజలు అభిమానంతో, 1942వ సంవత్సరపు ఝాన్సీరాణీగా పిలవ సాగారు. స్వాతంత్ర్యా నంతరం ఆమె ఢిల్లీ మున్సిపల్ కార్పోరేషన్ కు మొదటి మేయర్ గా ఎంపిక య్యారు. లింక్, పేట్రియాట్ అనే పత్రికలను ప్రారంభించి నిర్వహించారు. ఆవిడ త్యాగనిరతికి, అనేక దేశీయ, అంతర్దేశీయ పురస్కారాలు దాసోహమన్నాయి. చివరికి జులై 29, 1996 న ఆవిడ తుది శ్వాస విడిచారు.



**శ్రీమతి సుచేత కృపలాని:** నేటి హర్యానాలోని అంబాలాలో 1908లో జన్మించిన సుచేత కృపలాని లహోర్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసుకుని, ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ. పట్టా పొందారు. చిన్ననాటినుండీ స్వేచ్ఛాభారతంలో జీవించాలని కలలుగని, 1932లో ప్రజాసేవలోకి అడుగుపెట్టారు. 1939 లో రాజకీయజీవితాన్ని ప్రారంభించారు. ఆమె అంకితభావానికి ముచ్చటపడ్డ గాంధీజీ, 1940లో ఆవిడను సత్యాగ్రహ ఉద్యమంలోకి ఆహ్వానించారు. 1942-43 లో అజ్ఞాత వాసంలోకి వెళ్ళి, అఖిలభారత మహిళా కాంగ్రెసును తన ఉద్యమానికి వేదికగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఉన్న మహిళా ఉద్యమకారులకు అవసరమైన సందేశాలు పంపడానికి ఈ మహిళా కాంగ్రెసు వేదికైంది. దీనికోసం ఆవిడ ఒక అజ్ఞాత దళాన్నికూడ ప్రారంభించారు. బ్రిటీషువారు ఆమెను 1944 లో అరెస్టు చేసినా, తిరిగి 1945 లో బయటకు రాగలిగారు. ఆవిడ తన సేవలను అధికంగా సంఘ సంస్కరణలకే కేటాయించారు. అంతేకాదు, మతకలహాల్లో బాధితులైన మహిళలకు పునరావాసాన్ని కల్పించేవారు. దేశంలోని మొదటి మహిళా ముఖ్యమంత్రిగా ఉత్తరప్రదేశ్‌కు మార్చి 1963 నుండి, మార్చి, 1967 వరకు పనిచేశారు.



**కల్పన దత్త:** విద్యార్థి దశనుండే కల్పన దత్త ఆంగ్ల భాషను ద్వేషించేవారు. ఆనాడు, పాఠశాలలో పిల్లలచే, "దేవునికీ, రాజుకూ విధేయులమై ఉంటామని... "అంటూ ప్రతిజ్ఞ చేయించేవారు. ఈ ప్రతిజ్ఞను కూడ ఆవిడ రాజు కు బదులు దేశానికి అంటూ మార్చాలని అభిప్రాయపడేవారు. ఉన్నత విద్యకోసం కలకత్తా విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందిన తరువాత ఆమె కర్రసాము, కత్తి యుద్ధం మొదలైనవి నేర్చుకున్నారు. 1929లో విప్లవకారులతో పరిచయాలై, క్రమంగా 1932 నాటికి వారితో చేరి, స్వాతంత్ర్యోద్యమాన్ని ప్రారంభించారు. సాధారణంగా పురుష దుస్తులలో సంచరించే కల్పన, రహస్యంగా ప్రభుత్వ భవనాలపై దాడులు నిర్వహించేవారు. క్రమంగా పోలీసులు ఆవిడపై నిఘా పెంచి, సాక్ష్యాధారాలను సేకరించడంలో విఫలమయ్యారు. పహర్తలి క్లబ్ దాడి తరువాత పోలీసులు ఆవిడ పాత్రపై పూర్తి నిర్ధారణకు వచ్చారు. సెక్షన్ 109 క్రింద ఆమెను అరెస్టు చేసినప్పటికీ, తగిన సాక్ష్యా ధారాలు లేక, బెయిల్ ఇచ్చారు. దీనితో అజ్ఞాతంలోకి వెళ్ళిపోయిన ఆమెను, మూడు నెలల తరువాత, చిట్టగాంగ్ సాయుధ దాడిలో సాక్ష్యాధారాలతో అరెస్టుచేసి, యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. 1942 లో జైలు నుండి విడుదలైన అనంతరం, కమ్యునిస్టు పార్టీలో చేరి, 1943లో పి.సి. జోషిని వివాహమాడారు.



**రాణి గైదిన్ల్యు:** నాగాలాండ్ లక్ష్మీబాయిగా ప్రసిద్ధి చెందిన రాణిగైదిన్ల్యు తన 13వ ఏటనే బ్రిటీషువారికి వ్యతిరేకంగా పోరాడాలని సంకల్పించారు. ఆమె సమీప బంధువును బ్రిటీషువారు ఉరితీయడంతో తన 16వ ఏటనే ఆమె పూర్తిగా ఉద్యమానికి అంకితమయ్యారు. కేవలం నలుగురు నాగా యోధులతో కలిసి తన పోరాటాన్ని ప్రారంభించారు. గెరిల్లా యుద్ధతంత్రంలో నిష్ణాతురాలైన ఆమె, అత్యంత ధైర్యసాహసాలతో పోరాడేవారు. బ్రిటీషువారు యావజ్జీవ కారాగార శిక్ష విధించగా, తన 30వ ఏట, స్వాతంత్ర్యానంతరం విడుదలయ్యారు. నెహ్రూగారు ప్రేమతో ఆమెను రాణి అని పిలిచేవారు. ఆవిడ ధీరోచిత పోరాటానికి, ప్రభుత్వం పద్మభూషణ్ బిరుదుతో సత్కరించింది.



**శ్రీమతి ప్రీతిలత వడ్డేదార్:** చిట్టగాంగ్‌లో 1911లో జన్మించిన ప్రీతిలత చదువులో ఎంతో ప్రతిభ కనపరిచేది. కలకత్తా విశ్వవిద్యాలయం నుండి బి.ఏ. డిగ్రీ డిస్టింగ్షన్‌లో ఉత్తీర్ణురాలై, 'దీపాలి సంఘ్, కళ్యణ్దాస్ విద్యార్థి ఉద్యమంలో శిక్షణపొంది, సూర్యసేన్ విప్లవబృందంలో చేరారు. చిట్టగాంగ్ ఆయుధగారంపై దాడిచేసింది ఈ బృందమే! పోలీసుదాడి నుండి తృటిలో తప్పించుకుని, తన సహచరుల మృతికి ప్రతీకారం సూర్యసేన్‌తో కలిసి ఒక ప్రణాళిక రచించి, బ్రిటీషువారు అధికంగా వెళ్ళే ఒక నైట్ క్లబ్‌పై దాడి చేసింది. సెప్టెంబరు 24, 1932న జరిగిన ఈ దాడిలో తుపాకులు, బాంబులతో బ్రిటీషువారిని విచక్షణారహితంగా చంపారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ప్రీతిలత, సైనేడుమింగి ఆత్మహత్య చేసుకున్నారు. ■

# పాఠశాల స్థాయిలో బాలికా విద్య - పురోగతి, సవాళ్లు



**విద్యలో స్త్రీ, పురుష సమానత్వాన్ని సాధించేందుకు చేపట్టే కార్యక్రమాలు నాణ్యతతోపాటు, సమానత్వాన్ని సాధించేవిధంగా రూపకల్పన చేయవలసిఉంది. వివిధ సామాజిక వర్గాల వారీగా గణాంకాలను జాతీయ మహిళా అక్షరాస్యత 65.5 శాతంతో పోల్చి చూసినపుడు షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల మహిళల్లో అక్షరాస్యతా శాతం వరుసగా 56.5, 49.4 శాతం ఉంది.మొత్తం స్త్రీ, పురుష నిష్పత్తి తక్కువగల దేశాల జాబితాలో చివరి 20 దేశాలలో మనదేశం ఉంది.**

అభివృద్ధిపై చర్చలలో మహిళా సాధికారతకు సంబంధించిన ఆలోచన కీలక భూమిక పోషిస్తుంటుంది. ఈ చర్చలలో మహిళా సాధికారత ముఖ్యంగా సమాజంలో సమాన అవకాశాలకు గల మార్గాలచుట్టూ తిరుగు తుంటుంది. అయితే ఆచరణలో మాత్రం మహిళా సాధికారతను సాధించడం అంతుచిక్కని లక్ష్యంగా మిగిలిపోతున్నది. హక్కులు, అవకాశాలకు దూరంగా మహిళలు ఎదుర్కొన్న పరిస్థితికి ఈ ద్వంద్వ వైఖరి ప్రతిబింబంగా నిలుస్తుందని సుదీర్ఘ చరిత్ర మనకు గుర్తుచేస్తుంది. స్త్రీ, పురుష సమానత్వం, వెనుకబాటుతనం అనే వాటిని సామాజిక న్యాయం అనే విశాల దృక్పథంలోంచి అర్థం చేసుకోవలసి ఉంది. వాస్తవానికి మహిళల వెనుకబాటు తనం అనే దానిని గమనించేటపుడు వారికి సమాజంలో గుర్తింపు, గౌరవం, వివిధ అంశాలలో భాగస్వామ్యానికి ఎదురౌతున్న అడ్డంకులను చూడాలి. మహిళలకు ఉన్నతస్థాయి విద్య అందుబాటులో ఉండాలంటే ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. మహిళలకు రిజర్వేషన్లు లేదా వారికోసం ప్రత్యేక సంస్థలను నెలకొల్పడం వంటి వాదనలను బలంగా ముందుకు తేవడం ద్వారా కొంతవరకు మహిళల అభివృద్ధికి ప్రయత్నాలు జరిగాయి. అయితే వారికి తగిన గుర్తింపు, గౌరవం, వివిధ రంగాలలో వారిని కలుపుకుపోయే చర్యలు పెద్దఎత్తున చేపట్టవలసి ఉందని మాత్రం అనిపిస్తోంది. మహిళల విద్యకు సంబంధించి వెనుకబాటు తనం గరిష్ఠంగా కాకపోయినా తగిన స్థాయిలో మాత్రం కొనసాగుతూనే ఉంది.

దేశంలో విధాన నిర్ణేతలలో బాలికా విద్యకు నానాటికీ ప్రాధాన్యత పెరుగుతోంది. ఉదాహరణకు, పన్నెండవ పంచవర్ష ప్రణాళిక,బాలికా విద్యను ప్రోత్సహించడం కీలకమైన అంశంగా గుర్తించింది. బాలురతో సమానంగా బాలికా విద్యను ప్రోత్సహించాలని సూచించింది. 1986 నాటి జాతీయ విద్యా విధానం, విద్య మార్పుకు చోదకశక్తిగా ఉండాలని, మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని, సమాజంలో వారి స్థాయిని పెంచాలని చేసిన సూచనలకు అనుగుణంగా బాలికా విద్యను చూడాల్సిఉందని కూడా పేర్కొంది. అయితే 12 వ పంచవర్ష ప్రణాళికా కాలంలో దీని సాధనకు కావలసినంత నిష్ఠ కనిపించలేదు. విద్యలో స్త్రీ, పురుష సమానత్వాన్ని సాధించేందుకు చేపట్టే కార్యక్రమాలు నాణ్యతతోపాటు, సమానత్వాన్ని సాధించేవిధంగా రూపకల్పన చేయవలసిఉంది. స్త్రీ, పురుష

**షలేంద్ర శర్మ,** ఉపాధ్యక్షులు, ఐ.పి.ఇ. గ్లోబల్ సంస్థ. E-mail: shalendersharma@ipeglobal.com
**శశిరంజన్ ఝా,** మేనేజర్, ఐ.పి.ఇ. గ్లోబల్ సంస్థ. E-mail: sjha@ipeglobal.com

సమానత్వాన్ని సూచించే పాఠ్యాంశాల రూపకల్పన, బోధనాపద్ధతులు, ఉపాధ్యాయ శిక్షణ, మదింపు మాత్రమే కాకుండా ఇంతకు మించి ఏదైనా ప్రత్యేకతను చూపవలసి ఉంది.

### బాలికా విద్య

సంప్రదాయికంగా అన్ని సమాజాలూ, విద్యావకాశాలు కల్పించే విషయంలో మహిళలకంటే పురుషులకే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చాయి. ప్రస్తుతం అక్షరాస్యతా శాతాలలో తేడాలు, విద్యా సముపార్జనలో తేడాలను గమనిస్తే అవి గతంలో అనుసరించిన విధానాలు, విద్యా విధానాలకు ఫలితంగా కనిపిస్తాయి. అందువల్ల ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలు ఏదో ఒక రూపంలో విద్య పరంగా స్త్రీ, పురుష అసమానతలను ఎదుర్కొంటున్నాయి. స్థూల దేశీయ ఉత్పత్తి (జిడిపి)కి, విద్యా స్థాయికి మధ్య గల గట్టి సంబంధాన్ని గుర్తించిన అన్ని దేశాలూ తమ మానవ వనరులను వీలైనంత ఎక్కువగా ప్రయోజన వంతంగా వినియోగించు కునేందుకు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. విద్య, స్త్రీ- పురుషసమానత్వం గురించి చర్చించేటపుడు జెండర్ ఈక్విటీ, జెండర్ ఈక్వాలిటీ మధ్యగల అర్థవంతమైన తేడాను గుర్తించవలసి ఉంది. జెండర్ ఈక్విటీ సాధనకు మరింత కృషి జరగలవసిఉంది.

### జాతీయ విద్యా విధానం 1986 (1992లో సవరించినది)

చారిత్రకంగా చూసినట్టయితే, స్వాతంత్ర్యానంతరం రూపుదిద్దుకున్న వివిధ విద్యా పథకాలు విద్యలో సమానత్వం ప్రాధాన్యతను నొక్కిచెప్పాయి. ప్రత్యేకించి జాతీయ విద్యా విధానం 1986, 1992లు అసమానతలు తొలగించాలని ప్రత్యేక ప్రస్తావన చేశాయి. మహిళల స్థాయిలో మౌలిక మార్పు తీసుకువచ్చేందుకు విద్యను ఒక సాధనంగా ఉపయోగించాలి. గతంలో ని లోటుపాట్లను సరిదిద్దే విధంగా మహిళలకు ప్రయోజనం కలిగించేందుకు ఈ విధానాలు ఉపకరించ నున్నాయని పేర్కొన్నారు. కొత్త పాఠ్యాంశాలు, పుస్తకాలు, ఉపాధ్యాయులకు శిక్షణ నివ్వడంతో పాటు నిర్ణయాత్మకపాత్రలో ఉన్నవారు, నిర్వాహకులు, విద్యాసంస్థల క్రియాశీల భాగస్వామ్యంతో కొత్త విలువల అభివృద్ధికి వీలు కలుగుతుందని పేర్కొన్నారు. మహిళల్లో నిరక్షరాస్యతను తొలగించడం, ప్రాథమిక విద్యను వారికి అందుబాటులో ఉంచడం, వారు దానిని కొనసాగించేలా చేయడానికి ఎదురౌతున్న ఇబ్బందులను తొలగించడానికి అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలని నిర్ణయించారు. ఇందుకు ప్రత్యేక సేవలు కల్పించాలని, కాలపరిమితితో కూడిన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సంకల్పం చెప్పుకున్నారు. జీవనోపాధి నైపుణ్యాలనిచ్చే కోర్సులు, వృత్తి విద్యా కోర్సుల విషయంలో ఫలానా కోర్సును స్త్రీలు లేదా పురుషులు మాత్రమే చదవాలనే భావజాలాన్ని పక్కనపెట్టి సంప్రదాయేతర ఉపాధి మార్గాలలో మహిళలను ప్రోత్సహించాలని, ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానం విషయంలో అలాగే రాబోయే రోజులలో వచ్చే సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా మహిళలను సన్నద్ధం చేసే వివక్షా రహిత విధానాన్ని ప్రతిపాదించారు. జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా పలు రాష్ట్రాలు, కేంద్రం విద్యా పథకాలను రూపొందించాయి. బేసిక్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం (బిఇపి),ఒబిబి, డిపిఇపి, ఎస్ఎస్ఎ , ఆర్ఎంఎస్ఎ వంటివి వీటిలో కొన్ని. బాల బాలికలకు ఉచిత నిర్బంధ విద్యను అందించే విద్యాహక్కు (ఆర్.టి.ఇ) 2009 చట్టం దేశ ప్రాథమికవిద్యా రంగంలో ఒక మైలు రాయి.

### నూతన విద్యా విధానం 2016 – కొన్ని సవాళ్లు

నూతన విద్యావిధానం 2016కు అందిన కొన్ని వివరాల ప్రకారం, యువత, వయోజనుల అక్షరాస్యత శాతాలలో స్త్రీ పురుష నిష్పత్తి మధ్య వ్యత్యాసం కాస్త ఎక్కువగా ఉండడం ప్రధాన సవాలుగా గుర్తించారు. యువత అక్షరాస్యతలో స్త్రీ, పురుష అక్షరాస్యత మధ్య తేడా మన దేశంలో 8.2 పర్సంటేజ్ పాయింట్లు ఉంది. 15–24 సంవత్సరాల మధ్యగల యువతీ యువకుల జనాభాలో అక్షరాస్యతా శాతం 2011లో వరుసగా 81.8 శాతం, 90 శాతంగా ఉంది. వయోజనులైన వారి విషయంలో స్త్రీ, పురుషుల అక్షరాస్యత శాతాలలో తేడా 19.5 శాతం వరకు ఉంది. దీనిని బట్టి బాలికలు , మహిళల అక్షరాస్యత స్థాయిని గణనీయంగా పెంచేందుకు గట్టి చర్యలు అవసరమని స్పష్టమౌతోంది.

### విద్యలో బాలికల పాత్రను మరింతగా పెంచే కార్యక్రమాలు....

బాలికా విద్యను ప్రోత్సహించి వారికి విద్యావకాశాలను వేగంగా విస్తరింప చేసే ప్రక్రియలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను తీసుకువచ్చింది. అవి, నేషనల్ ప్రోగ్రాం ఫర్ ఎడ్యుకేషన్ ఆఫ్ గరల్స్ ఇన్ ఎలిమెంటరీ లెవల్ (ఎన్‌పిఇజిఇఎల్) మహిళా సమాఖ్య, కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయ (కెజిబివి) పథకాలు. ఇటీవల తాజాగా కేంద్ర ప్రభుత్వం మరో రెండు పథకాలు, సబల, బేటి బచావో బేటి పఢావోలను తీసుకువచ్చింది. **“సబల” పథకం కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమం. 2011 ఏప్రిల్ 1 నుంచి దీనిని మహిళ శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన ఎంపిక చేసిన 200 జిల్లాలలో 11 నుంచి 18 సంవత్సరాల లోపు బాలికలకు దీనిని వర్తింప చేస్తున్నారు.** బేటీ బచావో, బేటీ పఢావో కింద మహిళలకు ప్రత్యేకించిన వివిధ సంక్షేమ పథకాలపై చైతన్యాన్నీ, వాటి సామర్థ్యాన్ని పెంచాలని నిర్ణయించారు. ఈ పథకాన్ని తొలుత 100 కోట్లరూపాయల మూలధన నిధితో ప్రారంభించారు. నానాటికీ పడిపోతున్న బాలికల నిష్పత్తికి సంబంధించిన సమస్యను ఎదుర్కొనేందుకు 2014 అక్టోబర్‌లో ఈ పథకాన్ని ప్రారంభించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలితప్రాంతాలలో బాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న, ఎంపికచేసిన 100

జిల్లాలలో జాతీయస్థాయి ప్రచారం ద్వారా ఈ పథకాన్ని చేపట్టారు. మహిళ, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖల సంయుక్త ఆధ్వర్యంలో దీనిని చేపట్టారు.

**అక్షరాస్యతా రేటు**

ప్రపంచవ్యాప్తంగా వయోజనులైన నిరక్షరాస్యుల సంఖ్య 774 మిలియన్లు అయితే అందులో మూడో వంతు మంది కంటే ఎక్కువ (287 మిలియన్లమంది) భారతదేశంలోనే ఉన్నారు. ప్రపంచంలోని మొత్తం నిరక్షరాస్యులలో మూడింట రెండువంతుల మంది మహిళలు. యాభై శాతం మంది నిరక్షరాస్యులు అసలు విద్యాకార్యక్రమాలలో తమ పేరు ఎన్నడూ నమోదు చేసుకోని వారుకాగా మరో యాభై శాతం మంది ఆలస్యంగా చేరినవారు లేదా త్వరగానే బడి మానేసిన వారుగా ఉన్నారు. దేశంలో స్త్రీ, పురుషుల అక్షరాస్యత గడచిన దశాబ్దాలలో గణనీయంగా పెరిగింది. 1911 నుంచి 2011 మధ్య వంద సంవత్సరాల కాలంలోని గణాంకాలను పరిశీలించి చూసినట్టయితే, 1911లో 10.1గా ఉన్న అక్షరాస్యతా శాతం 2011 నాటికి 65.5 శాతానికి పెరిగింది. అంటే 71.5 శాతం పాయింట్ల పెరుగుదల సాధించినట్టు. స్త్రీ, పురుష అక్షరాస్యత మధ్యగల తేడా విషయానికి వస్తే 1911లో ఇది 9.5 శాతం పాయింట్లు ఉండగా, 2011లో అది 16.5 శాతానికి చేరింది. వివిధ సామాజిక వర్గాల వారీగా గణాంకాలను జాతీయ మహిళా అక్షరాస్యత 65.5 శాతంతో పోల్చి చూసినపుడు షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల మహిళల్లో అక్షరాస్యతా శాతం వరుసగా 56.5, 49.4 శాతం ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం, దేశంలో 94 శాతం అక్షరాస్యత రేటుతో కేరళ అగ్రభాగాన ఉంది . ఇందులో పురుషుల అక్షరాస్యత 96.1 శాతం కాగా మహిళల అక్షరాస్యత శాతం 92.1. దీని తర్వాతి స్థానంలో లక్షద్వీప్, మిజోరం, గోవా, త్రిపుర ఉన్నాయి. అక్షరాస్యతకు సంబంధించి అగ్రభాగాన ఉన్న పదింటిలో ఆరు కేంద్ర పాలిత ప్రాంతాలు, నాలుగు రాష్ట్రాలు (కేరళ, మిజోరం, గోవా, త్రిపుర) ఉన్నాయి. మహిళల అక్షరాస్యతా శాతాలలో ఇవే నాలుగు రాష్ట్రాలు అగ్రభాగాన ఉన్నాయి. మరోవైపు మహిళా అక్షరాస్యతా రేటు తక్కువగా ఉన్న రాష్ట్రం బీహార్. బీహార్‌లో మహిళల అక్షరాస్యతా శాతం 51.5 శాతం. దీని తర్వాతి స్థానంలో రాజస్థాన్, జార్ఖండ్, జమ్మూకశ్మీర్ ఉన్నాయి. మహిళ అక్షరాస్యతా శాతం తక్కువగా ఉన్న పది రాష్ట్రాలలో షెడ్యూలు కులాల వారు అధికంగా ఉన్న బీహార్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లు, షెడ్యూలు తెగలవారు అధికంగా ఉన్న మధ్యప్రదేశ్, ఒడిశా, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలు అలాగే ముస్లింలు అధికంగా ఉన్న జమ్ముకశ్మీర్ ఉన్నాయి. అయితే కొన్ని సానుకూల అంశాలూ కనిపిస్తున్నాయి. గత దశాబ్దంలో ఈ రాష్ట్రాలు చెప్పుకోదగిన ప్రగతి సాధించాయి. (చాలావరకు రెండంకెల ప్రగతి). మరొక ముఖ్యమైన విషయం, గత దశాబ్దంలో భారతదేశంలో 217 మిలియన్ల మంది అక్షరాస్యులయ్యారు. ఇందులో పురుషులు 107 మిలియన్లు కాగా, మహిళలు 110 మిలియన్లు.

**స్త్రీ, పురుష నిష్పత్తి......**

పాఠశాలలో ఎక్కువమంది బాలికలు ఉండాలంటే జనాభాలో బాలికలసంఖ్య ఎక్కువ ఉండడం ఒక ముఖ్యమైన సూచికగా చెప్పుకోవచ్చు. మొత్తం స్త్రీ, పురుష నిష్పత్తి తక్కువగల దేశాల జాబితాలో చివరి 20 దేశాలలో మనదేశం ఉంది. భారతదేశ స్త్రీ, పురుష నిష్పత్తి 1901లో 972 ఉండగా, 1951కి అది 941కి, 2011కు 940కి తగ్గింది. అయితే 2001 స్థాయి (933) కంటే కాస్త పెరిగింది. బాధాకరమైన అంశం ఏమంటే 2011లో 0-6 సంవత్సరాల మధ్య వయసుగల వారిలో స్త్రీపురుష నిష్పత్తి తక్కువగా 914 నమోదైంది. అంటే రాగలసంవత్సరాలలో పాఠశాలల్లో బాలురకంటే బాలికలు తక్కువగా ఉంటారని ఇది సూచిస్తున్నది. స్త్రీ, పురుష నిష్పత్తికి సంబంధించి 0-6 సంవత్సరాల వయసుగల వారి విషయంలో ఈశాన్య రాష్ట్రాలు మిజోరం 971, మేఘాలయ 970లతో ముందున్నాయి. మరోవైపు ప్రగతిదాయక రాష్ట్రాలుగా చెప్పుకునే రెండు రాష్ట్రాలలో ఈ నిష్పత్తి తక్కువగా ఉంది. హర్యానాలో ఈ నిష్పత్తి 830 కాగా , పంజాబ్‌లో ఇది 846.

**పాఠశాల విద్యకు దూరంగా బాలికలు...**

మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఇటీవల నిర్వహించిన అధ్యయనం ప్రకారం, మొత్తం జనాభాలో మూడు శాతం మంది అంటే 6.01 మిలియన్లమంది పిల్లలు పాఠశాల విద్యకుదూరంగా ఉన్నారని తేలింది. 2006లో ఇది 7 శాతం ఉండగా, 2009లో ఇది 4.2 శాతానికి తగ్గినట్లు ఇలాంటి సర్వేనే తెలిపింది. ఇక పాఠశాల విద్యకు దూరంగా ఉన్న వారిలో బాలుర (2.77శాతం)కంటే ఎక్కువ మంది బాలికలు (3.23 శాతం) పాఠశాల విద్యకు దూరంగా ఉన్నారని తేలింది. రాజస్థాన్‌లో గరిష్ఠంగా 7.5 శాతం మంది, ఉత్తరాఖండ్‌లో 5.2 శాతం మంది, ఉత్తర ప్రదేశ్‌లో 4.6 శాతం మంది బాలికలు పాఠశాల విద్యకు దూరంగా ఉన్నారు. మరోవైపు కేరళ, మిజోరంలలో పాఠశాలవిద్యకు దూరంగా ఉన్న వారిలో బాలుర శాతంకంటె బాలికల శాతం తక్కువే. ఇంటిపని, ఇంటివద్ద తమ్ముళ్ళను చెల్లెళ్లను చూసుకోవాల్సి రావడం వంటి వాటివల్ల ఎక్కువమంది బాలికలు పాఠశాల విద్యకు దూరమౌతున్నారని ఈ నివేదిక పేర్కొంది. **పాఠశాల విద్యకు దూరమౌతున్న బాలికల విషయంలో గ్రామీణ (3.36 శాతం), పట్టణ (2.86శాతం) ప్రాంతాల మధ్య పెద్దగా తేడా ఏమీ లేదు.**

**పాఠశాలలోని బాలికల శాతం...**

పలు జాతీయస్థాయి కార్యక్రమాల అమలు ఫలితంగా అన్ని స్థాయిలలో బాలికల సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రత్యేకించి సర్వశిక్షా అభియాన్ (ఎస్ఎస్ఎ) కింద 2005-06లో ప్రాథమికోన్నత పాఠశాల స్థాయిలో బాలికల శాతం 45.8 శాతం నుంచి 48.2 శాతానికి పెరిగింది.

యుడిఐఎస్ఇ 2014-15 సమాచారం ప్రకారం, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చేరే

బాలికల సంఖ్యలో తేడా గణనీయంగా ఉంది. ఇది అన్ని స్థాయిలలో (ప్రాథమిక, ప్రాథమికోన్నత, మాధ్యమిక, మాధ్యమికోన్నత ) కనిపిస్తోంది. అయితే ఉన్నత విద్యా స్థాయికి వెళ్లినపుడు ఈ తేడా తగ్గుతోంది. ప్రత్యేకించి గమనించాల్సిన విషయం ఏమంటే గత దశాబ్దకాలంలో పై తరగతులలో బాలికల సంఖ్య పెరుగుతూ వస్తోంది. ఉదాహరణకు 8వ తరగతి స్థాయిలో బాలికల శాతం 2005-06లో 45 శాతం నుంచి 2013-14 సంవత్సరంలో 49 శాతానికి చేరింది. గత దశాబ్ద కాలంలో చేపట్టిన వివిధ విద్యా పథకాలవల్లనే బాలికల విద్యా శాతం పెరిగిందని చెప్పుకోవచ్చు.

## మధ్యలోనే బడి మానేస్తున్న వారు..

పాఠశాలల్లో చదువుకునే బాలికల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు ప్రభుత్వం ఎన్ని పథకాలు, చర్యలు చేపడుతున్నప్పటికీ మధ్యలోనే బడి మానేస్తున్న వారిసంఖ్య ఆందోళన కలిగిస్తోంది. పాఠశాలకు వెళ్లకుండా ఉన్న బాల బాలికలకు సంబంధించి 2014 నాటి మానవ వనరుల అభివృద్ధి విభాగం వెలువరించిన నివేదిక ప్రకారం, పాఠశాల విద్యకు వెలుపల ఉన్న మొత్తం పిల్లలలో 36.5 శాతం మంది బాలురు, 37.5 శాతం మంది బాలికలు మధ్యలో బడి మానేసిన వారే. బాలికలు మధ్యలోనే బడి మానేయడానికి గల కారణాలలోని ఐదు ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.

1. పేదరికం, ఆర్థిక కారణాలు (23.9 శాతం)
2. చదువుపట్ల ఆసక్తి లేకపోవడం(17.5 శాతం)
3. ఇంటి జరుగుబాటుకు రాబడి సమకూర్చాల్సి న పరిస్థితి 11.6 శాతం)
4. ఏదైనా వైకల్యం లేదా ఆరోగ్య సమస్యలుండడం (10.8 శాతం)
5. ఇంటి పనిలో సాయపడాల్సి రావడం (8.7శాతం)

జిల్లా స్థాయి పాఠశాల విద్య సమాచార విధానం (యుడిఐఎస్ఇ) 2014-15 సమాచారం ఆధారంగా వార్షిక సగటు డ్రాపౌట్ రేటును గమనించినపుడు అన్ని స్థాయిలలో కూడా బాల, బాలికల బడి మానివేస్తున్న (డ్రాపౌట్) రేటులో పెద్ద తేడా ఏమీ లేదు. అయితే మొత్తంమీద మధ్యలోనే బడిమానేస్తున్న బాల బాలికల రేటు ప్రాథమికోన్నత పాఠశాల స్థాయిలో ఎక్కువగా (బాలురు 3.1 శాతం, బాలికలు 4.5 శాతం) ఉంది. పిల్లలు మధ్యలోనే బడి మానేయకుండా చూడడానికి ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన సమయం ఇది. ఈ దశలోనే పాఠశాల కోసం దూర ప్రాంతానికి వెళ్లాల్సి రావడం, బాలికలలో శారీరక మార్పులు వంటివి ఉంటాయి. అలాగే పాఠశాల విద్యా సదుపాయాలు సామాజికంగా అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది.

ప్రభుత్వం పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలి. దీనివల్ల బాలికలలో (బాలురైనా) తగిన సదుపాయాలు లేక బడిమానేసే వారి సంఖ్య తగ్గించడానికి వీలు కలుగుతుంది. ఇందుకు సంబంధించి విద్యా హక్కు చట్టం అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ఉండాల్సిన కనీస మౌలిక సదుపాయాలను నిర్దేశించింది. దీనిప్రకారం, పాఠశాలల్లో మంచినీటి సదుపాయం, బాల బాలికలకు విడి విడిగా మరుగుదొడ్లు, తరగతి గదులు, పిల్లల సంఖ్యకు తగినట్టుగా ఉపాధ్యాయులు, ఆటస్థలం, గ్రంథాలయం, ర్యాంప్ వంటి మౌలిక సదుపాయాలు ఉండాలి. బాలికా విద్యకు అవసరమైన మరో ముఖ్యమైన అంశం తగినంతమంది ఉపాధ్యాయినులు అందు బాటులో ఉండడం. 2014-15 యుడిఐఎస్ఇ సమాచారం ప్రకారం, పాఠశాల విద్యా వ్యవస్థలో 46.7 శాతం మహిళా టీచర్లు అందుబాటులో ఉన్నట్టు తేలింది. దీనిని బట్టి పాఠశాల విద్యా వ్యవస్థలో మహిళా టీచర్ల నియామకం ముఖ్యమని తేలుతోంది. గడచిన కొన్ని సంవత్సరాలలో మహిళా అధ్యాపకులున్న ప్రాథమిక పాఠశాలల సంఖ్య పెరుగుతూ వస్తోంది.

## హాజరుకు సంబంధించిన గణాంకాలు...

పిల్లల హాజరుకు సంబంధించి 2014 నాటి 71వ యూనిట్ రౌండ్ గణాంకాలు పలు అంశాలను వెల్లడిస్తున్నాయి. చాలా అంశాలలో బాలుర పరిస్థితి కంటే బాలికల పరిస్థితి మెరుగ్గాలేదు. అలాగే వారు ఏ సామాజిక వర్గానికి చెందిన వారైనా, ఏ ప్రాంతంలో నివశించే వారైనా, హాజరుపై పేదరిక ప్రభావాన్ని గమనించవచ్చు.

## పాఠశాల విద్య పూర్తి చేయడంలో అసమానతలు..

జాతీయ నమూనా 64వ సర్వే 2007 (ఎన్ఎస్ఎస్), 71వ రౌండ్ యూనిట్ స్థాయి సమాచారం 2014 ఆధారంగా రూపొందించిన పట్టిక ప్రకారం కొన్ని ముఖ్యమైన అంశాలను గమనించవచ్చు. 2007, 2014 జనాభాలో 12 -25 సంవత్సరాల మధ్య వయస్కులలో పాఠశాల విద్యను పూర్తి చేసిన వారి వివరాలను వివిధ ఆదాయ కేటగిరీలు, స్త్రీ, పురుషుల కేటగిరీలలో రూపొందించడం జరిగింది. ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యను పూర్తి చేసిన వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ విషయంలో బాలికల ప్రగతి మెరుగుగా ఉంది. 2007-2014 సంవత్సరాల మధ్య ప్రాథమిక విద్యను పూర్తి చేయడంలో స్త్రీ, పురుషుల మధ్య మొత్తం వ్యత్యాసం పదిశాతం పాయింట్లనుంచి ఐదు శాతం పాయింట్లకు తగ్గింది. ఈ తగ్గుదల అన్ని ఆదాయశ్రేణులలోనూ కనిపిస్తోంది. అయితే ప్రాథమిక విద్యను పూర్తిచేసే స్థాయిలో వివిధ ఆదాయాల మధ్య వ్యత్యాసం ( క్యు-5, క్యు-1) స్పష్టంగా కనిపిస్తోంది. పాఠశాల విద్య పూర్తి చేయడంలో ఉన్నతాదాయ వర్గాలతో, పేద వర్గాలను పోల్చి చూసినపుడు తేడా మహిళలలో ఎక్కువగా ఉంది. ప్రాథమికవిద్యను పూర్తి చేయడంలో వివిధ ఆదాయ వర్గాల పురుషులలో తేడా 2014లో 18 పాయింట్లు ఉండగా ఇది, మహిళలల్లో 24 పాయింట్లు ఉంది.

### పదోతరగతి ఉత్తీర్ణతా శాతంలో అసమానతలు...

అసమానతలు ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యను పూర్తిచేయడానికి మాత్రమే పరిమితం కాక, మాధ్యమిక విద్యాస్థాయికి కూడా విస్తరించాయి. పదోతరగతి ఉత్తీర్ణతా శాతం విషయంలో వివిధ రాష్ట్రాల మధ్య స్త్రీ,పురుష వ్యత్యాసం ప్రముఖంగా కనిపిస్తోంది. అస్సాంలో పదో తరగతి బోర్డు పరీక్షలకు హాజరైన వారి ఉత్తీర్ణతా శాతంలో గరిష్ఠ స్థాయిలో స్త్రీ, పురుష వ్యత్యాసం కనిపిస్తోంది. అభివృద్ధిలో వెనుకబాటు లక్షణాలు కలిగిన రాష్ట్రాలలో బాలికల ఉత్తీర్ణతా శాతం తక్కువగా ఉండడాన్ని గమనించవచ్చు. ఇక అకడమిక్ అచీవ్‌మెంట్ విషయంలో ప్రోత్సాహకర ఫలితాలు కనిపిస్తున్నాయి. పదో తరగతి విద్యార్థులకు సంబంధించి ఎన్.సి.ఇ.ఆర్.టి నిర్వహించిన సర్వేలో బాలురతో పోలిస్తే బాలికల లెర్నింగ్ అచీవ్‌మెంట్ బాగానే ఉందని తేల్చి చెప్పింది.

### ముగింపు, సూచనలు...

భారతదేశంలో పాఠశాల విద్యకు సంబంధించిన వివిధ అంశాలను ఈ వ్యాసంలో చర్చించడం జరిగింది. అలాగే బాల బాలికల విద్యకు సంబంధించిన వివిధ కీలక అంశాలను ఇందులో చర్చకు వచ్చాయి. ముందే చర్చించినట్టు గడచిన రెండు దశాబ్దాలలో దేశం ప్రాథమిక విద్యా సూచికలను మెరుగుపరుచు కోవడంలో గణనీయమైన ప్రగతిని సాధించింది. విద్య నేర్చుకుంటున్న సగటు జనాభా సంఖ్య పెరుగుతోంది. ప్రాథమిక విద్యా స్థాయి నుంచి డిమాండ్ క్రమంగా మాధ్యమిక విద్యాస్థాయికి మారుతోంది. అయితే సమాన విద్యావకాశాల లక్ష్యాన్ని సాధించడానికి మనముందు కొన్ని సవాళ్లు మిగిలే ఉన్నాయి. ప్రాథమిక విద్యాస్థాయిలో సార్వత్రిక స్థూల ప్రవేశ రేటు విషయంలో గమనించాల్సిన అంశాలు కూడా కొన్ని ఉన్నాయి.

1. ప్రాథమిక విద్యలో చేరే వారి రేటులో పెరుగుదల ఉన్నప్పటికీ , వారి సగటు వయసును దృష్టిలో ఉంచుకుని చూసినపుడు బాలికలు వాస్తవంగా వారి వయసుకు తగ్గట్టు చేరాల్సిన తరగతిలో కాక కింది తరగతులలో చేరుతున్నారు.
2. ప్రాథమిక విద్యను పూర్తి చేసిన వారు కూడా వారు పూర్తి చేయాల్సిన నిర్ణీత కాలానికి మించిన సమయం తీసుకున్న సందర్భాలుంటున్నాయి.
3. ప్రాథమిక పాఠశాల తరగతి గదిలో బాలికలలో ఎక్కువమంది తక్కువ వయసు కల వారు కానీ లేదా ఎక్కువ వయసు గల వారు కానీ ఉంటున్నారు. ఆలస్యంగా పాఠశాలలో చేరడం లేదా, ముందుగా చేరడం లేదంటే చదివిన తరగతినే మరలా చదవడం వంటివి ఇందుకు కారణాలు. ఇది బోధనకు సవాలుగా ఉంటుంది.
4. ప్రాథమిక పాఠశాలల్లో చేరే వారి సంఖ్య పెరుగుతుండడం సంతోషించదగిన అంశమే అయినా ప్రాథమిక విద్యను పూర్తి చేయడంలో అసమానతలు ఆందోళన కలిగిస్తున్నాయి.

ప్రాథమిక విద్యారంగానికి సంబంధించిన ఈ అంశాలు మాధ్యమిక విద్యలో ప్రవేశించే వారికి సంబంధించిన వివిధ అంశాలు తెలుసుకోవడానికి ఉపకరిస్తాయి.

ఈ వ్యాసంలో ప్రస్తావించిన అంశాలను గమనించినట్టయితే, విద్యార్థుల నికర హాజరు నిష్పత్తిలో తేడా ఎక్కువగా ఉంది. బాలురతో పోలిస్తే బాలికల నికర హాజరు నిష్పత్తి తక్కువగా ఉంది. సమాజంలోని అణగారిన వర్గాల విషయంలో ఇది ఇంకా తక్కువగా ఉంది. కులం, ఆర్థిక స్థాయిల ప్రభావం ఈ అసమానతలపై కనిపిస్తోంది. వివిధ స్థాయిలలో విద్య పూర్తిచేయడంలో అసమానతలు ఎన్నోఏళ్లుగా ఉన్నాయి. బాలురతో పోలిస్తే బాలికలు ఈ అసమానతను ఎదుర్కోవడం కొనసాగుతోంది. చదువుకునే వయసులో బాలికలను ఇంటి పనికి పరిమితం చేయడం, చిన్న వయసులోనే వారికి వివాహాలు బాలికా విద్యకు సవాళ్లుగా మారుతున్నాయి. కె.జి.బి.వి., ఎన్ఇజిఇఎల్ వంటి విజయవంతమైన పథకాలు ఉన్నప్పటికీ అవి కొద్దిగానే అందుబాటులో ఉన్నాయి.

బాలికలు పెద్ద ఎత్తున విద్యను అభ్యసించేలా చేయడానికి విద్యను అందించే వ్యవస్థలు తగిన రీతిలో స్పందించాల్సి ఉంది. బాలికా విద్యకు సవాలుగా నిలిచిన అంశాలకు తగిన రీతిలో స్పందించి వారికగల అడ్డంకులను తొలగించాలి. పాఠశాలలో చేరిన బాలిక చదువు పూర్తిచేసే విధంగా తగిన చర్యలు చేపట్టాలి. సమాన అవకాశాలను విస్తరింపచేసేందుకు గట్టి ప్రయత్నాలు చేపట్టినప్పుడు మాత్రమే మహిళా సాధికారత పెంపుదలలో విద్యారంగం పాత్ర సాకారమౌతుంది.

సమాజంలో మహిళల స్థాయిని పెంచడానికి, స్త్రీ-పురుష అసమానతలు తొలగించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు సంబంధించి ప్రత్యేక పథకాలు, కార్యక్రమాలు ప్రారంభించాయి. ఇలాంటి వాటిలో ఒక ఆసక్తికరమైన పథకం, ఒడిషా బాలికా ప్రోత్సాహక పథకం (2013-2016). ఈ పథకం అమలు చేసిన రెండేళ్లలోనే మాధ్యమిక పాఠశాల స్థాయిలో బాలికల హాజరు శాతం 75 శాతం నుంచి 84 శాతానికి పెరిగింది. ఈ పథకం ప్రధాన ఉద్దేశం బాలికల హాజరు శాతాన్ని విద్యాస్థాయిని పెంచడం.

విద్యా విస్తరణలో ముందుగా సంపన్న వర్గాలు లబ్ధిపొందుతాయి. అందువల్ల పేదలకు ఉద్దేశించిన మరిన్ని విధానాలు అవసరం. అలాగే స్త్రీ, పురుష వ్యత్యాసం మరింత తగ్గించేందుకు మరిన్ని చర్యలు తీసుకోవలసి ఉంది.

> **"ఒక పురుషుడిని విద్యాధికుడిని చేస్తే, ఒక వ్యక్తిని విద్యాధికుడిని చేసినట్టు, అదే ఒక మహిళను విద్యాధికురాలిని చేస్తే మీరు మొత్తం సమాజానికే విద్యనందించినట్టు"**
>
> **- మహాత్మా గాంధీ**

■

## తల్లిపాల ప్రోత్సాహకానికి "అమ్మల సమగ్ర ప్రేమ" పథకం

తల్లులకు, కాబోయే తల్లులకూ తల్లిపాల ప్రాధాన్యంపై మరింత అవగాహన పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం "అమ్మల సమగ్ర ప్రేమ" అనే నే కార్యక్రమాన్ని ప్రారంభించింది. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి కనీసం ఆరు నెలల వయసు వచ్చేంత వరకూ కేవలం తల్లి పాలే బిడ్డకు పట్టాలనీ, తల్లిపాలు శిశువుకు సమగ్ర ఆహారమనీ, ఆ బిడ్డకు పాలు ఎలా పట్టాలి, పాలు పట్టడంలో ఆరోగ్యకరమైన పద్ధతులు వంటి విషయాలపై నవతరం తల్లులకు సమగ్ర అవగాహన కల్పిస్తారు. గ్రామస్థాయిలో ఉన్న "ఆశా" కార్యకర్తలద్వారా ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారు.

## ఇందిరగాంధీ మాతృత్వ సహయోగ యోజన

కేంద్ర మహిళ, శిశు వికాస మంత్రిత్వ శాఖ ఈ పథకాన్ని అమలు చేస్తున్నది. ఈ పథకం క్రంద 19 సంవత్సరాల కన్నా ఎక్కువ వయసు ఉండి, బిడ్డకు పాలిస్తున్న తల్లులకు, రెండు ప్రసవాలవరకూ అదనపు పోషకాహారనిమిత్తం, రెండు వాయిదాలలో మొత్తం రూ. 6,000/- లను సహాయంగా అందిస్తారు. ముఖ్యంగా ఏరోజుకారోజు పని చేసుకుంటేగానీ పొట్టగడవని స్థితిలో ఉన్న పేద మహిళలకు ప్రసవసమయంలో శారీరక కష్టం చేయలేరు కనుక ఈ మొత్తం అదనపు సహాయంగా ఎంతో ఉపయోగపడుతుంది. మహిళ గర్భందాల్చిన మూడవనెల నుండి, బిడ్డకు ఆరవనెల వచ్చేలోపు ఈ మొత్తాన్ని విడతలుగా తల్లి బ్యాంకు లేదా పోస్టాఫీసు ఖాతాలో జమచేస్తారు. ఇందుకోసం, ప్రభుత్వం 2013-16 సంవత్సరాల కాలానికి రూ. 808/- కోట్లను పథకం అమలులో ఉన్న 53 జిల్లాలకు విడుదలచేసింది.

## స్త్రీలకు సమాన అవకాశాలు-వేతనాలు

మహిళా కార్మికులకు పురుషులతో సమానంగా వేతనాలు, పని పరిస్థితులను కల్పించేందుకు ప్రభుత్వం సమానవేతన చట్టం, 1976 ను సవరించింది. ఈ సవరణ ప్రకారం, ఇకపై స్త్రీలపై ఎలాంటి వివక్షా తగదు. నియామకాలు, వేతనాలలో కూడ సమానావకాశాలు లభిస్తాయి. అదే విధంగా పనిచేసే మహిళలపై పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధానికి THE SEXUAL HARASSMENT OF WOMEN AT WORKPLACE (PREVENTION, PROHIBITION AND REDRESSAL) ACT, 2013ను కూడ అమలులోకి తెచ్చారు. వీరికి తగిన భద్రత, సౌకర్యాలతో WORKING WOMEN'S HOSTELS ను కూడ ప్రారంభిస్తున్నారు. ఆదేవిధంగా పనిచేస్తున్న తల్లులకు తమ బిడ్డలకోసం "రాజీవ్ గాంధీ జాతీయ క్రెష్" పథకం అమలులో ఉన్నది. వీటితోపాటు, ఇటీవలే, మెటర్నిటీ సెలవును కనీసం 26 వారాలకు పెంచారు. ■

## గమనిక

**వ్యాసకర్తలకు సూచన** యోజన మాసపత్రికకు వ్యాసాలు పంపేవారు తమ వ్యాసం సాఫ్ట్ కాపీని పేజిమేకర్ 6.5 లేదా 7 మరియు "అను" 7 ఫాంట్లోనూ, వర్డ్‌లోనూ పంపాలి. వ్రాతప్రతిని కూడ హామీ పత్రంతో కలిపి పోస్టుద్వారా పంపాలి. హామీ పత్రంలో ఇది తమ స్వంత రచన అనీ, దేనికీ అనువాదం, అనుసరణ కాదనీ, మరే పత్రికకూ పంపలేదనీ, ఇంతకుముందు పుస్తకంగా ముద్రించలేదని పేర్కొనాలి. వ్యాసాలను పేజిమేకర్, వర్డ్ ఫార్మెట్లలో యూనికోడ్‌లో టైప్ చేసి పంపాలి. రచనలు 15వ తేది లోపు మాకు చేరాలి. ప్రచురణకు నోచుకోని రచనలు తిరిగి పంపబడవు. దీనపై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకూ చోటులేదు. గమనించగలరు.

***సీనియర్ ఎడిటర్,***

యోజన తెలుగు మాసపత్రిక,205, రెండవ అంతస్థు, సి.జి.ఓ. టవర్స్,
కవాడిగూడ, హైదరాబాద్ – 500 080.
E-mail: yojana_telugu@yahoo.co.in - yojana.telugu@nic.in

# మహిళా సాధికారత - సామాజిక దృక్పథం



**స్వయం సహాయక సంఘాల మహిళలకు వృద్ధాప్యంలో ఓ ఆసరాగా అభయహస్తం పథకం ప్రారంభమైంది. 60 సం॥లు దాటిన తర్వాత స్వయం సహాయక సంఘాల మహిళలకు నెలకు కనీసం 500 ల రూపాయలు, గరిష్టంగా 2200 రూపాయలు పెన్షన్‌గా అందించే కార్యక్రమం ఇది. రాష్ట్ర ప్రభుత్వం, భారత జీవిత బీమా సంస్థతో కలిసి నిశ్చయ్ పథకాన్ని అమలు చేస్తోంది. గ్రామీణ మహిళలు స్వయం పరిక్ష కిట్ల ద్వారా గర్భనిర్ధారణ చేసుకునేందుకు ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారు. దీన్ని జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ ద్వారా అమలు చేస్తున్నారు.**

భారతదేశం అనేక సంస్కృతులూ, సాంప్రదాయాలు, భౌగోళిక స్వరూపాలు కలిగిన దేశం. అంతేకాదు, మన పురాణాలు మహిళలను ఎంతో ఉన్నత స్థానం కల్పించాయి. ఋగ్వేద కాలంలో మహిళలకు ప్రముఖ స్థానం ఉండేది. మహిళలు బాగా చదువుకొన్నారు. 500 BC వేదకాలపు సమాజంలో భారతీయ మహిళలకు మగవారితో సమానమైన హక్కులు, సముచిత స్థానం ఉండేది. కానీ కాలక్రమేణా ఈ గౌరవాదరణలు తగ్గిపోవడం, స్త్రీ అంటే చులకనభావం, సమాజంలో మహిళల స్థానం పురుషుల కంటే తక్కువ అనే అభిప్రాయం పెరిగిపోయుంది. మన సామాజిక నిర్మాణం, సాంప్రదాయాలు, కట్టుబాట్లు, ఆంక్షలు మహిళల ఆత్మగౌరవాన్ని, ఆత్మస్థైర్యాన్ని దారుణంగా దెబ్బతీయడమే కాకుండా మహిళల్ని అణగదొక్కే సామాజిక దురాచారాలు, కట్టుబాట్లు, మూఢనమ్మకాలు తలెత్తడానికి కారణమయ్యాయి. 19, 20వ శతాబ్దాల్లో సాంఘిక పునరుజ్జీవనోద్యమం జరిగిన తర్వాత దేశవ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం రేకెత్తి వీటిలో అనేక దురాచారాలు అంతమయ్యాయి.

భారతీయ మహిళలు ఇప్పుడు విద్య, సామాజిక పరంగా, ఆర్థికంగా, రాజకీయంగా, ప్రసారమాధ్యమాలు కళా సాంస్కృతిక, సేవావిభాగాలలోను, విజ్ఞానశాస్త్ర, సాంకేతిక విషయాలు మొదలగు వాటి కార్యకలాపాలన్నింటిలోను పాల్గొంటున్నారు. మహిళల కోసం పలు రాజ్యాంగ, న్యాయపరమైన చర్యలు తీసుకున్నారు. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. సమాజంలో మహిళల స్థితి గతులు మెరుగుపడనిదే అభివృద్ధి సాధ్యం కాదని గ్రహించిన ప్రభుత్వం కూడా మహిళా సంక్షేమానికి పలు చర్యలు తీసుకోవడం ప్రారంభించింది. భారత ప్రభుత్వం మహిళా సాధికారత గురించి ఎన్నో పథకాలు ప్రవేశపెడుతూ వస్తోంది. అయిదో ప్రణాళికా కాలం నుంచీ (1974-78) ప్రభుత్వం, విధానకర్తలు, మహిళల సంక్షేమం, అభివృద్ధి, సాధికారతల దిశగా దృష్టి మళ్లించారు. వివాహితులైన మహిళలకు కూడా తండ్రి ఆస్తిలోవాటా కల్పించే చట్టం 80వదశకంలోనే వచ్చింది. రాజకీయంగా కూడా మహిళలకు సాధికారత కల్పించేందుకు మహిళా రిజర్వేషన్ల బిల్లు తయారుచేశారు.

భారతీయ మహిళలందరికీ సమానత్వం (నిబంధన14), వివక్షలేకుండుట (నిబంధన15(1)), సమానావకాశాలు కల్పించడం (నిబంధన 16), సమాన పనికి

**డా. బి. శ్రీనివాస్,** అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్టుమెంటు అఫ్ సోషియాలజీ,
డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్. E-mail: srinivasbsocio@gmail.com

సమాన వేతనం (నిబంధన 39 (డి)), వీటితో పాటు స్త్రీలకు పిల్లలకు అనుకూలంగా ప్రత్యేక నిబంధనలను అనుమతించడం (నిబంధన 15 (3)), మహిళల గౌరవానికి భంగం కల్గించే ఆచారాలను లేకుండా చేయడం (నిబంధన 51(ఎ) (ఇ), అంతేగాక మహిళలు చేసేపనులలో న్యాయపరమైన, మానవోచిత పరిస్థితులలో రక్షణ కల్పించడం, ప్రసూతి సమయంలోఉపశమనానికి (నిబంధన,42) మహిళా రిజర్వేషన్ 73వ రాజ్యంగా సవరణ ప్రకారం సదుపాయాలను అనుమతించడం వంటి హామీలను భారతరాజ్యాంగం కల్పించింది.

## మహిళా సాధికారత పథకాలు

### అభయహస్తం

స్వయం సహాయక సంఘాల మహిళలకు వృద్ధాప్యంలో ఓ ఆసరాగ అభయహస్తం పథకం ప్రారంభమైంది. అరవై సంవత్సరాలు దాటిన తర్వాత స్వయం సహాయక సంఘాల మహిళలకు కనీసం 500 రూపాయలు, గరిష్టంగా 2200 రూపాయలు ప్రతి నెల పెన్షన్ గా అందించే కార్యక్రమం ఇది. రాష్ట్ర ప్రభుత్వం, భారత జీవిత బీమా సంస్థతో కలిసి ఈ పథకాన్ని అమలు చేస్తోంది.

### గృహహింస నిరోధక చట్టం 2005

కుటుంబాల్లో జరిగే హింసని నేరంగా గుర్తించాలని, దాని కోసం ఒక చట్టం చేయ్యాలని మహిళా సంఘాలు ఎప్పటి నుండో కోరుతున్నాయి. దేశవ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలు నడిచాయి. వీటి ఫలితంగానే ప్రభుత్వం మొట్ట మొదటిసారి గృహహింసని నేరంగా గుర్తించి, గృహహింస నిరోధక చట్టం 2005 ను తీసుకోచ్చింది. జమ్ము కాశ్మీర్ తప్ప మిగిలిన దేశమంతా ఈ చట్టం అమలులో కొచ్చింది. గృహహింస నేదుర్కొనే స్త్రీలందరూ ఈ చట్టం పరిధిలోకి వస్తారు. ఇది ఒక సివిల్ చట్టం. నేరం చేసిన వాళ్ళను దండించడం కాకుండా బాధితులకు ( స్త్రీలకు) ఉపశమనం కల్పించే దిశగా ఈ చట్టం ఏర్పడింది.

### జన శిక్షణ సంస్థాన్:

ప్రస్తుతం జన శిక్షణ సంస్థాన్గా పిలవబడుతున్న ఈ పథకం, శ్రామిక విద్యా పీఠ్ పేరుతో 1967 లో మొదలయింది. ఇది కేంద్ర ప్రభుత్వ పథకం. మొదట ముంబాయిలో ప్రారంభమయి, ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 90 కేంద్రాలు పని చేస్తున్నాయి. ఇది వినూత్నమైన పథకంగా పిలవబడి వయోజనులకు నాన్ ఫార్మల్ విద్య మరియు శిక్షణనిస్తుంధి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని స్త్రీలకు సంఘటిత, అసంఘటిత రంగాల్లో వున్న వారికి నైపుణ్యాలను పెంచుకునేలా శిక్షణ నివ్వడం, వివిధ వృత్తి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం.

### సబల పథకం

సబల అనేది భారత ప్రభుత్వ పథకం. ఈ పథకాన్ని డిసెంబర్ 14, 2010లో ప్రారంభించారు . భారత దేశంలో మొత్తం 200 జిల్లాలలో మన తెలుగు రాష్ట్రాలలో, మహబూబ్ నగర్, అనంతపూర్, విశాఖపట్నం, చిత్తూరు, పశ్చిమ గోదావరి, హైదరాబాదు జిల్లాల్లో సబల పథకం అమలవుతోంది. ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం కౌమార దశలో వుండే బాలికల సర్వ సమృద్ధి సాధికారత, వారి పోషకాహారం, ఆరోగ్యహోదాను పెంచడం, బాలికలలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు పరిశుభ్రత, పోషకాహారం, పునరుత్పత్తి అంశాలు, లైంగిక పరమైన అనారోగ్య సమస్యలు, కుటుంబం, పెళ్లి, పిల్లలు, మొదలైన అంశాల పట్ల సక్రమ అవగహన కల్పించడం, 11 నుండి 18 సంవత్సరాల వయస్సులో వున్న ఆడపిల్లలందరూ ఈ పథకం కింద లబ్ధిదారులే. దేశం మొత్తం మీద 200 జిల్లాలలో ఈ పథకం లబ్దిదారులకు అందుబాటులో వుంది.

### స్వాధార్, తాత్కాలిక వసతి గృహాలు, ఉజ్వల వసతి గృహాలు:

భారతీయ సమాజంలో కుటుంబానికి చాలా ముఖ్యమైన స్థానం ఉంది. అలాంటి కుటుంబంలోని మహిళలకు చాలా రక్షణ ఉంటుందని కుటుంబ సంబంధాలలో సురక్షితంగా ఉంటారని భావించడం జరుగుతుంది. అలాంటి కుటుంబంలో హింస చోటు చేసుకున్నప్పుడు, భర్తల వల్ల కుటుంబ హింసకు గురై వందలాది మంది స్త్రీలు అర్ధరాత్రి అపరాత్రి అని తేడా లేకుండా లేకుండా ఇళ్ళలోంచి గేంటి వేయబడు తున్నారు. ఉన్నపళంగా కట్టుబట్టలతో ఇంటి నుంచి గెంటివేయబడుతున్న స్త్రీల సంక్షేమాన్ని గుర్తించి ప్రభుత్వం మహిళ శిశు అభివృద్ధి శాఖ ద్వారా ఇలాంటి వసతి గృహాలను ప్రారంభించింది.

### మహిళ ఆర్ధిక సహకార సంస్థ

మన సమాజంలో దాదాపు 50% జనాభా గల మహిళలు సశక్తులుకావడానికీ, స్వయం ఉపాధిని ఏర్పరుచుకొని స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టేటట్లు చేయుటకు, మరియు వారిని ప్రభుత్వాభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములను చేసి సమాజ, రాష్ట్ర మరియు దేశాభివృద్ధికి తోడ్పడేటట్లు చేయుటకు మహిళ సహకార సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది. అర్హులైన కిషోర బాలికలను మహిళలను ప్రోత్సాహించి మహిళ ప్రాంగణం కార్యక్రామాలలో పాల్గోనేటట్లు చేసి వారి అభివృద్ధికి తోడ్పడేటట్లు చేయడం. మహిళకు ఉపాధి లేదా స్వయంఉపాధి కల్పనకు తోడ్పడే విధమైన నైపుణ్యాల నేర్పడం, శిక్షణనివ్వడం దీని లక్ష్యం. కంప్యూటర్, ప్రోగ్రామింగ్, మెడికల్ ట్రాన్స్క్రిప్షన్, ఎలక్ట్రానిక్ అసెంబ్లింగ్, వినియోగ ఎలక్ట్రానిక్ వస్తువుల మరమ్మతు, రేడియో, టీవీ మరమ్మతులు, దుస్తుల తయారీ, చేనేత, చేతివృత్తులు, సెక్రటేరియల్ నైపుణ్యాలు, సామాజిక వైద్యసేవలు తదితరఅంశాలలో శిక్షణ ఇస్తారు. స్త్రీలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడం, వారికి కావలిసిన ఆర్ధిక సహకారం అందిస్తూ కొత్త కొత్త పరిష్కారాలను సూచిస్తూ ఇబ్బందులు

ఎదురైనపుడు సరైన సలహాలిస్తూ వారిని సాధికారపరచడం సహకారసంస్థ ముఖ్య ఉద్దేశం.

### రాష్ట్రీయ మహిళాకోష్

మహిళల కోసం "జాతీయ రుణ నిధి"గా పిలిచే ఈ పథకం సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం-1860 కింద 1993 మార్చిలో, రిజిస్టర్ అయింది. పేద మహిళలు స్వయం ఉపాధి కల్పన కోసం పాల ఉత్పత్తి కేంద్రాలు, వ్యవసాయ సంబంధిత వృత్తులు చేతివృత్తులు ఏర్పాటు చేసుకునేందుకు సూక్ష్మ రుణాలు అందించడం దీని లక్ష్యం. 2005-06 సంవత్సరం నుంచి ఈ రకమైన బడ్జెట్ కేటాయింపు వ్యవస్థీకృతం చేశారు. దీనికింద బడ్జెట్‌లోని ప్రతీ అంశంలోనూ మహిళలకు ప్రత్యేకించి కేటాయింపులు చేస్తున్నారు.

### జాతీయ మహిళా అక్షరాస్యతా మిషన్

సెప్టెంబర్, 2009లో దీన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద 2012 నాటికి దేశవ్యాప్తంగా దాదాపు 7 కోట్ల మందికి కనీస అక్షరాస్యత కల్పించాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఈ ఏడుకోట్లలో ఆరుకోట్లమంది మహిళలు. దీనితో స్త్రీ పురుషుల మధ్య అక్షరాస్యత అంశంలో ఉన్న తేడాను అధిగమించి, మహిళలకు ఉపాధి కల్పన అవకాశాల్ని మెరుగుపరచాలని నిర్ణయించారు.

### నిశ్చయ్

గ్రామీణ మహిళలు స్వయం పరిక్ష కిట్ల ద్వారా గర్భనిర్ధారణ చేసుకునేందుకు వీలుగా చైతన్య పరిచేందుకు ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారు. దీన్ని జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ ద్వారా అమలు చేస్తున్నారు. ఈ కిట్లు గ్రామీణ మహిళలకు ఏక్రిడిటెడ్ సోషల్ హెల్త్ ఏక్టివిస్ట్ సంస్థ దగ్గర గానీ, స్థానిక గుర్తింపు పొందిన నర్సులు దగ్గర ఉచితంగా దొరుకుతాయి. ఈ పథకం బాలింతలు, శిశు మరణాల రేట్లను తగ్గించేందుకు, గర్భిణుల ఆరోగ్యం గురించి చైతన్యం కల్పించేందుకు ఉద్దేశించబడింది. ఇంకా తల్లిపాల ప్రాధాన్యత, పోషకాహారం, కాన్పు తర్వాత పరిశుభ్రత పాటించడం, బిడ్డల మధ్య ఎడం ఉంచడం మొదలైనవాటిగురించి కూడా తెలియజేస్తుంది.

### స్వయం సహాయక బృందాలు, సూక్ష్మరుణాలు:

స్వయం సహాయక బృందాల భావనను బంగ్లాదేశ్ అనుభవం నుంచి భారత్ స్వీకరించింది. మహిళల సాధికారత కోసం ఈ పథకాన్ని రూపకల్పన చేసి అద్భుత విజయాలు సాధించారు. దాదాపు పదిమంది వ్యక్తులతో బృందాలు ఏర్పాటు చేస్తారు. ప్రతి బృందానికి ఏదో ఒక ఉత్పాదక, ఆర్థిక కార్యక్రమం ఏర్పాటుకు కొంత నగదును అందిస్తారు. దేశంలో మహిళలకు గృహ వినియోగం, ఉత్పత్తి పెంపు కోసం రుణాలందిచేందుకుగాను సూక్ష్మరుణాలు అందించే యంత్రాంగం ఒకటి రూపుదిద్దు కుంది. ఈ స్వయం సహాయక బృందాలు, సూక్ష్మరుణాల కార్యక్రమాలు అత్యంత విజయవంతంగా దేశంలో అమలు జరిగాయి ముఖ్యంగా డ్వాక్రా బృందాలు ఈ దిశగా అద్భుత ప్రగతి సాధించాయి. కానీ తర్వాత ఈ ఉద్యమం చల్లారింది. ప్రస్తుతం ఇందులో మళ్లీ పునరుత్తేజం కల్పించాల్సి ఉంది. ఇలాంటి బృందాలు మహిళల మధ్య సహకారం, తోడ్పాటు, కలిసి పనిచేయడం తదితరాలను పెంపొందింపజేసి వారికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని అందిస్తాయి వారి ఆత్మవిశ్వాసం పెంపొందింప జేస్తాయి. తద్వారా మహిళా సాధికారిత సాధ్యమవుతుంది

### ముగింపు

ప్రస్తుతం ప్రపంచమంతా అన్ని రంగాల్లోనూ అతివేగంగా ముందుకి దూసుకుపోతోంది. ఇప్పటికైనా ఈ పురుషాధిక్య ధోరణి మారాల్సి ఉంది. మహిళలకు సమానత్వం దక్కాల్సిన అవసరం ఉంది. ఇటీవలి కాలంలో ఈ పరిస్థితి కొంత మారుతూ వస్తున్నా, సమూలమైన మార్పుకు కృషి చేయడం తక్షణావసరం. ప్రస్తుత మహిళలు కోరుకొనేది కేవలం సమానత్వం, అన్ని రంగాల్లోనూ సమానస్థాయి, సమానావకాశాలు. అంటే ఇందుకు కోసం సమాజంలో మహిళల స్థానం మారాల్సి ఉంది. శారీరక, సామాజిక అంశాల్లో మహిళలకు, మగవారికి తేడాలున్నా చట్టం ముందు, పార్లమెంటరీ వ్యవస్థ ముందు అందరూ ఒక్కటే. అందుకే అలాంటి కీలక వ్యవస్థలో వారి పాత్ర, వాటా నిర్ణయాత్మకంగా ఉండాలి, మహిళలు పరిపూర్ణంగా సాధికారత చెందిననాడే సమాజమంతా లబ్దిపొందుతుంది.

■

## పాఠకులకు మనవి

**యోజన తెలుగు మాసపత్రిక పాఠకుల స్పందనలను ఆహ్వానిస్తోంది. యోజన పాఠకులు, చందా దారులు, శ్రేయోభిలాషులు పత్రికలో వచ్చే వ్యాసాలపై తమ సందేహాలు, సూచనలు, స్పందనను లేఖల రూపంలో తెలియచేయగలరు. యోజన నాణ్యతను మరింత మెరుగు పరచడానికి మీ స్పందన ఎంతో ఉపకరిస్తుంది. మీ అభిప్రాయాలు, ఆలోచనలు, సూచనలను వెంటనే క్రింది అడ్రసుకు పోస్టు కార్డుపై రాసి పంపగలరు.**

**The Senior Editor,
Yojana (Telugu), 205; Second Floor,
CGO Towers; Kavadiguda, Hyderabad - 500 080.**

*– సీనియర్ ఎడిటర్, యోజన.*

# నగరాభివృద్ధి ప్రణాళికలో మహిళల ప్రాధాన్యం



**పట్టణాభివృద్ధి అనేది సాధారణంగా స్త్రీ-పురుషులకు భిన్నమైన ప్రక్రియ కాదని భావిస్తారు. మౌలిక సదుపాయాల కల్పనలో కొన్ని ప్రాథమిక సౌకర్యాలు మినహా మిగిలినవన్నీ స్త్రీ, పురుషులిద్దరి అవసరాలు సమానంగా తీరుస్తాయన్నది భావన. కానీ రోడ్లు, రవాణా సేవలు, నీటి సరఫరా, మురుగు నీటి పారుదల, ఇళ్ళు, స్కూళ్ళు, ఆసుపత్రులు, మార్కెట్ల వంటి వాటి నిర్మాణ శైలి, స్వరూపం రెండు వర్గాలకు వేరే విధమైన సౌకర్యం కలిగిస్తుంది. అక్కడ ఎదురయ్యే ఇబ్బందులు కూడా వేరుగానే ఉంటాయి.**

మన రాజ్యాంగం మహిళలకూ, పురుషులకూ సమాన హక్కులు కల్పించింది. సమాజంలో నివసించేందుకు, సమానావకాశాలు పొందేందుకు, అన్ని రంగాల్లో జీవన నాణ్యత పురుషులతో సరిసమానంగా కలిగి ఉండే వీలు కల్పించారు. జీవితానికి సంబంధించి వ్యక్తిగత హక్కులే కాక, ప్రజా జీవనంలో, బహిరంగ ప్రదేశాల్లో కూడా మనగలిగేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు పొందే హక్కులు మహిళలకు, బాలలకూ, వయోవృద్ధులకూ ఉన్నాయి. మహిళలు కూడా సమాజం అవసరాలు తీరే విధంగా వస్తువులు, సేవలు అందించి, దేశ ఆర్థికాభివృద్ధిలో ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ సమానమైన పాత్ర పోషిస్తున్నారు. మన రాజ్యాంగంతో పాటు మన దేశం మహిళల పట్ల వివక్ష తొలగించి, వారి హక్కులను పూర్తి స్థాయిలో కాపాడతానని అనేక అంతర్జాతీయ ఒప్పందాలపై కూడా సంతకాలు చేసింది.

మన దేశ జనాభా దాదాపు నూట పాతిక కోట్లు కాగా, అందులో 48.5 శాతం మంది మహిళలు. 2011 జనాభా లెక్కల నివేదిక ప్రకారం 30 శాతానికి పైగా జనాభా పట్టణ ప్రాంతాల్లో నివసిస్తోంది. గత కొద్ది సంవత్సరాల్లో ఈ సంఖ్య ఇంకా పెరిగింది. మొత్తం మహిళల్లో 30 శాతం మంది పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. వారిలో 60 శాతం మంది అసంఘటిత రంగంలో ఉండగా, విద్యాధికులైన మహిళల్లో 15.7 శాతం నిరుద్యోగం నెలకొంది. ప్రపంచంలో ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలోనే అతి తక్కువ మంది మహిళలు ఉపాధి రంగంలో ఉన్నారు. మన దేశంలో పదిహేను సంవత్సరాలు దాటిన యువతులు కేవలం 30 శాతం మంది వేతనంతో కూడిన ఉపాధిలో ఉన్నారని ప్రపంచ బ్యాంకు సర్వేలో వెల్లడైంది. పట్టణ ప్రాంతాల్లో అయితే ఇది 15 శాతం మాత్రమే. 2010లో సంఘటిత రంగంలో 20 శాతం మంది పని చేస్తుండగా, వారిలో 17.9 శాతం మంది ప్రభుత్వోద్యోగాల్లోను, 24.5 శాతం మంది ప్రైవేట్ రంగంలోనూ ఉన్నారు. అంటే ఇంత మంది మహిళలు, ఇంటి నిర్వహణతో పాటు ప్రజా జీవనంలో కూడా భాగస్వాములై ఉన్నారు.

### మహిళల హక్కులు ఏ మాత్రం?

రాజ్యాంగం, చట్టాలు మహిళలకు ఎన్ని హక్కులు కల్పించినా, వాస్తవ పరిస్థితుల్లో ఈ హక్కులు పూర్తిగా నెరవేరుతున్నాయా అన్నది పరిశీలించదగ్గ విషయం. ముఖ్యంగా ఆధునిక నగరాలు, పట్టణాలు, పారిశ్రామిక, ఉత్పత్తి కేంద్రాలు పెరిగిపోయి, మహిళల వలస,

**వసంత శోభ తురగా,** కన్సల్టెంట్ కన్సర్వేషన్ ఆర్కిటెక్ట్, వాస్తు శిల్పి, పట్టణ, ప్రాంతీయ ప్రణాళికా నిపుణురాలు, హైదరాబాద్.

E-mail: vasantasobha@gmail.com

ఆర్థిక, బహిరంగ ప్రదేశాల్లో కార్యకలాపాల్లో వారి భాగస్వామ్యం పెరిగిపోతున్న తరుణంలో వారికి ఏ మాత్రం వెసులుబాటు ఉంది అన్నది విధాన నిర్ణేతలు పరిగణనలోకి తీసుకోవడం అవసరం.

పట్టణాభివృద్ధి అనేది సాధారణంగా స్త్రీ-పురుషులకు భిన్నమైన ప్రక్రియ కాదని భావిస్తారు. మౌలిక సదుపాయాల కల్పనలో కొన్ని ప్రాథమిక సౌకర్యాలు మినహా మిగిలినవన్నీ స్త్రీ, పురుషులిద్దరి అవసరాలను సమానంగా తీరుస్తాయన్నది భావన. కానీ రోడ్లు, రవాణా సేవలు, నీటి సరఫరా, మురుగు నీటి పారుదల, ఇళ్ళు, స్కూళ్ళు, ఆసుపత్రులు, మార్కెట్ల వంటి వాటి నిర్మాణ శైలి, స్వరూపం రెండు వర్గాలకు వేరే విధమైన సౌకర్యం కలిగిస్తుంది. అక్కడ ఎదురయ్యే ఇబ్బందులు కూడా వేరుగానే ఉంటాయి.

ఇటీవలి కాలంలో అంతర్జాతీయ నిపుణులు జెండర్ బేస్డ్ అర్బన్ డెవలప్‌మెంట్, అంటే స్త్రీ, పురుషులకు సమానంగా సౌకర్యవంతంగా ఉండే నగరాభివృద్ధి ప్రక్రియలు అనుసరించాలని ఉద్ఘాటిస్తున్నారు. కేంద్ర స్థాయిలో విధాన నిర్ణేతల నుంచి క్షేత్ర స్థాయిలో, స్థానికంగా నిర్మాణం జరిపే వారి వరకు అందరికీ జండర్ సెన్సిటివిటీ, అంటే స్త్రీ పురుష సమానత్వం గురించిన సరైన అవగాహన ఉండడం అవసరం. ముఖ్యంగా పట్టణాల్లో, నగరాల్లో, మురికి వాడల్లో నివసించేవారైనా సరే, స్త్రీలకు దైనందిన అవసరాలకు అనువుగా ఈ సదుపాయాలు ఉండాలి.

**నగర ప్రణాళికల రూపకల్పన ఆధునిక విజ్ఞాన శాస్త్రాల్లో ఒకటి. అతి వేగంగా మారిపోతున్న నగరాల్లో, జనాభా పెరిగే కొద్దీ ప్రతి ప్రదేశం, ప్రతి వీధి, బహిరంగ ప్రదేశాలన్నింటినీ నిబంధనల ప్రకారమే కాక, నగరాభివృద్ధి సూత్రాలు ఆధారంగా తీర్చిదిద్దవలసి ఉంటుంది.** ఈ ప్రణాళికల రూపకల్పన చేసేవారు ప్రాథమికంగా అనుసరించవలసిన ప్రాతిపదికల గురించి అంతర్జాతీయంగానూ, మన దేశంలోనూ స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయి. ఉదాహరణకు, మహిళలు అంటే ఒకే రకమైన స్థూల వర్గం అనుకోవడానికి లేదు. మహిళల్లో స్కూల్‌కి వెళ్లే బాలికలు ఉంటారు, యువతులు ఉంటారు. వయోవృద్ధులు, వికలాంగులు ఉంటారు. ఇంట్లోనే ఉండే గృహిణులు, ఉద్యోగినులు, సేవారంగంలో పని చేసేవారు, పరిశ్రమల్లో పని చేసేవారు ఉంటారు. పిల్లలను సంరక్షిస్తూ ఉండేవారు, గర్భిణీలు ఉంటారు. వారి వారి అవసరాలు వేరు. అలాగే, పగటి పూట పని చేసేవారు, రాత్రి వేళల్లో డ్యూటీ చేసేవారు ఉంటారు. సంపన్న వర్గాలు, మధ్య తరగతి వర్గాలకు చెందిన మహిళల కంటే, నిరుపేదలు, మురికివాడల్లో ఉండే మహిళలకు వనరులు తక్కువగా అందుబాటులో ఉంటాయి. ఈ విస్తృత వైవిధ్యంతో కూడిన బృందాలన్నింటికీ సరిపడా పట్టణాభివృద్ధి విధానాలు ఉండాలి.

మన సమాజంలో బహిరంగ జీవనంలో పురుషులు ఎక్కువగా పాల్గొనడం వల్ల, విధానాలు, ప్రణాళికలు రూపొందించేవారు, సాంకేతిక నిపుణులు, వృత్తి నిపుణుల్లో ఎక్కువగా పురుషులు ఉండడం వల్ల, కొన్ని విధాలైన అవసరాలను గుర్తించడంలో వారు విఫలమౌతుంటారని ఇప్పుడు గుర్తించారు. నగర ప్రాంతాల్లో ప్రాథమిక సౌకర్యాలు – నీటి సరఫరా, పారిశుధ్యం, మరుగుదొడ్ల అందుబాటు, వ్యర్థపదార్థాల నిర్వహణ, రవాణా వ్యవస్థలు, బస్సు స్టాండ్, రైల్వే స్టేషన్ మొదలైన బహిరంగ ప్రదేశాలు, ఆ సౌకర్యాల వినియోగంలో మహిళలు ఎదుర్కొనే సాధకబాధకాలను ఒక సారి గమనిద్దాం.

## మున్సిపల్ సేవలు

మున్సిపల్ సేవల వినియోగం సాధారణంగా స్త్రీలు ఎక్కువగా చేస్తుంటారు. మంచి నీరు పట్టుకోవడం, నిల్వ చేసుకోవడం, వంటా వార్పులో వినియోగం మొదలైనవి వారి బాధ్యతలే. ఒక వేళ నీటి వనరులు అందుబాటులో లేకపోయినా, జనాభాకి సరైన నిష్పత్తిలో పంపులు లేకపోయినా, నీటి సరఫరా క్రమబద్ధంగా లేకపోయినా, కుళాయి నుంచి నీరు వచ్చే ఉధృతి తక్కువగా ఉన్నా, లేదా కొన్ని సందర్భాల్లో ఏ సమయంలో నీరు వస్తుందో తెలియకపోవడం, లేదా ట్యాంకర్ ద్వారా సరఫరా అందుకోవాల్సి రావడం – వీటన్నింటి వల్ల ఖర్చయ్యే సమయం, శ్రమ, స్త్రీ జీవన నాణ్యతపై ప్రభావం చూపుతుంది. ఆమె విద్యకు, విశ్రాంతికి, ఆదాయం గడించే మార్గాలకు పెట్టవలసిన శ్రమ, సమయం ఆమెకు లభించకుండా పోతాయి. అంటే, ఒక సౌకర్యం అందుకోవడంలో కొరత, ఆమె జీవితం పైన గొలుసు ప్రభావం చూపుతుందని అర్థం. అందువల్ల, నీటి సౌకర్యం కల్పించే విషయంలో మునిసిపల్ నిపుణులు ఆ ప్రాంతంలో మహిళల వెసులుబాటును తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి.

## మరుగు దొడ్లు

మురికివాడల్లో ఉండే వారికి మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడం మరో పెద్ద సమస్య. తక్కువ ఆదాయం కల వర్గాల వారు నివసించే ప్రాంతాలకు డ్రైనేజీ లైన్ ఉండకపోవచ్చు. వారికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునే అవకాశం ఉండకపోవచ్చు. ఇలాంటి సమయాల్లో సార్వజనిక శౌచాలయాల ఉపయోగంలో మహిళలకు ఎన్నో సమస్యలు ఉంటాయి. ఇంటికి దూరంగా ఉండడం, తక్కువ సంఖ్యలో ఉండడం, ప్రత్యేకంగా స్త్రీల కోసం వేరే మరుగుదొడ్లు లేకపోవడం, నీటి సరఫరా, పరిశుభ్రత లేకపోవడం ఇలాంటివి చాలా సంకటం కలిగించే సందర్భాలు. ఇది వారికి రోజువారీ ఇబ్బంది మాత్రమే కాదు, వారి ఆరోగ్యంపై దీర్ఘకాలికంగా కూడా దుష్ప్రభావం చూపే ప్రమాదం ఉంది. స్వచ్ఛభారత్ మిషన్ కింద ఇటీవలి సర్వేల్లో మహిళలు సూర్యోదయం లేదా సూర్యాస్తమయం తర్వాత మాత్రమే కాలకృత్యాలు తీర్చుకోవలసి వస్తోందని, బహిరంగ ప్రదేశాలకు వెళ్ళవలసి వస్తోందని, పరిశుభ్రత కొరవడిందని, చివరకి

వారికి భద్రత కూడా లేకుండా పోయిందనీ తెలుస్తోంది. **మహానగరాల్లో కూడా బహిరంగ ప్రదేశాల్లో టాయిలెట్లు లేని సందర్భాల్లో పురుషులు యథేచ్ఛగా రోడ్డుపైనే మూత్ర విసర్జన చేస్తుండగా, స్త్రీలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు.** మార్కెట్లకు వెళ్లే వినియోగదారులైన స్త్రీలే కాక, అక్కడ దుకాణాల్లో, వాణిజ్య సముదాయాల్లో ఎన్నో గంటల పాటు సుదీర్ఘంగా పని చేసే స్త్రీలకు కూడా సురక్షితమైన, పరిశుభ్రమైన, దగ్గరలో ఉన్న మరుగుదొడ్లు అందుబాటులో ఉండడం లేదు. **ఈ సౌకర్యం కల్పించడంలో మునిసిపల్ అధికారులు, సంస్థల నిర్లక్ష్యం మహిళల మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘన అని చెప్పక తప్పదు.** స్త్రీలు స్వేచ్ఛగా వెలుపలికి వెళ్లి పని చేయడంలో ఆసక్తిని ఈ అసౌకర్యం దెబ్బ తీస్తుంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా బహిరంగ మల విసర్జన లేని గ్రామాలను సాధించాలని చేస్తున్న కృషి చెప్పుకోదగ్గ ముందడుగు. ఇది మహిళల హక్కులనే కాదు ఆత్మగౌరవాన్ని కూడ కాపాడే చర్య. నగరాల్లో కూడా ఇదే విధానాన్ని అనుసరించడం తప్పనిసరి.

మహానగరాల్లో చెత్త పేరుకుపోవడం కూడా పెద్ద సమస్య. రోడ్లపై నడిచే సమయంలోనే కాక, తక్కువ ఆదాయం కలవారు నివసించే ప్రాంతాల్లో పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోవడం, మురుగు నీరు నిలిచి ఉండడం మహిళలకు, ముఖ్యంగా రోజంతా ఇళ్లల్లో గడిపే వారి ఆరోగ్యాలకు పెద్ద ముప్పుగా పరిణమిస్తోంది. ఉద్యోగినులుగా ఉన్నవారు నెలసరి సమయంలో, పాఠశాలల్లో, కళాశాలల్లో చదువుకునే ఆడపిల్లలు తమ నెలసరి సమయంలో వ్యర్థపదార్థాలు పారివేసేందుకు వ్యవస్థ, శుభ్రమైన మరుగుదొడ్లు, బాలికల కామన్ రూమ్స్, కనీసం అవసరమైనప్పుడు ప్రాథమిక చికిత్సకు సౌకర్యం లేకపోవడం స్త్రీ ఆరోగ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ తీసి, వారిని సిగ్గుపడేలా చేసి వారు ప్రజా జీవనంలోకి వచ్చేందుకు భయపడేలా చేస్తాయి. ఈ రకంగా పరిశుభ్రత విషయంలో అధికారులు దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి.

## అసంఘటిత రంగంలో మహిళల సమస్యలు

ఈ సమస్యల గురించి చర్చించేటప్పుడు ముఖ్యంగా అసంఘటిత రంగంలో పని చేసే మహిళల గురించి చెప్పుకోవాలి. మన దేశంలో మొత్తం కార్మికుల్లో అసంఘటిత రంగంలోనే దాదాపు 86 శాతం మంది ఉన్నారని అంచనా. అందులోనూ మహిళా కార్మికుల్లో 91 శాతం మంది ఈ రంగంలోనే పని చేస్తున్నారు, వారి ఆదాయాల పైన కుటుంబాలు ఆధారపడే సందర్భాలు ఎన్నో. **జీవనోపాధి సంపాదించుకునే హక్కు మహిళకు ఉన్నప్పటికీ, అది సాధించేందుకు సానుకూలమైన పరిస్థితులు కొరవడడం గమనార్హం.**

అనేక సందర్భాల్లో విద్యార్హతలు, నైపుణ్యాలు, సాంకేతిక శిక్షణ లేని కారణంగా స్త్రీలు అసంఘటిత రంగంలో పని చేస్తుంటారు. వారు పూర్తిగా ప్రజా మౌలిక సదుపాయాలపైనే ఆధారపడి ఇంటి నుంచి బయటకు అడుగుపెడతారు. జీవనోపాధికి చేసే ఆర్థిక కార్యకలాపాల్లో అట్టడుగు స్థాయి పనుల్లో వారు నిమగ్నమై ఉంటారు. వారికి లభించే ఆదాయం కూడా చాలా తక్కువ. ప్రమాదకరమైన, అపరిశుభ్రమైన, కిక్కిరిసిన ప్రదేశాలలో వారు ఏ మాత్రం సౌకర్యం లేకుండా పని చేస్తుంటారు. అయితే, దేశ ఆర్థికాభివృద్ధికి వారు అందించే సేవలు, వారి వంతు శ్రమ సామాన్యమైనవి కావు. ఎన్నో సార్లు ఈ శ్రమను మనం ఆర్థిక గణాంకాల్లో అంచనా కూడా వేయలేకపోతాం.

కానీ వారు పని చేస్తున్న ప్రదేశాలు ఎటువంటివి? వేతనాలు, పింఛను, సామాజిక భద్రతా, వైద్య సదుపాయాలూ, ప్రసూతి సెలవు పక్కన పెడితే, వారికి రోజువారీ పనిలో, కార్యస్థలంలో ఉన్న సౌకర్యాలు ఏమిటి అని ప్రశ్నించుకుంటే వచ్చే జవాబు విని మనం హతాశులు కాక తప్పదు.

సురక్షితమైన, పరిశుభ్రమైన కార్యస్థలం, మంచి వెలుతురూ, గాలి ఉండి, రోడ్డుకి దగ్గరగా లేదా పని చేసే చోటుకి దగ్గర వరకు రవాణా సౌకర్యం ఉండడం, మంచి నీరు, అవసరమైతే విశ్రాంతి తీసుకునేందుకు సదుపాయం – ఇటువంటివి ఉన్న ప్రదేశాలు దేశంలో వేళ్ళ మీద లెక్క పెట్టవచ్చునేమో. అసంఘటిత రంగంలో మహిళా కార్మికులకు కల్పించవలసిన సౌకర్యాల గురించి ఉన్న నిబంధనలు కూడా కర్మాగారాల యజమానులు పాటించరు. రోడ్ల నిర్మాణం వంటివి, భవన నిర్మాణం జరుగుతున్నప్పుడు అధికారులు కూడా ఈ కనీస సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టరు.

కడుపు నింపుకునేందుకు పని చేసే మహిళా కార్మికులు, వివాహమై, పిల్లలను కనే వయస్సులోనే ఎక్కువగా ఉంటారన్నది వేరే చెప్పవలసిన పని లేదు. తరచుగా గర్భిణీలు కూడా దాదాపు నిండు నెలల వరకు పనిచేస్తూనే ఉంటారు. అటువంటి స్త్రీ విశ్రాంతి, ఆహారం తీసుకునేందుకు, పాపాయిని కన్న తర్వాత త్వరలోనే పనిలోకి వచ్చే మహిళలకు ఆసరాగా నిలబడేందుకు మన వ్యవస్థలు తగు స్థాయిలో లేవనేది కూడా వాస్తవం. పని చేసే చోట బిడ్డలను చూసుకునేందుకు శిశు సంరక్షణా కేంద్రాలు, ప్రాథమిక చికిత్స సదుపాయం, రవాణా సౌకర్యం ఉండేలా చూడడం నగర ప్రణాళికల్లోనే ముఖ్య భాగం కావాలి.

## వయో వృద్ధులు, వికలాంగుల పరిస్థితి దుర్భరం

అన్ని విధాలా శారీరక శ్రమకు ఓర్వగలిగిన వారి స్థితి ఒకటైతే, అంగ వైకల్యం కలవారు, వయోవృద్ధుల సమస్య మరొకటి. బహిరంగ ప్రదేశాల్లో వారి పరిస్థితి దుర్భరం అని చెప్పక తప్పదు. నడిచేందుకు ఫుట్‌పాత్‌లు, బస్ స్టాండుల్లో, స్టాపుల్లో సౌకర్యం, బస్సు ఎక్కేందుకు వీలుగ పేవుమెంటు ఉండడం, చక్రాల కుర్చీలో ఉండేవారు

ట్రాఫిక్‌లో సురక్షితంగా వెళ్లగలగడం, భవనాల్లోకి ప్రవేశం, చక్రాల కుర్చీ ఎక్కేందుకు ర్యాంప్, వారికి వేరే మరుగుదొడ్ల సౌకర్యం ఇటువంటివి ఎన్నో మన నగరాల్లో శూన్యం. కొత్త భవనాలు, సముదాయాలు, సౌకర్యాలు, రోడ్లు నిర్మించేటప్పుడే కాదు, ఉన్న వాటిల్లో కూడా ఈ సౌకర్యాల కల్పన తప్పనిసరిగా జరగాలి. ఆరోగ్య ప్రమాణాలు, ఆయు ప్రమాణాలు పెరగడంతో మన దేశంలో వయోవృద్ధుల సంఖ్య, అందులోనూ బహిరంగ ప్రదేశాల్లోకి వచ్చేవారి సంఖ్య, పని చేస్తున్నవారి సంఖ్య గణనీయంగా పెరిగిందన్న వాస్తవాన్ని ప్రణాళికల్లో ప్రతిఫలించేలా చేయడం అవసరం.

**బహిరంగ ప్రదేశాలు, పని ప్రదేశాలలో భద్రత:**

గతంతో పోలిస్తే నగరాల్లో మహిళలు ప్రజా జీవనంలో పాల్గొనడం ఎంతగానో పెరిగింది. అదే సమయంలో నగరాల్లో భద్రత కొరవడిన సంగతి కూడా మనం పదేపదే వార్తల్లో వింటున్నాం. నిర్భయ వంటి సంఘటనలు దేశాన్ని కుదిపివేశాయి. స్త్రీకి భద్రత కల్పించే చర్యలు ప్రణాళిక దశలోనే ఊపిరి పోసుకోవాలి. వ్యవస్థల ఏర్పాటు మూలం నుంచే ప్రారంభం కావాలి. పటిష్టమైన పట్టణ వ్యవస్థలు ఏర్పడాలి. మన రోడ్లు, కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు, రవాణా కేంద్రాలు మొదలైనవి ఏ విధంగా రూపొందించారు, అనేది భద్రతపై నేరుగా ప్రభావం చూపుతుంది. చీకటిగా ఉన్న రహదారులు, వీధి దీపాలు దూరం దూరంగా ఉండడం, భూగర్భ సబ్‌వేలు, పబ్లిక్ ఫోన్ అందుబాటులో లేకపోవడం, పోలీస్, రక్షణకు సిబ్బంది అందుబాటులో లేకపోవడం, నిర్మానుష్యమైన పార్కింగ్ స్థలాలు మొదలైనవి నేరాలకు ఆస్కారం కల్పిస్తాయి. హైదరాబాద్ నగరంలో షీ టీమ్స్ వంటి ప్రత్యేక దళాల ఏర్పాటు, మొబైల్ యాప్స్, హెల్ప్ లైన్ ద్వారా పోలీస్ రక్షణ అందుబాటులో ఉండడం హర్షించదగ్గ విషయం.

అదే విధంగా రవాణా వ్యవస్థల్లో సౌకర్యాలు. నగరంలో ప్రయాణం, ముఖ్యంగా ప్రజా రవాణా వ్యవస్థల ద్వారా ప్రయాణం మహిళలకు ఎక్కువ కష్టతరంగా ఉన్నది. బస్సుల్లో సీట్ల కేటాయింపు ఉన్నప్పటికీ, బస్సు కోసం వేచిఉండడం, బస్సులోకి ఎక్కడం, బస్సు స్టాప్‌లో భద్రత, అదే విధంగా మెట్రో, లోకల్ రైళ్లలో ప్రయాణానికి భద్రత, ముఖ్యంగా పిల్లలతో కలిసి ప్రయాణించే మహిళలు, వయోవృద్ధులైన స్త్రీలకు సౌకర్యం నగరాభివృద్ధి ప్రణాళికల్లో శ్రద్ధగా పట్టించు కోవలసిన అంశాలు. ఉదాహరణకు ఇంటి బాధ్యతల కోసం స్త్రీలు రోజులో ఒక సారి కంటే ఎక్కువ ప్రయాణాలు చేయవలసి రావటం ఈ మొత్తం సమస్యలో ఒక కోణం. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ILO) అంచనాల ప్రకారం మొత్తం 131 దేశాలలోని మహిళల ఉపాధి విషయంలో మన దేశం చివరి నుంచి 11వ స్థానంలో ఉంది. అయితే ఇది కూడా క్రమంగా మెరుగవుతోంది. ఈ పరిస్థితిని మరింత మెరుగుపరచేందుకు ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతోంది. ఉద్యోగినులకే కాక అసంఘటిత రంగంలో మహిళా కార్మికులకు కూడా సామాజిక భద్రతా, సౌకర్యాలు కల్పించే దిశగా అనేక చర్యలు తీసుకుంటోంది. "మేక్ ఇన్ ఇండియా" వంటి విధానాలు మహిళలు వివిధ రంగాల్లో ముందడుగు వేసేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయి.

బయటకు వెడితే రక్షణ లేదన్న ఆందోళన మహిళలను విద్యా, ఉద్యోగ, వినోద అవకాశాల నుంచి దూరం చేసి, వారి పెరుగుదలను దెబ్బ తీస్తుంది. వారికి ఫలవంతమైన జీవితం జీవించే అవకాశాన్ని మృగ్యం చేస్తున్నది. పౌరులుగా మాత్రమే కాక మహిళలు నిర్ణయాధికారం కలవారిగా కూడా మన దేశంలో పురుషులతో సమానంగా పాల్గొనవలసిన తరుణం వచ్చింది. స్థానిక సంస్థల్లో, పంచాయితీల్లో 50 శాతం పోటీ పడి ప్రజా ప్రతినిధులౌతున్న స్త్రీలు, నగర, పట్టణాభివృద్ధిలో కూడా నిర్ణయాలు తీసుకునే అవకాశం రావాలి. వారు సాధికారికంగా ఈ నిర్ణయాలు తీసుకునేలా వెసులుబాటు ఉండాలి. మహిళల అవసరాల ప్రాధాన్యతను గుర్తించి, స్థానిక సంస్థల్లో ప్రణాళికలు రూపొందించే అధికారం ఉన్న స్త్రీ, పురుషులు ఇద్దరికీ శిక్షణ ఇవ్వాలి. మన దేశం అభివృద్ధి పథంలో ముందుకి సాగడానికి ఈ కృషి ఎంతో కీలకమైనది.

## మహిళల సంక్షేమానికి...


1. బేటీ బచావొ, బేటీ పఢావో: ఈ కార్యక్రమాన్ని, ప్రస్తుతమున్న 100 జిల్లాల నుండి, మరో 61 జిల్లాలకు విస్తరించారు. దీనితో పాటు, బాలికల ఉజ్వల భవిష్యత్తుకోసం 'సుకన్య సమృద్ధి యోజన' పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకం క్రింద 91 లక్షల బ్యాంకు ఖాతాలలో రూ. 6,510/- కోట్లు జమ చేశారు.
2. దేశంలోని ఏఏ ప్రాంతాలలో బాలికలు విద్యలో వెనుకబడి ఉన్నారో తెలుసుకునేందుకు డిజిటల్ జెండర్ అట్లాసును ప్రారంభించారు.
3. "సురక్షిత్ నారీ, సశక్త్ నారీ" నినాదంతో గ్లోబల్ పొజిషనింగ్ సహకారంతో మహిళల చరవాణులకు ఒక పుష్ బటన్ యాప్‌ను అభివృద్ధి చేశారు. మహిళలు ఎప్పుడైనా ప్రమాదంలో ఉన్నపుడు, ఈ బటన్ను నొక్కితే 30 నిముషాలలో పోలీసులు చేరుకుని, ఆమెను కాపాడుతారు. ట్విట్టర్ ద్వారా పనిచేసే మరొక 182 అత్యవసర నెంబరు కూడ ఉన్నది. పోలీసు విభాగంలో 33 శాతం ఉద్యోగాలను మహిళలతో భర్తీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ పోస్టుల భర్తీ కోసం మరో హిమ్మత్ యాప్, 181 నెంబరు కూడా అందుబాటులోకి వచ్చాయి.

## మహిళా సాధికారతపై ప్రధానమంత్రి.

- మహిళా సాధికారతకు, మహిళల ఆరోగ్యానికీ, ఆర్థిక స్వాతంత్ర్యానికీ, పేదరికానికి వ్యతిరేకంగా వారు చేస్తున్న పోరాటానికీ, ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాల నందిస్తుంది.
- ముద్ర యోజన పథకంద్వారా దాదాపు మూడున్నర కోట్ల మంది ప్రయోజనం పొందారు. వీరిలో 80 శాతం మంది షెడ్యూల్డ్ కులాలు, జాతులు, ఇతర వెనుకబడిన వర్గాలవారు. అందునా 80 శాతం మంది మహిళలు. ఈ విధమైన చొరవతో, మహిళలు జాతి నిర్మాణంలో పాలు పంచుకోవాలని ఆయన ఆశించారు.
- ప్రసూతి సెలవును 26 వారాలకు పెంచి, పనిచేసే తల్లి తన బిడ్డసంక్షేమం చూడటానికి మరింత వెసులుబాటును కల్పించారు.
- దారాన్నీ, దారపు కండెలను తయారు చేసే చేనేతకారులు, ఇతర జౌళి పరిశ్రమ కార్మికులకు గతంలో ఇచ్చే వందరూపాయలను, రూ. 190/– కి పెంచారు. దీనితో ఈరంగంలో పని చేసే మహిళలకు ఎంతో ప్రయోజనం.
- అదే విధంగా పట్టు నూలు వడికే కార్మికులకు ఇకపై మీటరుకు అదనంగా మరో 50 రూపాయలు చెల్లిస్తారు. ఈ అదనపు మొత్తం దళారులకు గానీ, వర్తకులకు గానీ కాక నేరుగా కార్మికుల ఖాతాలకే ఆధార్ కార్డు ద్వారా చేరుతుంది. దీనితో మహిళలు అధికంగా ఉన్న చేనేత వర్గానికి ప్రయోజనం.
- ఆడపిల్లలు పెరిగి పెద్దయిన తర్వాత లాభించే సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా లక్షలాది కుటుంబాలు ప్రయోజనం పొందాయి.
- పిల్లలకు టీకాలనిచ్చే పథకం హరివిల్లు ద్వారా మహిళల ఆరోగ్యానికీ, ఆర్థికానికీ మద్దతు లభిస్తుంది.
- పేద కుటుంబాలకు వంటగ్యాసు సౌకర్యాన్ని కల్పించారు.
- వంట చేసేటప్పుడు పొగలో కూరుకుపోకుండా మహిళలకు ఉజ్జ్వల పథకం క్రింద పొగలేని పొయ్యిలను అందచేస్తున్నారు. అదే విధంగా, రానున్న మూడు సంవత్సరాలలో ఐదుకోట్లమంది పేదలకు వంటగ్యాసు కనెక్షన్‌లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వీరిలో 50 లక్షల మందికి ఇప్పటికే కల్పించారు.

## రాష్ట్రపతి భవన్‌పై పుస్తకం..

గత రెండు సంవత్సరాలుగా ప్రచురణల విభాగం రాష్ట్రపతి భవన్‌లోని విశేషాలను ప్రజలకు పరిచయం చేయడానికి అనేక పుస్తక సంకలనాలను వెలువరించింది. దీనిలో భాగంగా ఇటీవల, ఉప రాష్ట్రపతి శ్రీ హామిద్ అన్సారి మరో ఐదు సంకలనాలను విడుదల చేశారు. వాటి మొదటి ప్రతిని రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీకి అందచేశారు. ఈ ఐదు పుస్తకాలు వరుసగా, "గణతంత్ర మొదటి తోట", "రాష్ట్రపతి భవన్‌లోని ప్రకృతి సౌందర్యం", "రాష్ట్రపతి భవన్‌లోని అంతర్గత కళా సౌందర్యం", "సౌందర్యాలగని రాష్ట్రపతి భవన్", "రాష్ట్రపతి భవన్‌లోని ప్రాకృతిక సౌందర్యం, నిర్మాణ చాతుర్యము" మొదలైనవి. మేధావుల ప్రశంసలందుకున్న ఈ పుస్తకాలను, ఆనాటి గణతంత్ర దినోత్సవ ప్రసంగంలో మన ప్రధాన మంత్రి అయితే, ఈ పుస్తకాలను చిరస్థాయిగా నిలిచిపోయే గ్రంథాలుగా పేర్కొన్నారు. గతంలో ఈ ప్రచురణల విభాగం వారు "అద్భుతాలకు రెక్కలొస్తే", "ఇంద్ర ధనుష్", "ద ప్రెసిడెంట్ బాడీగార్డ్స్", "ఆకాశంక్రింది స్వర్గం", "ద ప్రెసిడెన్షియల్ రిట్రీట్" అనే పుస్తకాలతోపాటుగా ఎంపికచేసిన రాష్ట్రపతి ప్రసంగాల సంకలనాలను కూడ వెలువరించారు.



రాష్ట్రపతి భవన్‌పై పుస్తకాన్ని జూలై 25, 2016న ఆవిష్కరిస్తున్న ఉప రాష్ట్రపతి హామిద్ అన్సారి. పుస్తకం మొదటి ప్రతిని రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీకి అందచేశారు. ప్రధాని శ్రీ నరేంద్రమోది కూడ చిత్రంలో ఉన్నారు.

Publishing date 1st September 2016, Posting on 2-3 September 2016
Yojana (Telugu) September 2016 RNI Regd. No 37729/80 Regd. No. H/HD-663/2015-17

Income Declaration Scheme
IDS

# Bring your undisclosed income Under tax umbrella



## Protect yourself from scrutiny and enquiry

# Income Declaration Scheme, 2016

The Income Declaration Scheme, 2016 incorporated as Chapter IX of the Finance Act, 2016 provides an opportunity to persons who have not paid full taxes in the past to declare their income and become law-abiding taxpayers.

This is one time opportunity.

### Salient features of scheme:

- Scheme to apply to undisclosed income whether in form of assets or otherwise pertaining to F.Y. 2015-16 or earlier years.
- In respect of undisclosed income in the form of assets, Fair Market Value of the asset as on 1st June, 2016 deemed to be the undisclosed income.
- Tax, surcharge & penalty payable at 45% of the Income declared under scheme

### Immunity:

- Assets declared exempt from Wealth-tax.
- No scrutiny/enquiry under Income-tax Act/Wealth-tax Act in respect of such declarations.
- Immunity from prosecution under Income-tax Act/Wealth-tax Act.
- Immunity from Benami Transactions (Prohibition) Act, 1988 subject to certain conditions.

### Compliance window:

- **Declaration to be made from 1st June, 2016 to 30th September, 2016.**
- **Tax, surcharge and penalty to be paid: By 30th November, 2016.**

### Mode of making declaration:

- To be filed online

  Or

- In print form to jurisdictional Pr. Commissioner/ Commissioner of Income Tax

For Circular No. 16 & 17 dated 20th May, 2016 and Circular No. 19 dated 25th May, 2016 (Explanatory Notes and Clarifications on Income Declaration Scheme, 2016), please visit **www.incometaxindia.gov.in**

For queries please call toll free no.: **1800-180-1961**

@IncomeTaxIndia

**Income Tax Department**
www.incometaxindia.gov.in

Printed & Published by Mrs. Sadhana Rout, Additional Director General and Head on behalf of the Publications Division, Ministry of I & B, Govt. of India. and Printed at Prakhya Art Printers Pvt. Ltd. 1-8-724/A/31, Vegetable Market Street, Nallakunta, Hyderabad - 500 044. E-mail: print@prakhyaarts.com and Published at Yojana (Telugu), 205, 2nd Floor, C.G.O. Towers, Kavadiguda, Hyderabad - 500 080. Senior Editor: Vijayakumar Vedagiri, Tel: 040-27546314